WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం, 14 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 135
పేజీలు: 08 | వెల: రూ.2:00



## అండమాన్‌ను తాకిన రుతు పవనాలు

### భారత వాతావరణశాఖ వెల్లడి

న్యూఢిల్లీ,మే13(సాక్ష్యం): నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లు వతావరణశాఖ శుభవార్త తెలిపింది. మంగళవారం మధ్యాహ్నం నాటికి అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతాన్ని, తాకినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాల ఆగమనంతో గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు

మిగతా 2 లో..



## రేపటినుంచి సిఫారసు లేఖలకు అనుమతి

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి

తిరుమల,మే13(సాక్ష్యం): తిరుమలలో గురువారం నుంచి వీఐపీ సిఫారసు లేఖలు స్వీకరిస్తామని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలపై 15 నుంచి నుంచి బ్రేక్ దర్శనాలు ఉంటాయని చెప్పారు. కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి అనునిత్యం ప్రజలు

మిగతా 2 లో..

# గురిచూసి కొట్టాం

## ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే

- అది మన సంప్రదాయం.. విధానం కూడా
- వీర సైనికులు అందరిరకీ సెల్యూట్ చేస్తున్నా
- ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సిందూర్ నినాదం
- యుద్ధక్షేత్రంలో జై భారత్ మాతా నినాదాలు
- ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన మోడీ
- సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని

**భారత్ మాతా కీ జై అనేది కేవలం నినాదం కాదని, దేశం కోసం తమ ప్రాణాలను అంకితం చేస్తామని మన సైనికులు చేసే ప్రతిజ్ఞ అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. భారత్ మాతా కీ జై అనే నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని అన్నారు. భారత సైనికుల ధైర్య సాహసాల కారణంగా ఆపరేషన్ సిందూర్ విజయం ప్రతిధ్వనులు ప్రపంచవ్యాప్తంగా వినబడుతున్నాయని మోదీ చెప్పారు. భారత సైనికులు కొట్టిన దెబ్బకు శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయని మోదీ వ్యాఖ్యానించారు. భారత క్షిపణులు, డ్రోన్లు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించాయని, పాక్‌లో ఎక్కడ కూడా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని మోదీ అన్నారు. పాక్ సైన్యానికి నిద్రలేని పరిస్థితి సృష్టించామన్నారు. భారత వైమానిక స్థావరాలపై దాడులు చేసేందుకు పాక్ నిరంతంరం ప్రయత్నించిందని ఐతే సరిహద్దుల ఆవలే మన త్రివిధదళాలు ఆ దాడులను తిప్పికొట్టాయని తెలిపారు. పంజాబ్‌లోని జలంధర్ జిల్లాలో ఉన్న ఆదంపుర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన ఆయన, సైనికులతో మాట్లాడారు.**



చండీఘడ్,మే13(సాక్ష్యం): ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నారన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగు తోందని తెలిపారు. మంగళవారం పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ సందర్భంగా సైనికులతో ఆయన మాట్లాడారు. అనంతరం సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమన్నారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.'భారత్ మాతాకీ జై' నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు

మిగతా 2 లో..

## కాశ్మీర్ విషయంలో భారత్ విధానం యధాతథం

- కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం అంగీకరించబోం
- పివోకెను ఖాళీ చేయించాలన్నదే భారత్ విధానం
- విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్

న్యూఢిల్లీ,మే13(సాక్ష్యం): ఆపరేషన్ సింధూర్‌పై భారత

మిగతా 2 లో..

# పదవీవరమణ చేసిన జస్టిస్ట్ సంజీవ్ ఖన్నా

- ఘనంగా వీడ్కోలు పలికిన బార్ అసోసియేషన్
- తదుపరి ఎలాంటి పదవులు చేపట్టబోనన్న ఖన్నా
- నేడు సుప్రీం చీఫ్ జస్టిస్‌గా గవాయ్ ప్రమాణం
- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము



న్యూఢిల్లీ,మే13(సాక్ష్యం): భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీకాలం మంగళవారం తో ముగిసింది. సుప్రీంకోర్టులో చివరి రోజు బెంచ్ కార్యలాపాలు ముగిసిన తర్వాత ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో జస్టిస్ ఖన్నా మాట్లాడారు. తదుపరి ఎటువంటి అధికారిక పదవులను చేపట్టనని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థలోనే ఏదైనా చేయాలనుకుంటున్నానని చెప్పారు. మరోవైపు జస్టిస్ ఖన్నా పదవీ విరమణ నేపథ్యంలో సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా గతేడాది నవంబర్ 11 బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు దివంగత మాజీ

మిగతా 2 లో..

## సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

### రాజీవ్ యువ వికాసం స్కీమ్‌పై భట్టి

భద్రాద్రి కొతగూడెం,మే13(సాక్ష్యం): రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. సిబిల్ స్కోర్

మిగతా 2 లో..



## నేను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను

- కేసీఆర్ ఆదేశాలు తు.చ తప్పకుండా పాటిస్తా
- కెటిఆర్‌ను పార్టీ అధ్యక్షుడిని చేసినా అనుసరిస్తా
- పార్టీ మారడం అన్న ప్రచారంలో నిజం లేదు
- పాలన అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోయడం కాదు
- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గన్నీ బ్యాగుల కొరత
- ధాన్యం కేంద్రాల్లో కనీస సౌకర్యాలు మృగ్యం
- రైతుల ఆత్మహత్యలకు మీరే కారణం
- బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు విమర్శలు

హైదరాబాద్,మే13(సాక్ష్యం): భారాసలో ఎలాంటి విభేదాలు లేవని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను. కేసీఆర్ తర్వాత కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తా. గతంలో కూడా ఈ అంశంపై చాలాసార్లు స్పష్టత ఇచ్చా. కార్యకర్తగా కేసీఆర్, పార్టీ ఆదేశాలను పూర్తిగా పాటిస్తా. కేసీఆర్ నిర్ణయాలకు పూర్తిగా కట్టుబడి ఉంటానని హరీశ్‌రావు స్పష్టం చేశారు.కార్యకర్తగా మాజీ సిఎం, బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తాను పార్టీ మారుతున్నట్టు- సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. ఈ మేరకు హరీష్ రావు మాట్లాడుతూ.. కెసిఆర్

మిగతా 3 లో..





# అందగత్తెలకు చౌమహల్లా ప్యాలెస్ స్వాగతం

- ప్యాలెస్‌లో తెలంగాణ ప్రభుత్వం విందు
- చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి
- గ్రూప్ ఫోటోలు దిగిన అందాల అతివలు
- లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు

హైదరాబాద్,మే13(సాక్ష్యం): ప్రపంచ సుందరి - 2025 పోటీదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆతిథ్యమిచ్చింది. నగరంలోని చారిత్రాత్మక చౌమహల్లా ప్యాలెస్‌లో వీరికి ప్రత్యేక విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ విందు కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ సతీమణితో కలిసి హాజరయ్యారు. పలువురు మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా ఈ విందులో పాల్గొన్నారు. చౌమహల్లా ప్యాలెస్‌ను సందర్శించిన అనంతరం ప్రపంచ సుందరీమణులు పసందైన హైదరాబాదీ వంటకాలతో విందును ఆస్వాదించారు. ఈ విందుకు ప్రముఖ సినీ నటుడు నాగార్జున కూడా హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాగార్జున ఒకే టేబుల్ వద్ద కూర్చున్నారు. ప్రపంచ సుందరీమణులు మంగళవారం సాయంతరి హైదరాబాద్ పాతబస్తీలో సందడి చేశారు. చార్మినార్ దగ్గర 109 దేశాల అందగత్తెలకు రెడ్ కార్పెట్ తో.. సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతంతో స్వాగతం పలికారు. చార్మినార్ అందాలను, చుట్టుపక్కల ప్రాంతాలను తమ సెల్ ఫోన్లలో

మిగతా 3 లో..



## ఎఫ్టీఎల్ నిర్ధారణకు అభ్యంతరాలు అడ్డంకి కావు

- పట్టా భూములై ముంపునకు గురైతే పరిహారానికి అర్హమైనవే
- క్రమబద్ధీకరించే అధికారం రాష్ట్రప్రభుత్వానికి లేదన్న హైకోర్టు

హైదరాబాద్,మే13(సాక్ష్యం): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటల ఎఫ్టీఎల్ నిర్ధారణకు అభ్యంతరాలు అడ్డంకి కావని హైకోర్టు తేల్చి చెప్పింది. ఎఫ్టీఎల్ నిర్ధారణ సమయంలో అవి పట్టా భూములై ముంపునకు గురైతే అవి పరిహారానికి అర్హమైనవని పేర్కొంది. అంతేగానీ నీటిపారుదల చట్టం కింద చేపట్టే పనులపై ఎలాంటి క్లెయిమ్ చేయడానికి వీల్లేదంది. చెరువుల ఆక్రమణలను

మిగతా 2 లో..

## రేవంత్ రెడ్డిలో అవలక్షణాలు

- దాంతో తెలంగాణ రెండు దశాబ్దాలు వెనక్కి
- తెలంగాణను పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- వరంగల్ సభతో రేవంత్ అంతానికి ఆరంభం
- ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కండి
- వరంగల్ నేతలకు కేటీఆర్ పిలుపు



హైదరాబాద్,మే13(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రాన్ని పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. హామీలు అమలు చేయకుండా

మిగతా 3 లో..

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ డీఎస్పీ

హైదరాబాద్,మే13(సాక్ష్యం): ప్రజలకు అండగా ఉంటూ అక్రమాలను అరికట్టాల్సిన పోలీసు అధికారులే అవినీతికి పాల్పడుతున్నారు. లంచాలకు అలవాటు- పడి పేద ప్రజలను వేధిస్తున్నారు కొందరు పోలీసు అధికారులు. తాజాగా ఓ డీఎస్పీ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. సూర్యాపేట డిఎస్పి పార్థసారథి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. దీంతో హయత్ నగర్‌లోని ఆయన నివాసంతో పాటు- మరికొన్నిచోట్ల ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. డీఎస్పీ పార్థసారథి ఇంట్లో అక్రమంగా 100 బుల్లెట్లు- ఉన్నట్లు- గుర్తించారు. అంతేకాకుండా, ఆయన ఇంట్లో భారీగా ఆస్తులకు సంబంధించిన పలు డాక్యుమెంట్లను కూడా గుర్తించారు. ఇల్లీగల్గా బుల్లెట్స్ ఉండడంతో ఏసీబీ అధికారులు హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉ–ూ పార్థసారథిపై హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సంపాదకీయం

## కాల్పుల విరమణపై విమర్శలు తగవు !

యుద్ధాన్ని అర్థాంతరంగా ఆపారు. అమెరికా పెత్తనమేంటి..? ఎవరిని అడిగి కాల్పులు ఆపారు.. ఎందుకు పాక్‌పై పూర్తిస్థాయి దాడికి పూనుకోలేదు. పాక్ జుట్టు చేతికి అందే సమయంలో మోడీ లొంగిపోయారు. ఇలా రకరకాల ప్రశ్నలు ఇప్పుడు మోడీ లక్ష్యంగా సంధిస్తున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ వారు ఓ అడుగు ముందుకు వేసి ఆనాడు ఇందిరా గాంధీ ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గలేదని, నాటి ఆమె ప్రసంగాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. నిజానికి మోడీ అమెరికా లేదా,పాక్‌కు తలొగ్గారని ఎవరైనా అనుకుంటే భ్రమే అవుతుంది. ఎందుకంటే ఆయన ప్రసంగం విన్నవారు ఈ భ్రమల నుంచి బయటపడాలి. మోడీ ఎక్కడా రాజీపడలేదు. అలాగే పాకిస్థాన్‌కు గతంలో కన్నా గట్టి దెబ్బ కొట్టారు. అంతే కాకుండా కాచుకో అని హెచ్చరించారు. తోక ఝాడిస్తే పాక్ మసవుతుందని నిరూపించారు. ఉగ్రవాదులను ఉసిగొల్పితే నేరుగా పాక్‌పై దాడి చేస్తామని హెచ్చరించారు. ఇక ఇందిర విషయానికి వస్తే..1971లో బంగ్లాదేశ్ విముక్తితో బాగుపడ్డది బంగ్లా తప్ప భారత్ కాదు. కొత్తగా దేశం అవతరించింది. అదికూడా మనకు పక్కలో బల్లెంలా తయారయ్యిందని ఇటీవలి ఘటనలు రుజువు చేస్తున్నాయి. అక్కడా హిందువులను ఊచకోత కోశారు. కనీస కృతజ్ఞత లేకుండా బంగ్లాదేశం నేతలు వ్యవహరిస్తున్నారు. ఇకపోతే ఆనాటి యుద్ధంలో 93వేల మంది పాక్ సైనికులు పట్టుబడితే ఉదారంగా వదిలేశారు. ఆనాడే పట్టుబట్టి పివోకెను స్వాధీన పరచుకునే అవకాశం ఉన్నా వదిలిపెట్టారు. ఇదీ ఇందిరాగాంధీ నిర్వాకం. ఆనాడు గట్టిగా బుద్ధి చెబితే ఇప్పుడు భారత్‌కు ఉగ్రవాదుల సమస్యలు వచ్చేవి కావు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకుంటే మంచింది. అన్నింటికన్నా ముఖ్య విషయమేంటంటే ఆపరేషన్ సింధూర్ కేవలం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు మాత్రమే ఉద్దేశించినది. ఈ క్రమంలో పాక్ కాల్పులకు తెగబడగా మన సైనిక దళాలు మరో అడుగు ముందుకు వేసి పాక్‌ను చావుదెబ్బ కొట్టాయి. మరో వందేళ్లయినా కోలకుకోకుండా సర్వనాశనం చేశాయి. పహల్గాంలో ఉగ్రమూకలు కర్కశంగా దాడి చేసి 26 మందిని హతమార్చిన తర్వాత రగిలిపోయిన ప్రధాని పాకిస్థాన్‌పై దాడికి త్రివిధ దళాలను సిద్ధంచేసి ప్రతిదాడులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి మోడీ తీసుకున్న నిర్ణయాలను ప్రపంచంతో పాటు దేశం కూడా శ్లాఘిస్తోంది. ఇంటా బయటా ఆయన ప్రతిష్ఠ అమాంతంగా పెరిగింది. పహల్గాంలో యాత్రికుల మతం తెలుసుకొని మరీ పురుషులను మాత్రమే చంపి మన మహిళల పసుపు కుంకుమలను ఉగ్రవాదులు చెరిపేయడంతో దేశ ప్రజలందరిలోనూ ప్రతీకారేచ్ఛ రగిలిపోయింది. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాల్సిందేనని దేశ ప్రజలంతా నినదించారు. దీంతో ఇదే అదనుగా భావించిన ప్రధానమంత్రి... పాక్‌పై ప్రారంభించిన ప్రతిదాడులకు 'ఆపరేషన్ సిందూర్' అని వ్యూహాత్మకంగా నామకరణం చేశారు. ఏ మహిళల నుదుటిపై సిందూరం తుడిచివేయబడిందో అదే సిందూరం పేరిట ఆపరేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసే బాధ్యతను ఇద్దరు మహిళా సైనికాధికారులకు అప్పగించారు. ప్రధాని మోడీ చతురతకు ఇది నిదర్శనంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో లక్ష్యం నెరవేరింది. పాక్ గడ్డపై 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. తరవాత పాక్ దీనికి కట్టుబడి అభినందించకుండా ఉగ్రవాదులకు అండగా నిలిచింది. అకారణంగా భారత్‌పై కాల్పులకు తెగబడింది. దీంతో భారత్ ధీటుగా సమాధానం ఇవ్వండంతో చివరకు దానికి చావుదెబ్బ తప్పలేదు. ఎయిర్‌బేస్‌లు దెబ్బతిన్నాయి. అణుస్థావరంపై దాడి జరిగింది. చివరకు కోలుకోలేని స్థితిలో కాళ్లబేరానికి వచ్చింది. మనం నేరుగా చెబితే ఒప్పుకోమన్న భయంతో అమెరికాను వేడుకుంది. అమెరికా ద్వారా పాకిస్థాన్ రాయబారాలు నడిపి కాల్పుల విరమణకు ఒప్పించింది. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అనూహ్య రీతిలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. ఇది ఒకరకంగా శుభ పరిణామంగా చూడాలి. ఎందుకంటే ఆపరేషన్ సింధూర్ ముగియలేదని మోడీ తేల్చారు. సైన్యం కూడా తేల్చింది. ఏమాత్రం అల్లరి జరిగినా ఈసారి దాడికి రెడీగా ఉంటామని, సింధూర్ ముగియలేదని తేల్చి చెప్పాం. ఉగ్రవాదాన్ని, చర్చలను ఒకేగాటిన కట్టలేమని చెప్పారు. నీళ్లను రక్తాన్ని కలిపి పారించలేమన్నారు. పివోకె, ఉగ్రవాదంపైనే తదుపరి చర్చలని కూడా మోడీ తేల్చారు. ఇవి గ్రహించకుండా పాక్పై కాల్పుల విరమణ గురించి విమర్శలు చేసేవారు గతాన్ని, ప్రస్తుతాన్ని గమనించి మాట్లాడితే మంచిది. ఇకపోతే పాక్ ఉగ్రవాదులు మత ప్రాతిపదికన మారణహోమం సృష్టించడం ద్వారా మన దేశంలో హిందువులను సంఘటితం చేశారు. ఫలితంగా ప్రధాని మోడీ అత్యంత శక్తిమంతమైన నేతగా అవతరించారు. మాకు మోడీ ఉన్నారన్న ధీమాలో ఇప్పుడు దేశ ప్రజలు ఉన్నారు. పాకిస్థాన్ గడ్డపై తిష్ఠవేసిన దాదాపు వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టగలగడం మన దేశం సాధించిన విజయం. గతంలో పాకిస్థాన్‌పై మన దేశం రెండు పర్యాయాలు యుద్ధం చేయవలసి వచ్చింది. ఈ రెండు సందర్భాలలోనూ భారత దేశానిదే పైచేయి అయింది. కానీ ఇప్పుడు ఉన్నంతగా ఆనాడు పరిస్థితులు అనుకూలించలేదు. ఆనాడే పివోకేను ఇస్తేనే సైనికులను వదులుతామని ఇందిర చెప్పి వుంటే సమస్య ఇంతదాకా వచ్చేది కాదు. భారత్‌తో నేరుగా తలపడి నెగ్గే పరిస్థితి లేనందున ఉగ్ర మూకల ద్వారా మన దేశంలో అలజడులు సృష్టించే ప్రయత్నం పాకిస్థాన్ చేస్తోంది. ఈ క్రమంలో పాక్‌లో తిష్ఠ వేసిన ఉగ్రవాదులు మరింత శక్తిమంతులుగా మారారు. పాకిస్థాన్ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ ద్వారా ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నారు. ఫలితంగా పాక్ మిలటరీకి, ఉగ్రవాద సంస్థలకు మధ్య విడదీయరాని బంధం ఏర్పడింది. తాము శత్రు దేశంగా పరిగణించే భారత్‌ను ఏదో చేయాలన్న దుగ్ధతో పాకిస్థాన్ తన తల కొరివిని తానే పెట్టుకుంటోంది. ఈ క్రమంలో ఇప్పుడు పహల్గామ్ దాడి తరవాత ఇక పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి దూకుడుగా భారత్‌పై దాడికి దిగే ఛాన్స్ తక్కువ. భారత్ అమ్ముల పొది ఏమిటో పాక్‌కు తెలిసి వచ్చింది. మళ్లీ ఇలాంటి ప్రయత్నం చేస్తే పాక్ ముక్కచెక్కలు కాక తప్పదు. అందుకు మోడీ వ్యూహంతోనే ఉంటారు. భారత రక్షణ దళాలు కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సిద్దంగా ఉన్నాయి. ఇక్కడ అమెరికాకు తలొగ్గి సిందూర్‌ను నిలిపివేశారన్న విమర్శల నుంచి బయపటడి దేశం మొత్తంగా ఒక్కటే అన్న నినాదంతో ముందుకు సాగాల్సి ఉంది.

# గురిచూసి కొట్టాం

మొదటిపేజీ తరువాయి..

తిరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణు బ్లాక్‌మెయిల్‌ను అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశాం. ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు. భారత సేనలకు కృతజ్ఞతలు చెప్తున్నాడు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం.. మన విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాని నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం అని ప్రధాని ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మన భద్రతా బలగాలు ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ మే 9, 10వ తేదీల్లో దాడులకు యత్నించింది. అయితే వాటిని మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. దాయాది టార్గెట్ చేయాలని యత్నించిన వాటిలో ఆదంపుర్ వైమానిక స్థావరం కూడా ఒకటి. ఈ ఉదయం నేను ఆదంపుర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశాను. ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచేవారితో మాట్లాడటం ఒక ప్రత్యేక అనుభవం. మన దేశ రక్షణ కోసం బలగాలు



చేసే ప్రతిచర్యకు ప్రజలందరూ ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటారని ఎక్స్ వేదికగా మోడీ రాసుకొచ్చారు. అలాగే వారితో దిగిన చిత్రాలను షేర్ చేశారు. అక్కడికి వెళ్లి పాక్ చేసిన తప్పుడు సమాచారాన్ని తిప్పికొట్టారు. వాయుసేన సిబ్బందితో ముచ్చటించి భుజం తట్టారు. ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. ఆ సమయంలో ఆయన ధరించిన టోపీపై త్రిశూల్ చిత్రం కనిపించింది. ఆపరేషన్ సిందూర్ గురించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మరుసటిరోజు మోదీ ఈ పర్యటన చేపట్టారు. నిన్న ప్రధాని మాట్లాడుతూ.. భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని వెల్లడించిన సంగతి తెలిసిందే. నవయుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండె పైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, మున్ముందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబ సభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికి పైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించినట్లు- ప్రకటించారు. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమేనని స్పష్టంచేశారు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయం తీసుకోడాని-కై-నా వెనుకాడబోమని పాక్‌కు తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ షేర్ చేసిన చిత్రాల్లో చెక్కు చెదరకుండా ఉన్న ఎస్-400 రక్షణ వ్యవస్థ కనిపించింది. ఆదంపుర్‌లోని ఎస్-400 స్థావరాన్ని ధ్వంసం చేశామని పాక్ ప్రచారం చేసింది. భారత్‌లోని కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్తు.. సైబర్ వ్యవస్థలపై దాడి చేసి ధ్వంసం చేశామని చెప్పింది. ఇదంతా హేయమైన దుష్ప్రచారం అని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఎయిర్‌బేస్‌కు వెళ్లి మోదీ దాయాది తప్పుడు ప్రచారానికి చెక్ పెట్టారు. అలాగే భద్రతాబలగాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఈ పర్యటన ద్వారా గట్టి సందేశం ఇచ్చారు.

# పదవీవిరమణ చేసిన జస్టిస్ట్ సంజీవ్ ఖన్నా



మొదటిపేజీ తరువాయి..

న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా సమీప బంధువు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జీగా నియమితులైన జస్టిస్ ఖన్నా.. ఆ మరుసటి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా ఉన్నతి పొందారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, నవంబర్ 11న సీజేఐగా బాధ్యతలు చేపట్టారు. ఖన్నా పదవీవిరమణతో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ మే 14న బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నూతన సీజేఐతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. సీనియారిటీ పరంగా తన తర్వాత స్థానంలో ఉన్న జస్టిస్ గవాయ్ పేరును.. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా గతంలోనే సిఫారసు చేయడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 6 నెలలకుపైగా సీజేఐ పదవిలో కొనసాగనున్న జస్టిస్ గవాయ్.. నవంబరు 23న పదవీ విరమణ చేస్తారు. డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆరు నెలలు మాత్రమే సేవలందించారు. దీంతో ఆయన పదవీ కాలం ముగిసింది. ఈ క్రమంలో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ నేడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.జస్టిస్ సంజీవ్ ఖన్నా.. న్యూఢిల్లీలో 1960, మే 14న జన్మించారు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రాన్ని చదివారు. ఢిల్లీ హైకోర్టులో 2005లో అదనపు న్యాయమూర్తిగా నియమితుల య్యారు. 2006లో శాశ్వత జడ్జి అయ్యారు. 2019, జనవరి 18న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. సుప్రీంకోర్టు జడ్జిగా ఆయన పలు ప్రముఖ తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌ల వినియోగాన్ని ఆయన సమర్థిస్తూ.. అవి పూర్తి భద్రమైనవని, దాని వల్ల బోగస్ ఓట్లు, బూత్‌ల రిగ్గింగ్‌ను అరికట్టవచ్చునని పేర్కొన్నారు. అలాగే ఎలక్టోరల్ బాండ్లపై సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో ఖన్నా కూడా ఉన్నారు. 370 అధికరణ రద్దును సమర్థిస్తూ తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో కూడా ఆయన సభ్యుడే. కాగా తదుపరి సీజేఐగా జస్టిస్ గవాయ్ పేరును సీజేఐ ఖన్నా ఏప్రిల్ 16న కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. 2019 మే 24న సుప్రీంకోర్టుకు పదోన్నతిపై వచ్చిన జస్టిస్ గవాయ్ సీజేఐగా ఆరు నెలలకుపైగా కొనసాగుతారు. 2025 నవంబర్ 23న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న రెండో దళిత న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ కావడం విశేషం. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించిన జస్టిస్ గవాయ్.. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు. 2003 నవంబర్ 14న బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2005 నవంబర్ 12న అదే హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనేక చరిత్రాత్మక తీర్పులను వెలువరించిన సుప్రీంకోర్టుకు చెందిన పలు రాజ్యాంగ ధర్మాసనాలలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. పూర్వ జమ్మూ కశ్మీరు రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణను రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఏకగ్రీవంగా సమర్థించిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. రాజకీయ పార్టీలకు నిధులను సమకూర్చే ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ సభ్యుడిగా ఉన్నారు. రూ. 1000, రూ. 500 నోట్లను రద్దు చేస్తూ కేంద్రం 2016లో తీసుకున్న నిర్ణయాన్ని 4:1 మెజారిటీతో ఆమోదించిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ పాత్ర ఉంది. ఎస్సీల వర్గీకరణ చేపట్టేందుకు రాష్ట్రాలకు అధికారాలను అందచేస్తూ 6:1 మెజారిటీతో తీర్పును వెలువరించిన ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ ఉన్నారు. జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఓ ముఖ్యమైన తీర్పును వెలువరిస్తూ 15 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఏ ఆస్తినీ కూల్చరాదని ఆదేశిస్తూ దేశవ్యాప్తంగా మార్గదర్శకాలు జారీచేసింది. అడవులు, వన్యప్రాణులు, చెట్ల పరిరక్షణకు సంబంధించిన అంశాలను విచారించే ధర్మాసనాలకు ఆయన సారథ్యం వహిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన సెంట్రల్ వర్సిటీ భూములకు సంబంధించి కూడా ఆయన తీర్పును వెలువరించారు.

## సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

మొదటిపేజీ తరువాయి..

ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రచారం జరగడంతో యువతలో ఆందోళన నెలకొంది. గ్రామ యువతకు సిబిల్ స్కోర్‌పై పెద్దగా అవగాహన ఉండదని.. స్కీమ్ గైడ్ లైన్స్‌లో ఈ అంశాన్ని చేర్చొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం స్కీముపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ- ఇచ్చారు. సిబిల్ స్కోర్‌తో రాజీవ్ వికాసం స్కీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ స్కీమ్‌కు సంబంధించి మండల స్థాయిలో ప్రాసెస్‌ను ప్రారంభమైందని.. జూన్ రెండవ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువత తలెత్తుకొని బతికెందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చామని చెప్పారు.



మంగళవారం భద్రాద్రి కొతగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్ భారత దేశంలోనే ఎక్కడ లేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం స్కీమ్ ఒక వరం లాంటిదన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతిని, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని మండిపడ్డారు. గత పది సంవత్సరాలు తెలంగాణ యువత నిరాశ నిస్పృహల్లో బతికిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. మిగిలిన ఉద్యోగాల భర్తీకి కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించామని గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని తులారం ప్రాజెక్ట్, బయ్యారం పెద్ద చెరువు మరమ్మత్తులతో పాటు- ఇల్లందు ప్రాంతంలో సర్వే చేసి నివేదికను తయారుచేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.

## ఎఫ్టీఎల్ నిర్ధారణకు అభ్యంతరాలు అడ్డంకి కావు

మొదటిపేజీ తరువాయి..

తొలగించే అధికారం రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులకు ఉందని, అంతేగాకుండా చెరువుల శిఖం భూములు, బఫర్ జోన్, ట్యాంక్‌బెడ్‌లను క్రమబద్ధీకరించే అధికారం రాష్ట్రప్రభుత్వానికి లేదన్నారు.రంగారెడ్డి జిల్లా అంబీర్ చెరువు ఎఫ్టీఎల్ పరిధి నుంచి తప్పించాలంటూ ఈ నెల ఏప్రిల్ 4న ఇచ్చిన వినతి పత్రాన్ని పరిశీలించేలా ఆదేశాలివ్వాలంటూ శ్రీసాయి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. బాచుపల్లి సర్వే నెం. 171లోని భూమి 2018నాటి సర్వే ప్రకారం ఇది ఎఫ్టీఎల్ పరిధిలోకి రాదని పిటీషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. 1981లో ఏర్పాటైన సొసైటీ సర్వే నెం. 175, 171లో 10 ఎకరాలు కొనుగోలు చేసిందని, తాజాగా అధికారులు ఎఫ్టీఎల్ నిర్ధారిస్తూ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. ఈ భూమి పై హక్కులు నిరూపించుకోవడానికి ఎలాంటి అవకాశం ఇవ్వలేదన్నారు. ఎఫ్టీఎల్ ప్రాథమిక నోటిఫికేషన్ జారీకి ముందు అభ్యంతరాలు ఆహ్వానించినా, సొసైటీ స్పందించలేదని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రాథమిక నోటిఫికేషన్‌పై అభ్యంతరాలుంటే తుది నోటిఫికేషన్‌కు ముందు సమర్పించవచ్చన్నారు. అన్ని అభ్యంతరాలను పరిశీలించిన తరువాతే ఎఫ్టీఎల్‌ను నిర్ధారిస్తూ తుది నోటిఫికేషన్ జారీ అవుతుందన్నారు.వాదనలను విన్న న్యాయమూర్తి ప్రజాప్రయోజనంలో ఇదే హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువుల, కుంటల ఎఫ్టీఎల్ నిర్ధారిస్తూ నోటిఫికేషన్ జారీ చేస్తున్నారన్నారు. ఈ ఆదేశాల నేపథ్యంలో ఎఫ్టీఎల్ ప్రాథమిక, తుది నోటిఫికేషన్ల జారీపై ఎలాంటి నిషేధం లేదన్నారు. ఎఫ్టీఎల్ వల్ల ప్రభావితులయ్యేవారు ఎవరైనా ఉంటే తగిన పత్రాలతో అభ్యంతరాలు చెప్పుకొనే అవకాశం ఉందన్నారు. ఈ అభ్యంతరాలు ఎఫ్టీఎల్ నిర్ధారణలోగానీ, ఆక్రమణల నిరోధంలోగానీ, ఆక్రమణల తొలగింపులోగానీ అడ్డంకికావన్నారు.ఈ ప్రక్రియలో పట్టాదారులు హక్కులపై ప్రభావం ఉంటే ఎఫ్టీఎల్, బఫర్‌జోన్‌లో ముంపునకు గురయ్యే భూమికి పరిహారం అందవచ్చన్నారు. అంతేగానీ ఆక్రమణల తొలగింపు ప్రక్రియను అడ్డుకునే హక్కుగానీ, నీటిపారుదల చట్ట నిబంధనల ప్రకారం ఎలాంటి క్లెయిమ్ కోరజాలరన్నారు.

## అండమాన్‌ను తాకిన రుతు పవనాలు

మొదటిపేజీ తరువాయి..

పడుతున్నాయని పేర్కొంది. కాగా, రానున్న మూడు, నాలుగు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులతో పాటు- దక్షిణ అరేబియా సముద్రం, బంగాళాఖాతం మధ్య వరకు విస్తరించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ చెప్పకొచ్చింది. మే 27వ తేదీ నాటికి ఈ రుతుపవనాలు కేరళను తాకే ఛాన్స్ ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. కాగా, సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు అండమాన్ ను తాకుతాయి. కానీ, ఈ సారి మాత్రం అంతకంటే ముందుగానే వచ్చేందుకు అవకాశాలు కనబడుతున్నాయి. అలా, జరిగితే 2009 తర్వాత అంచనాల కంటే ముందే రుతుపవనాలు రావడం మళ్లీ ఇప్పడే. అప్పడు, మే 23వ తేదీనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకగా.. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని ఐఎండీ పేర్కొనింది. ఇక, జూన్ 12వ తేదీ వరకు తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకనున్నాయి. తెలంగాణలో ఈ సారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో మరో వారం రోజుల్లో అధిక ఉష్ణోగ్రతల ప్రభావం ముగియనుంది అని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## రేపటినుంచి సిఫారసు లేఖలకు అనుమతి

మొదటిపేజీ తరువాయి..

పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు.. ఇక, సెలవు రోజుల్లో ఆ సంఖ్య మరింత భారీగా ఉంటుంది.. వేసవి సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని.. సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా.. సిఫార్సు లేఖలపై శ్రీవారి బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుంది. అయితే, తిరుమలలో భక్తుల రద్దీ సాదారణంగానే ఉంది.. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల రద్దీ తగ్గిన నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. శ్రీవారి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలను తిరిగి స్వీకరించాలని నిర్ణయించింది. మే 15వ తేదీ నుంచి.. సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు కేటాయింపు పునః ప్రారంభించనున్నట్టు పేర్కొంది.. మే 1 నుంచి జులై 15 వరకు సిఫారసు లేఖల బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు గతంలో తితిదే ప్రకటించింది. ప్రజాప్రతినిధులు, తితిదే బోర్డు సభ్యుల సిఫార్సు లేఖలు చెల్లవని వెల్లడించింది. ప్రోటోకాల్ వీఐపీలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు ఉంటాయని చెప్పింది. వేసవి సెలవుల దృష్ట్యా తితిదే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఆ గడువును తగ్గించి మే 15 నుంచి ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

## కాశ్మీర్ విషయంలో భారత్ విధానం యధాతథం

మొదటిపేజీ తరువాయి..

విదేశాంగ శాఖ మంగళవారం కీలక ప్రకటన చేసింది. జమ్మూ కాశ్మీర్ విషయంలో భారత్ విధానంలో ఎటువంటి మార్పు లేదని స్పష్టం చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను ఖాళీ చేయించాలన్నదే భారత్ విధానమని భారత విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ కుండబద్దలు కొట్టారు. కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం అవసరం లేదని స్పష్టం చేశారు. ద్వైపాక్షిక విధానంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తోందని రణ్‌ధీర్ జైస్వాల్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణపై డీజీఎంవోల సమావేశంలో చర్చించామని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. మే 10వ తేదీన పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ నుంచి ఫోన్ వచ్చిందని చెప్పారు. ఆ క్రమంలో ఈ భేటీలో కాల్పుల విరమణపై నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కాల్పుల విరమణ ప్రతిపాదత పాకిస్థాన్ నుంచే వచ్చిందన్నారు. జమ్మూ కాశ్మీర్ విషయంలో ఎలాంటి మార్పులు లేవని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ జరుగుతోన్న సమయంలో భారత్, అమెరికా నాయకులు మాట్లాడారని గుర్తు చేశారు. అయితే ఇందులో వాణిజ్యపరమైన అంశాలపై చర్చ జరగలేదని చెప్పారు. ఇక సింధూ నది జలాల ఒప్పందంపై సస్పెన్షన్ కొనసాగుతుందన్నారు. కాశ్మీర్‌పై తమ విధానం మారలేదని తెలిపారు. కాశ్మీర్ అంశంపై ద్వైపాక్షింగా చర్చిస్తామని పేర్కొన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పైనే చర్చలు ఉంటాయని ఆయన వివరించారు. టిఆర్ఎఫ్ లష్కరితోయోబా అనుబంధ సంస్థ అని తెలిపారు. దీనిపై అంతర్జాతీయంగా నిషేధం విధించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని వదిలివేయడం అనేది మిగిలి ఉన్న విషయమని రణధీర్ జైస్వాల్ తెలిపారు.

## ఉగ్రవాది అరెస్ట్ వార్త అబద్ధం: సైబర్ సెక్యూరిటీ

హైదరాబాద్,మే13(సాక్ష్యం): శంషాబాద్ విమానాశ్రయంలో ఓ ఉగ్రవాది పట్టుబడినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని సైబర్సెక్యూరిటీ ఖండించింది. ఇది ఫే÷- వార్త అని పేర్కొంది. ఉగ్రవాదిని భద్రతా బలగాలు అదుపులోకి తీసుకుంటున్న వీడియో చక్కర్లు కొడుతోంది. అయితే, దీనిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు స్పష్టత ఇచ్చారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది ఫేక్ వీడియో అని ఫ్యాక్ట్ చెక్ ద్వారా నిర్ధరించారు. ఇటీవల శంషాబాద్ ఎయిర్ పోర్టులో మాక్ డ్రిల్ సందర్భంగా తీసిన వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని తెలిపారు. అధికారులు ధ్రువీకరించని నకిలీ వీడియోలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. తప్పుడు వీడియోలు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

## నేను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను

మొదటిపేజీ తరువాయి..

మా అధ్యక్షుడు.. ఆయన చెప్పింది నేను తూ.చా. తప్పకుండా పాటిస్తానని అన్నారు. ఈ మాట తాను ఇప్పటికే చాలా సార్లు చెప్పానని.. ఎన్ని సార్లు అడిగిన ఇదే చెప్తానన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవన్నారు. కెటిఆర్ కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే.. తప్పకుండా స్వాగతిస్తానని చెప్పారు. ఒక కార్యకర్తగా పార్టీ నిర్ణయాన్ని, కెసిఆర్ నిర్ణయాన్ని ఎప్పుడు శిరసావహిస్తానని హరీష్ రావు క్లారిటీ- ఇచ్చారు. ప్రభుత్వాన్ని నడపడం




అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసినంత సులువు కాదని.. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టి సారించాలని.. రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రైతులను గాలికి వదిలేసి.. అందాల పోటీ-లు నిర్వహిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గన్నీ బ్యాగులను సమకూర్చడంలో ప్రభుత్వం వైఫలయ్యం చెందిందన్నారు. ధాన్యాన్ని లారీలకు ఎక్కించే హమాలీలను సమకూర్చడంలో విఫలమైందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో, గొప్పగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమంటూ ధ్వజమెత్తన్నారు. గత అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మా ప్రభుత్వంలో తరుగు తీమయని చెప్పారని.. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో జెట్టి రాజు అనే రైతు క్వింటాల్‌కు పది కిలోలు తరుగు తీస్తున్నారని ఆత్మహత్య చేసుకున్నాన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సోమ, మంగళవారాల్లో రైతులు ఆందోళన చేపట్టారన్నారు. తాలు, తరుగు పేరుతో రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వేసిన తూకం కంటే మిల్లర్లు తక్కువ ధాన్యాన్ని చూపుతూ రైతులకు నష్టం కలిగిస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించడానికి 3-4 రోజులు, మిల్లుల దగ్గర అన్‌లోడ్ చేయడానికి మరిన్ని రోజులు ఆలస్యం జరుగుతందని.. ఫలితంగా రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేనద వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ ట్రక్ షీట్ విధానం అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పినా ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. పండిన పంటను అమ్ముకోవడానికి రైతులు 10-10 రోజులు కొనుగోలు కేంద్రాల్లో వేచి చూడాల్సిన దుస్థితి ఎదురైందని.. ఈ ప్రభుత్వం మాటలు ఘనం చేతలు శూన్యం అంటూ విమర్శలు గుర్పించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల రోజుల తరబడి ఎండలో వేచి చూడడం వల్ల రైతులు పిట్టల్లా రాలిపోతున్నారన్నారు. మే 13న మహబూబాబాద్ జిల్లా పోచంపల్లిలో గగులోతు కిషన్ మృతి చెందారని, 15న జగిత్యాల జిల్లా కథలాపూర్‌లో జలపతి రెడ్డి చనిపోయారని తెలిపారు. ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు చెర్లపాలెంలో హనుమండ్ల ప్రేమలత మృతి, ఏప్రిల్ 22న నెల్లికుదురు మండలం మదనతుర్తిలో బిర్రు వెంకన్న, 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరులో చింతకింది హనుమయ్య మృతి చెందారన్నారు. ధాన్యపు రాశులే సాక్షంగా.. కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ప్రభుత్వపు హత్యలేనన్నారు. ఇవి
సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే హత్యలేనని ఆరోపించారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అందాల పోటీల మీద పోలీస్ కమాండ్ కంట్రోల్, జూబ్లీహిల్స్ ప్యాలస్‌లో రివ్యూలు పెడుతున్నారని.. సెక్రటేరియట్ ముఖం కూడా ముఖ్యమంత్రి చూడడం లేదని విమర్శించారు. రైతు సమస్యలపై ఎందుకు ముఖ్యమంత్రి రివ్యూ పెట్టడం లేదని ప్రశ్నించారు. బ్రవరి నెలలో కట్టాల్సిన రైతు బీమా ప్రీమియం కట్టకపోవడం వల్ల చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు వివిధ జిల్లాల్లో ధాన్యం కొనుగోలుపై రైతులు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా జటప్రోలులో అకాల వర్షానికి తడవడంతో రైతులు రాస్తారోకో చేశారని.. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలని డిమాండ్ చేశారని హరీశ్‌రావు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల గ్రామంలో సన్న వడ్ల కొనుగోలు లేకపోవడంతో రైతులు సిరిసిల్ల-సిద్దిపేట రహదారిపై ధర్నా చేశారని చెప్పారు. వనపర్తి పట్టణంలోని చిట్యాల మార్కెట్ యార్డు వద్ద వర్షాలకు వేలాది బస్తాల వరి, మొక్కజొన్న ధాన్యం తడిసిందని.. కాంటా జాప్యం, తరలింపు ఆలస్యాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టారన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఎర్వ చింతల్‌లో తూకంలో మోసాలపై పీఏసీఎస్ నిర్వాహకులను రైతులు ఘోరావ్ చేసి తక్షణ చర్యలకు డిమాండ్ చేశారని తెలిపారు. రైతులు ఎండకు ఎండి వానకు తడిచిపోతుంటే ఎందుకు ప్రభుత్వం మొద్దు నిద్రపోతున్నదని.. ప్యాలెస్‌లో అందాల పోటీ-లపై రివ్యూలా..ఝ మిమ్మల్ని నమ్మి ఓట్లు- వేసినా రైతులకు ఏమో మోసమా మండిపడ్డారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అయినా అమలు చేశారా? అంటూ నిలదీశారు. రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలకు రాహుల్ గాంధీ సాక్ష్యమన్నారు. రాహుల్ గాంధీ వరంగల్‌లో రైతులకు ఇచ్చిన హామీలపై ఏమని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమని ముఖ్యమంత్రి అడిగితే ఢిల్లీకి వెళ్తే చెప్పులు ఎత్తుకెళ్లే వారిలా చూస్తున్నారని.. ఎవ్వడు నమ్మి అప్పు ఇవ్వట్లేదు అంటు-న్నారన్నారు. చివరికి పాకిస్తాన్‌ని నమ్మి అప్పు ఇస్తున్నారు కానీ రేవంత్ రెడ్డిని నమ్మి అప్పు ఇవ్వడం లేదన్నారు. ప్రతిపక్షం మీద బురదజల్లబోయి నువ్వు తీసుకున్న గోతిలో నువ్వేపడ్డావు అంటూ మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసినంత సులువు కాదని.. ఇప్పటి-కై-నా ముఖ్యమంత్రి పాలనపై దృష్టి సారించి, రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని.. సీఎం అసెంబ్లీలో ఉపన్యాసాలు ఇచ్చుడు కాదని.. తరుగు, తాలు పేరు మీద ఐదు నుండి పది కిలోలు తరుగు తీస్తున్నారు కాబట్టి తరుగు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు.

### గొంతులో మటన్ ముక్క ఇరుక్కుని మృతి

మహబూబాబాద్,మే13(సాక్ష్యం): గొంతులో మటన్ ముక్క ఇరుక్కొని అస్వస్థతకు గురై వృద్ధుడు మృతిచెందిన ఘటన మంగళవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తతండాలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా వర్ధన్నపేట శివారు డీసీ తండాకు చెందిన జాటోత్ లక్ష్మణ్(68) కొత్త తండాలో దుర్గా మాత పండుగ కోసం బంధువుల ఇంటికి వచ్చాడు. భోజనం చేసే క్రమంలో ఎముక ముక్క గొంతులో ఇరుక్కోవడంతో హుటాహుటిన ప్రభుత్వ దవాఖానకు తరలిస్తున్న సమయంలో మృతిచెందాడు. లక్ష్మణ్ మృతితో డీసీ తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అందగత్తెలకు చౌమహల్లా ప్యాలెస్ స్వాగతం

మొదటిపేజీ తరువాయి..

బంధించుకున్నారు. ఆ తర్వాత చార్మినార్ దగ్గర ప్రత్యేక ఫోటో షూట్‌నిర్వహించారు. లాడ్ బజార్ లోని తొమ్మిది ప్రముఖ దుకాణాల్లో ఈ సుందరీమణులు షాపింగ్ చేసారు. గాజులు, ముత్యాల హారాలు, ఇంకా అలంకరణ వస్తువులు కొనుగోలు చేయడమే కాక.. అక్కడే గాజులు తయారీ విధానాన్ని కూడా స్వయంగా వీరు పరిశీలించారు. నాలుగు గ్రూపులుగా విడిపోయి ఒక్కో గ్రూప్ రెండు షాప్ లలో షాపింగ్ చేసేలా ఏర్పాట్లు- చేశారు. అనంతరం చార్మినార్ నుంచి చౌమహల్లా ప్యాలెస్ వరకు 'హెరిటేజ్ వాక్' నిర్వహించారు. 'హెరిటేజ్ వాక్' కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ విధించారు. పహెల్గాం ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాతబస్తీ వీధులన్నీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మదీనా, చార్మినార్, శాలిబండ, పోలా జంక్షన్, ఖిల్వత్ రోడ్లను పూర్తిగా క్లోజ్ చేశారు. ఇవాళ రాత్రి 11 వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.




## రేవంత్ రెడ్డిలో అవలక్షణాలు

మొదటిపేజీ తరువాయి..

మోసం చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు వివరించండి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో నిర్వహించిన కీలక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. వాగు దాటే దాక



ఓడ మల్లన్న.. వాగు దాటినంక బోడి మల్లన్న అన్నట్టు- రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన ఉందన్నారు. వరంగల్ సభతో కాంగ్రెస్ అంతానికి ఆరంభం మొదలైంది.. కాంగ్రెస్ అరాచకాలను ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ఎదుదుర్కొం టుందని కేటీఆర్ తెలిపారు. అయితే, రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తృతంగా పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతుందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. మోసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ఎలా విస్మరించిందో ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో నెలకున్న సమస్యలను ప్రజలకు తెలిసేలా బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని కేటీ-ఆర్ వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులతో మంగళవారం కేటీఆర్ హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ కీలక ప్రసంగం చేశారు. ప్రజల్లో ఉన్న కాంగ్రెస్ వ్యతిరేకతకు అనుగుణంగా ఎక్కడికక్కడ పార్టీ కార్యక్రమాలను రూపొందించుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. హామీలు అమలుచేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు వివరించాలని చెప్పారు. రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై విస్తృత పోరాటాలు చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. రైతు భరోసా చెల్లింపులు సక్రమంగా జరగకపోవడం.. ధాన్యం కొనుగోళ్లలో చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా పార్టీ కార్యచరణ ఉండబోతుందని మాజీ మంత్రి కేటీఆర్ వివరించారు.
నిరుద్యోగులకు మాట ఇచ్చినట్టుగా నోటిఫికేషన్లు ఇవ్వడంతో పాటు ఇటీవల వెలుగుచూసిన ఉద్యోగ నియామకాల్లో అవకతవకలపై సమగ్ర వ్యూహంతో ప్రజా ఉద్యమాలను ప్రారంభిస్తామని కేటీఆర్ వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ఒక్క బీఆర్ఎస్ మాత్రమే ఎదుర్కొంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. మోసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని.. ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ఎలా విస్మరించిందో ప్రజలకు వివరిస్తామని కేటీఆర్ తెలిపారు. ప్రజలను మోసం చేస్తూ, వేధిస్తుంటే ఊరుకోమని హెచ్చరించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పోరాటాలకు పార్టీ సిద్ధంగా ఉందని చెప్పారు.

## పంజాబ్‌లో కల్తీ మద్యానికి 15మంది బలి

చండీఘడ్,మే13(సాక్ష్యం): అమృత్‌సర్‌లోని మజితా ప్రాంతంలో కల్తీ మద్యం సేవించి 15 మంది మరణించగా, మరో ఆరుగురు ఆసుపత్రి పాలయ్యారు. ఈ ఘటనలో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై అమృత్‌సర్ ఎస్‌ఎస్పీ మనీందర్ సింగ్ మాట్లాడుతూ.. మజితాలో సోమవారం రాత్రి 9.30 గంటల ప్రాంతంలో కల్తీ మద్యం సేవించి ప్రజలు చనిపోతున్నారని మాకు సమాచారం అందింది. మేము వెంటనే చర్యలు తీసుకుని నలుగురిని అరెస్టు చేశాం. ప్రధాన సరఫరాదారు ప్రభ్జీత్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నాం. విచారణ సమయంలో ప్రభ్జీత్ సింగ్.. కింగ్‌పిన్ సరఫరాదారు సహబ్ సింగ్ పేరు చెప్పాడు.

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు భారీగా నష్టం

### మెల్లగా వాస్తవాలు అంగీకరిస్తున్న పాక్
### 11మంది సైనికులు చనిపోయారన్న పాక్ ఆర్మీ

ఇస్లమాబాద్,మే13(సాక్ష్యం): పహల్గామ్ దాడి తర్వాత భారత్ తీసుకున్న చర్యల కారణంగా పాకిస్తాన్ భారీ నష్టాలను చవిచూసింది. ఆపరేషన్ సిందూర్‌లో, పాకిస్తాన్‌లో పెంచి పోషించిన అనేక మంది భయంకరమైన ఉగ్రవాదులను నాశనం




చేశారు. ఆ తర్వాత పాక్ భారత్ పై దాడి చేసింది. భారత్ జరిపిన ప్రతీకార దాడుల్లో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. పాకిస్తాన్ స్వయంగా దీనిని అంగీకరించింది. భారత సైన్యం జరిపిన దాడిలో 11 మంది పాకిస్తాన్ సైనికులు మరణించగా, 78 మంది గాయపడ్డారని పాకిస్తాన్ ఆర్మీ మీడియా విభాగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. పహల్గామ్ దాడి తర్వాత ఉగ్రవాదులను నిర్మూలిస్తామని భారత్ ప్రతిజ్ఞ చేసి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించినప్పుడు భారత్, పాకిస్తాన్ మధ్య సైనిక ఘర్షణ జరిగింది. ఈ దాడిలో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. డాన్ వార్తాపత్రిక ప్రకారం, మరణించిన పాకిస్తాన్ ఆర్మీ సైనికులలో నాయక్ అబ్దుల్ రెహ్మాన్, లాన్స్ నాయక్ దిలావర్ ఖాన్, లాన్స్ నాయక్ ఇక్రముల్లా, నాయక్ వకార్ ఖలీద్, సిపాయి ముహమ్మద్ ఆదిల్ అక్బర్, సిపాయి నిసార్ ఉన్నారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్‌లోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసింది. వైమానిక దాడిలో అనేక ఉగ్రవాద శిబిరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు, ఆపరేషన్ సింధూర్‌పై పాకిస్తాన్ ప్రభుత్వం, పాకిస్తాన రాజకీయ నేతలు తప్పుడు కథనాలను చెబుతూనే వస్తున్నారు. ఈ యుద్ధంలో పాకిస్తాన్ విజయం సాధించిందంటూ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పాడు. మరోవైపు, పాక్ వ్యాప్తంగా విక్టరీ ర్యాలీలు తీస్తున్నారు. ఈ ర్యాలీల్లో మాజీ క్రికెటర్ అఫ్రిదితో పాటు- పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ ఓ వైపు క్లియర్‌గా శాటిలైట్ చిత్రాలతో పాకిస్తాన్‌కి జరిగిన నష్టాన్ని చూపిస్తుంటే, మరోవైపు తమకు ఏం కాలేదు, భారత్ తీవ్రంగా నష్టపోయిందని ఒక ఫేక్ ప్రచారాన్ని పాకిస్తాన్ చేస్తోంది. ఇదెలా ఉంటే, తాజాగా పాకిస్తాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ మాట్లాడుతూ.. భారత్ తమ 11 వైమానిక స్థావరాలపై క్షిపణి దాడి చేసినట్లు- అంగీకరించారు. భారతదేశంతో జరిగిన ఘర్షణల్లో పాకిస్తాన్ విమానాలు దెబ్బతిన్నట్లు- చెప్పాడు. పాకిస్తాన్ జెట్‌ని భారత్ కూల్చినట్లు స్పష్టమైన ఆధారాలతో వెల్లడించింది. అయితే, ఇషాక్ దార్ మాత్రం తమ జెట్ స్వల్పంగా దెబ్బతిన్నట్లు- అంగీకరించారు. భారత పైలట్ ఎవరూ కూడా పాకిస్తాన్ వద్ద లేరని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని చాలా కీలమైన ఎయిర్ బేస్‌లపై భారత్ తీవ్రంగా విరుచుకుపడింది. శనివారం తెల్లవారుజామున రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌తో సహా సర్గోదా, రఫికీ, జకోబాబాద్, స్కర్దు వంటి ఎయిర్ బేస్‌లపై విరుకుపడింది. మొత్తంగా భారత్ పాక్‌కి చెందిన 11 వైమానిక స్థావరాలను దెబ్బతీసింది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైన తర్వాత 35-40 మంది పాకిస్తాన్ సైనిక సిబ్బంది మరణించినట్లు- భారత డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

## ఆనాడే పివోకెను ఎందుకు స్వాధీనం చేసుకోలే

గువాహటి,మే13(సాక్ష్యం): 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో ఘన విజయం సాధించినా.. పాక్ ఆక్రమిత కశ్మీర్ పీవోకేను ఎందుకు స్వాధీన పర్చుకోలేఓ కాంగ్రెస్ చెప్పాలని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మఅన్నారు. పాక్‌తో కాల్పుల విరమణ అంశంపై ప్రధాని మోదీని ప్రశ్నించే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని హిమంత బిశ్వ శర్మఅన్నారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో ఘన విజయం సాధించినా.. పాక్ ఆక్రమిత కశ్మీర్ పీవోకేను తిరిగి వశపరచుకునేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వెనకాడిందని ప్రశ్నించారు. 'చికెన్ నెక్ ఆఫ్ ఇండియా'గా పిలిచే సిలిగుడి కారిడార్‌ను కనీసం 100 మైళ్ల మేర అయినా ఎందుకు విస్తరించలేకపోయారని ప్రశ్నించారు. గువాహటిలో నిర్వహించిన మీడియా సమావేశంలో హిమంత బిశ్వ శర్మ మాట్లాడారు. ఒకవేళ ఇందిరాగాంధీ బతికి ఉంటే ఇవే ప్రశ్నలు ఆమెనే అడిగేవాడినని అన్నారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో భారత సైన్యం అఖండ విజయం సాధించింది. పీవోకేను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి గానీ, ఈశాన్య రాష్ట్రాలను మిగతా భారతదేశానికి కలిపే 'చికెన్ నెక్'ను విస్తరించేందుకుగానీ, అదే సరైన సమయం. ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ అప్పట్లో ఆ పని ఎందుకు చేయలేదన్నారు. వివిధ దేశాల సరిహద్దులకు దగ్గరగా ఉండే ఈ వ్యూహాత్మక ప్రాంతాలను అప్పుడే భారత్ అధీనంలోకి తీసుకోవాల్సిందని బిశ్వశర్మ అన్నారు. తాజాగా పాకిస్థాన్‌తో కాల్పుల విరమణపై ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పేందుకు, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద నెట్‌వర్క్‌ను పూర్తిగా నాశనం చేసేందుకే ' ఆపరేషన్ సిందూర్' చేపట్టినట్లు- చెప్పారు. ఆ లక్ష్యం పూర్తయిందని, అందుకే పాక్‌తో కాల్పుల విరమణకు భారత్ అంగీకరించిందని తెలిపారు. ఉగ్రవాదులకు వత్తాసు పలికిన పాక్ సైన్యానికి కూడా భారత్ ఆర్మీ తగిన రీతిలో బదులిచ్చిందని పేర్కొన్నారు. భారత్ శక్తి ముందు నిలవలేమని భావించిన పాక్ కాళ్ల బేరానికి వచ్చిందని ఎద్దేవా చేశారు.


Bank of India
Relationship beyond banking

సరూర్‌నగర్ బ్రాంచ్
10-ఎ, హుడా కాంప్లెక్స్, సరూర్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500035, టెలి: 040-2403791/24047231

Ref No : SRNR/NOTICE/2025-26/6051-344 తేది: 07.05.2025
Annexure`I'

చీఫ్ మేనేజర్
బ్యాంక్ ఆఫ్ ఇండియా సరూర్ నగర్ బ్రాంచ్ నుండి
టు, **శ్రీ శ్యామ్ కుమార్ దేకొండ** S/o. D రాంచందర్, H. నెం.14-138/1/A, రాజా శ్రీనివాస నగర్ మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ - 500047, మొ: 7416285938

**భారత ఒప్పంద చట్టం కింద హైపోథెకేటీ హక్కులను వినియోగించుకుంటూ సెక్యూర్డ్ క్రెడిటార్ నోటీసు**

1. 17.03.2025 నాటి మా మునుపటి నోటీసును మేము ప్రస్తావించమని అభ్యర్థిస్తున్నాము. మీరు చేసిన అభ్యర్థన మేరకు, బ్యాంక్ స్టార్ వెహికల్ లోన్ కింద మీకు మొత్తం రూ.11,80,000/- మొత్తానికి క్రెడిట్ సౌకర్యాలను మంజూరు చేసింది. నోటీసు తేదీ నాటికి మేము మంజూరు చేసిన క్రెడిట్ సౌకర్యాల వివరాలను మరియు వాటి బకాయిల మొత్తాన్ని క్రింద ఇస్తున్నాము :-

| క్ర.సం. | ఫెసిలిటి రకం | మంజూరు చేయబడిన పరిమితి | చెల్లించాల్సిన బకాయిలు |
|---|---|---|---|
| 1 | Star Vehicle Loan (864260510000344) | Rs.11,80,000/- | రూ.11,33,037 + int w.e.f. 10.01.2025 |

2. బ్యాంక్ మంజూరు చేసిన పైన పేర్కొన్న క్రెడిట్ సౌకర్యాలు ఈ క్రింది ఆస్తులు/సెక్యూరిటీల ద్వారా సురక్షితం చేయబడ్డాయి (బ్యాంకుకు వసూలు చేయబడిన ఆస్తులు/ఆస్తుల ప్రత్యేకతలు) :- రిజిస్ట్రీ నంబర్ TG 08 D 1874 కలిగిన స్కోడా స్లావియా స్టైల్ 1.5 TSI AT వాహనం యొక్క హైపోథెకేషన్ ఇంజిన్ నంబర్ DUMA38021 & ఛాసిస్ నంబర్ MEXBRDPB1PG006444,
3. మీరు బ్యాంకుకు మీ బకాయిలను తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆదేశాలు/మార్గదర్శకాలకు అనుగుణంగా 08.02.2025 నుండి అమలులోకి వచ్చేలా మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించాము.
4. పైన పేర్కొన్న కారణాల దృష్ట్యా, 10.01.2025 నుండి 9.10% వార్షిక వడ్డీతో రూ.12,78,833.13 (07.05.2025 వరకు ఒప్పంద బకాయిలు) బ్యాంకుకు చెల్లించడం ద్వారా మీ లయబిలిటీలను పూర్తిగా తీర్చుకోవాలని మేము మిమ్మల్ని కోరుతున్నాము. ఈ నోటీసు తేదీ నుండి 15 (పదిహేను) రోజుల వ్యవధిలో నెలవారీ ఖర్చులు, పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి, ఖర్చులు మరియు పరిణామాలకు సంబంధించి మేము పూర్తిగా మీ రిస్క్‌లతో, ఇండియన్ కాంట్రాక్ట్ చట్టం ప్రకారం బ్యాంకుకు ఉన్న అధికారాలను ఉపయోగిస్తాము. దయచేసి గమనించండి, ఖర్చులు మరియు పరిణామాలకు సంబంధించి మేము పూర్తిగా మీ రిస్క్‌లతో, హైపోథెకేషన్ కమ్ లోన్ ఒప్పందం మరియు మీరు అమలు చేసిన ఇతర ఒప్పందాలు/పత్రాల ప్రకారం బ్యాంకుకు ఉన్న అన్ని అధికారాలను స్వాధీనం చేసుకుని విక్రయించడం ద్వారా ఉపయోగిస్తాము.
5. పైన పేర్కొన్న అధికారాలను వినియోగించడం ద్వారా సేకరించిన మొత్తాలు, మొదటగా మా ద్వారా అయ్యే అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులను మరియు/లేదా వాటికి సంబంధించిన ఏవైనా ఖర్చులను చెల్లించడానికి వర్తింపజేయబడతాయి మరియు రెండవది పైన పేర్కొన్న విధంగా బ్యాంకు బకాయిలను ఈ నోటీసు తేదీ నుండి వాస్తవంగా వసూలు చేయబడిన తేదీ వరకు ఒప్పంద వడ్డీతో పాటుగా చెల్లించడానికి వర్తింపజేయబడతాయి మరియు బ్యాంకు యొక్క మొత్తం బకాయిలు పూర్తిగా వసూలు చేయబడిన తర్వాత మిగిలిన డబ్బు ఏదైనా ఉంటే, మీకు చెల్లించబడుతుంది.
6. సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి పేర్కొన్న అధికారాలను వినియోగించడంలో సేకరించిన ఆదాయంతో పేర్కొన్న బకాయిలు పూర్తిగా వసూలు కాకపోతే, మీ నుండి చెల్లించాల్సిన మిగిలిన మొత్తాన్ని మరియు దానికి సంబంధించిన అన్ని ఖర్చులను తిరిగి పొందడానికి రుణాల రికవరీ ట్రిబ్యునల్/కోర్టుల ముందు మీపై కేసు పెట్టే హక్కు మాకు ఉంది.
7. బ్యాంకుకు అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారానికి భంగం కలిగించకుండా ఈ నోటీసు మీకు పంపబడిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

సం/- అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ ఇండియా



Can Fin Homes Ltd
(Sponsor: CANARA BANK)
HOME LOANS • DEPOSITS
Translating Dreams into Reality

CAN FIN HOMES LTD
బ్రాంచి కార్యాలయం: #5-122, అనుటెక్స్ ఎదురుగా, కెనరా నగర్, బోడుప్పల్ మెయిన్ రోడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా-500092
మొబైల్: 7625079230, E-Mail:ghatkesar@canfinhomes.com

**డిమాండ్ నోటీస్**

"ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(నం. 54 ఆఫ్ 2002)" సెక్షన్ 13(2) క్రింద

టు,
1. **శ్రీమతి లుక్కా ధనలక్ష్మి (రుణగ్రహీత) W/o. దివంగత లుక్కా కాళీ ప్రసాద్,** ఫ్లాట్ నం: 310, LIG-3, చిత్రపురి కాలనీ, ల్యాంకో హిల్స్, మణికొండ జాగీర్, షేక్‌పేట్, పుప్పాలగూడ రంగా రెడ్డి, తెలంగాణ-500089.
2. **లుక్కా వెంకట సాయి అఖిల్ (సహ-రుణగ్రహీత) S/o. దివంగత లుక్కా కాళీ ప్రసాద్,** ఫ్లాట్ నం: 310, LIG-3, చిత్రపురి కాలనీ, ల్యాంకో హిల్స్, మణికొండ జాగీర్, షేక్‌పేట్, పుప్పాల్‌గూడ రంగా రెడ్డి, తెలంగాణ-500089.
3. **L V S అభిషేక్ (సహ-రుణగ్రహీత) S/o. లేట్ లుక్కా కాళీ ప్రసాద్,** ఫ్లాట్ నెం: 310, LIG -3, చిత్రపురి కాలనీ, ల్యాంకో హిల్స్, మణికొండ జాగీర్, షేక్‌పేట్, పుప్పాలగూడ, రంగారెడ్డి, తెలంగాణ-500089.

మీలో నంబర్ 1 & 2 & 3 మీలోని నంబర్ 1 కి చెందిన కింది ఆస్తిని తనఖా భద్రతతో మా బ్రాంచ్ నుండి గృహ రుణం పొందారు. 05.05.2025 నాటికి మీ నుండి **రూ. 14,33,326/- (రూపాయలు పద్నాలుగు లక్షల ముప్పై మూడు వేల మూడు వందల ఇరవై ఆరు)** మొత్తం కాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు చెల్లించాల్సి ఉంది. ఒప్పంద రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీతో సహా.

**తనఖా పెట్టిన ఆస్తి వివరాలు**

తెలంగాణ, గండిపేట మండలం, రంగారెడ్డి జిల్లా, మణికొండ జాగీర్ గ్రామం & మునిసిపాలిటీ వద్ద ఉన్న సర్వే నెం. 246/1లో ఫ్లాట్ నెం: 310, 3వ అంతస్తు, డి.నెం: 8-1/L-310, PTIN. 1261101244, LIG బ్లాక్ 3, సూపర్ బిల్ట్ అప్ వైశాల్యం 465.0 చదరపు అడుగులతో పాటు 20.59 చదరపు గజాల లేదా 17.22 చదరపు మీటర్లకు సమానమైన భూమిలో అనుపాత వాటా (మొత్తం విస్తీర్ణంలో 67-16 Gts) సరిహద్దులు: **ఉత్తరం:** ఫ్లాట్ నెం: 309, **దక్షిణం:** లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** కారిడార్.

SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13 (2) కింద మీలో నంబర్ 1 & 2 & 3 కి రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు పంపబడింది, కానీ అది అందించబడకుండానే తిరిగి ఇవ్వబడింది. అందువల్ల, కింద సంతకం చేసిన వ్యక్తి ఈ నోటీసులను ఆ చట్టం ప్రకారం పేర్కొన్న రుణగ్రహీతల చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో అతికించారు. అందువల్ల ఈ పేపర్ ప్రచురణ. మీరు మంజూరు నిబంధనలను ఇక్కడ పాటించడంలో విఫలమైనందున, ఖాతాను NHB మార్గదర్శకాల ప్రకారం 01.05.2025న నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు 06.05.2025 నుండి ఒప్పంద వడ్డీ రేటుతో పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా మిమ్మల్ని కోరుతున్నాము, లేకుంటే కింద సంతకం చేసిన వ్యక్తి పైన పేర్కొన్న సెక్యూరిటీలను అమలు చేయడానికి SARFAESI చట్టం కింద చర్య తీసుకోవలసి ఉంటుంది. ఇంకా, సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి వారికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీతలు / హామీదారులు శ్రద్ధ వహించాలని కోరుతున్నాము.

తేది: 05.05.2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్, ఘట్‌కేసర్ కెన్ ఫిన్ హోమ్స్ లి.



HDFC
We understand your world

**రిజిస్టర్డ్ ఆఫీస్: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబయి-400013**
**డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పెషల్ ఆపరేషన్స్, మొదటి అంతస్తు, అనెక్స్ బిల్డింగ్, రాష్ట్రోత్థాన భవన్, మున్సిపల్ నెం. 03/01, వార్డ్ నెం. 77, నృపతుంగ రోడ్, బెంగళూరు- 560001, కర్ణాటక**

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))**

ఇందుమూలముగా తెలియజేయడమేనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనిచూ **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్,** ఆఫీస్/రీజనల్ ఆఫీస్: 1వ అంతస్తు, అనెక్స్ భవనం, రాష్ట్రోత్థాన భవన్, మున్సిపల్ నెం. 03/01, వార్డ్ నెం.77, నృపతుంగ రోడ్, బెంగళూరు- 560 001, కర్ణాటక వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు శీర్షికచేయబడిన చట్టములోని సెక్షన్ 13(2) క్రింద **తేది: 25.04.2024తో జారీ చేసిన డిమాండ్ నోటీసు** ప్రకారము **రుణగ్రహీత: మెస్సర్స్ మహార పుష్య అగ్రి ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (పూర్వపు పుష్య ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్), కోషల్ నివాస్ నెం. 55/ఇ, 15వ మెయిన్ రోడ్డు, విజయనగర్, బెంగుళూరు, కర్ణాటక, ఇండియా, 560040 (రుణగ్రహీత/ తనఖాదారు), 2. శ్రీ రాకేష్ కుమార్ అగర్వాల్, నెం. 55/ఇ, 15వ మెయిన్ రోడ్డు, విజయనగర్, బెంగుళూరు -560040 (డైరెక్టర్/హామీదారు), 3. శ్రీమతి ఇందు అగర్వాల్, 55/ఇ, 15వ మెయిన్ రోడ్డు, విజయనగర్, బెంగుళూరు -560040 (డైరెక్టర్/హామీదారు), 4. శ్రీ అశోక్ కుమార్ గుప్త, 16/6, బిన్ని క్రెస్టన్ టౌన్, బెన్సన్ టౌన్, బెంగుళూరు-560046 (హామీదారు), 5. శ్రీ సంజీవ్ కుమార్ గుప్తా, 16/6, బిన్ని క్రెస్టన్ టౌన్, బెన్సన్ టౌన్, బెంగుళూరు 560046 (హామీదారు)** వారిని నోటీసులో తెలిపిన రుణబకాయి మొత్తం **తేది: 17.04.2024** నాటికి **రూ. 42,53,10,841/- (రూపాయలు నలభై రెండు కోట్ల యాభై మూడు లక్షల పది వేల ఎనిమిది వందల నలభై ఒక్కటి మాత్రమే)లను** ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు దానిపై వడ్డీతో సహా మరియు రుణగ్రహీతలు / తనఖాదారు(లు)/హామీదారు(లు) లకు ఉద్దేశించిన ఆ డిమాండ్ నోటీసు డెలివరీ కాకుండా తిరిగి వచ్చినందున, మేము ఆ డిమాండ్ నోటీసును **10-05-2024న "బిజినెస్ స్టాండర్డ్" మరియు "ఉదయకళ"లో** సెక్షన్ 13(2) ప్రకారం పేపర్‌లో ప్రచురించడమైనది.
సదరు రుణగ్రహీత, హామీదారు(లు) & తనఖాదారు(లు) బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి** క్రింద తెలిపిన **తేది: 09.05.2025న** స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత, హామీదారు(లు) మరియు తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
**క్రింద తెలియజేయబడిన ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు, ఒకవేళ జరిపినట్లయితే పైన పేర్కొన్న మొత్తాన్ని వడ్డీతో సహా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యముగా పైన తెలియజేయబడిన రుణగ్రహీత, హామీదారు(లు) & తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.**
**సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీత/హామీదారు(లు)/ తనఖాదారు(లు)లను కోరడమైనది.**

**స్థిరాస్తి వివరణ: (1)** రంగారెడ్డి జిల్లా, కొందుర్గు మం॥, చిన్న ఎలికిచెర్ల గ్రా॥ వద్ద సర్వే నెంలు. 8/ఎ2 (ఎ. 0-35 గుంటలు), 8/ఇ (ఎ. 0-35 గుంటలు), 9/ఎఎ (ఎ. 0-35 గుంటలు), 9/ఎ1 (ఎ. 0-34 గుంటలు), మొత్తం కలిపి ఎ. 03-19 గుంటల విస్తీర్ణములోని భూమి యావదాస్తి. సరిహద్దులు:ఉత్తరం: 40'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: సర్వే నెం. 7లోని భూమి, తూర్పు: పుష్య ఫుడ్స్, పడమర: సర్వే నెం. 8/పి & 9/పి యొక్క భాగము. **(2)** రంగారెడ్డి జిల్లా, కొందుర్గు మం॥, చిన్న ఎలికిచెర్ల గ్రా॥ వద్ద సర్వే నెంలు. 10లో ఎ. 03-04 గుంటలు, సర్వే నెం. 10/ఎఎలో ఎ. 05-00 గుంటలు, సర్వే నెం. 10/ఇలో ఎ. 00-04 గుంటలు, సర్వే నెం. 10/ఎఎలో ఎ. 02-20 గుంటలు, సర్వే నెం. 5/ఇలో ఎ. 00-33 గుంటలు, మొత్తం కలిపి ఎ. 11-21 గుంటల విస్తీర్ణములోని భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పరిగి రోడ్డు నుండి చిన్న ఎలికిచెర్ల రోడ్డు, పడమర: సర్వే నెం. 9లోని నయీం అహ్మద్ యొక్క భూమి, ఉత్తరం:సర్వే నెం. 10లోని మిగిలిన భూమి, దక్షిణం: పొరుగువారి భూమి. మహారా పుష్య అగ్రి ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, (పూర్వపు పుష్య ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్) ద్వారా తనఖా పెట్టబడింది.

ప్రదేశం: బెంగుళూరు సం/- అధీకృత అధికారి
తేది: 09.05.2025 హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

## టివైజెఎఫ్ జహీరాబాద్ నూతన అధ్యక్షుడుగా చెలిమేడ అనిల్ కుమార్

హైదరాబాద్(సాక్ష్యం):
జర్నలిస్టు వృత్తి బాధ్యత గల వృత్తి అని, ప్రజలకు సరైన సమాచారం అందించాల్సిన బాధ్యత వారిపై ఉంటుందని రాష్ట్ర టి . వై.జె.ఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ తనుగులు జితేందర్ రావు అన్నారు. హైదరాబాద్ లోని రాష్ట్ర టీ .వై .జె.ఎఫ్ ఆఫీసులో నిర్వహించిన ముఖ్య సమావేశంలో డాక్టర్



జితేందర్ రావు అధ్యక్షతన జహిరాబాద్ తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన (టి.వై.జె.ఎఫ్) అధ్యక్షుడు కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన చెలిమేడ అనిల్ కుమార్ ను, టి.వై.జె.ఎఫ్. ఉపాధ్యక్షుడిగా ఝరాసంగం మండలం కమల్ పల్లి గ్రామానికి చెందిన నాగేష్ , నూ రాష్ట్ర టి.వై.జె.ఎఫ్.అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు నియమిస్తున్నట్లు తెలపడం జరిగింది. త్వరలోనే జహీరాబాద్ టీ.వై.జె.ఎఫ్. మిగతా శాఖలను అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు కలిసి నియమించుకోవాలని రాష్ట్ర టి. వై .జె .ఎఫ్.అధ్యక్షుడు కోరడం జరిగింది. చెలిమేడ అనిల్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జహీరాబాద్ నియోజకవర్గ టీ.వై.జె.ఎఫ్. అధ్యక్షుడిగా నాకు ఇంత పెద్ద బాధ్యత చెప్పినందుకు రాష్ట్ర టీ.వై.జె.ఎఫ్.అధ్యక్షులకు డాక్టర్ తనుగుల జితేందర్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వేసవి కాల శిబిరాన్ని పరిశీలించిన జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ ఘని

వనపర్తి ప్రతినిది సాక్ష్యం మే 13:
వనపర్తి జిల్లా కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ హరిజనవాడ పాఠశాలలో కొనసాగుతున్న వేసవి శిబిరాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎండీ అబ్దుల్





గాని మంగళవారం సందర్శించారు.ఈ శిబిరం మే5 నుండి 19 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ఫ్లవర్ బొకేలు, కుట్టు పని ఇతర వస్తువులను చూసి అయన విద్యార్థులను అభినందించారు. అంతేగాక వేసవి క్యాంపులో నిర్వహించే ఇతర కార్యక్రమాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .హరిజనవాడ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సమ్మర్ క్యాంపు కార్యక్రమాన్ని 05-05-2025 నుండి 19-05-2025 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సమ్మర్ క్యాంపులో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు వాకిట రవికుమార్ ,రంగన్న , క్రాఫ్ట్ విజయలక్ష్మి, తులసి , షబానా, బేసిక్, రాఘవేందర్ , విద్యార్థులు పాల్గొన్నారు.
శిక్షణలో పావని తొమ్మిదవ తరగతి విద్యార్థిని తయారుచేసిన చేసిన రంగు కాగితపు బొకేను పావని తండ్రి భగవంతుని డిఈఓ అందించారు.

## 15న ఉద్యోగ మేళా

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం 13:
ఈనెల 15న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి మైత్రి ప్రియ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు 8 ప్రైవేటు రంగ సంస్థలలో 600 ఉద్యోగ ఖాళీల భర్తీ కోసం ఈ జాబ్ మేళా నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రైవేట్ రంగ సంస్థలలో ఉద్యోగం చేయుటకు ఆసక్తి ఉన్నా యువతి యువకులు %నూాజ%, ఇంటర్,%×ు×%, డిగ్రీ, ఫార్మసీలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు సర్టిఫికెట్లతో హజారేకు కావాలని తెలిపారు.18 నుండి 30 సంవత్సరాల గల నిరుద్యోగ అభ్యర్థులు విద్యా అర్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్ బయోడేటా తో మేళాలో పాల్గొనాలని తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు రూ 10,000/- నుండి రూ.20,000/- వరకు జీతం చెల్లించబడుతుందని వివరించారు. ఇతర వివరాల కోసం కార్యాలయ సిబ్బందిని ఈ క్రింది ఫోన్ నంబర్లను 9948568830, 9441120364 సంప్రదించాలని కోరారు.

## రహదారుల అభివృద్ధికి భూమి పూజ చేసిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో ఆత్మకూరు గ్రామం నుండి సింగూరు ప్రాజెక్ట్ వరకు ఎం.ఆర్ ఆర్ నిధులతో 525.70 లక్షలు తో 7.51 కిలోమీటర్స్ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్య మంత్రులు దామోదర్ రాజనర్సింహ టీజీఐఐసీ చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజిరెడ్డి,భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్ కాంగ్రెస్ నాయకులు పిల్లోడు విశ్వనాథం చిరంజీవి బిట్ల ప్రేమ్ కుమార్ చారి మొగ్గం పటేల్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు


# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్ నగర్, ప్రతినిధి సాక్ష్యం మే 13:
ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ వేగవంతం చేయాలని సంబంధిత



అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరం నుండి ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకంపై ఎం.ఎస్. ఓ లు, ఎం.పి.డి.ఓ.లు, మున్సిపల్ కమిషనర్లతో ఏర్పాటు చేసిన వెబెక్స్ సమావేశం లో మాట్లాడుతూ మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ అయినవి ఎన్ని బేస్మెంట్ లెవెల్ నిర్మాణం పూర్తి చేశారు,ఎన్ని నిర్మాణం లో ఉన్నవి స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలను అడిగి తెలుసుకున్నారు. అప్లికేషన్ లెవెల్ లో ఉన్నవి క్షణంగా పరిశీలించాలని, రేషన్ కార్డులు లేనివి, ఒక కుటుంబానికి ఒకటికంటే ఎక్కువ శాంక్షన్ అయిన వాటిని పరిశీలించి తీసివేయాలని, రెండవ విడత అప్లికేషన్లను జిల్లా ఇన్చార్జి మంత్రి అప్రూవ్ చేసిన వాటిని ప్రొసీడింగ్స్ ఇచ్చి శాంక్షన్ చేస్తామని. వర్షాకాలం రాకముందే ఇంటి నిర్మాణం చేపట్టేలా చూడాలని. గ్రౌండింగ్ త్వరగా పూర్తిచేయాలని అన్నారు. శుక్రవారం వరకు రెడ్ ఫ్లాగ్ ఉన్న అప్లికేషన్లను శుక్రవారంలోపు మళ్ళీ పరిశీలించి అప్రూవల్ కోసం పంపించాలని. ఇందిరమ్మ ఇల్లు కట్టుకొనుటకు డబ్బు సమస్యలు ఉంటే అలాంటి వారికి ఐకెపి లేదా శ్రీనిధి ద్వారా లోన్స్ వచ్చేలా చేయాలని. ఒకవేళ అర్హులైన వారు ఇల్లు కట్టుకునేందుకు నిరాకరిస్తే వారి నుండి లెటర్ ను



రాయించి తీసుకుని రద్దు చేయాలని. మెటీరియల్ చార్జెస్, మేస్త్రి కి ఇవ్వవలసిన డబ్బులను కూడా పరిశీలించాలని, ఇసుక పంపిణీ గురించి సంబంధిత తహసీల్దారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం కింద వచ్చిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి అసలైన లబ్ధిదారులు ఎవరనేది సిగ్రిగేట్ చేసి గుర్తించాలని, అప్లికేషన్ సరిగా ఉంటే సిబిల్ స్కోరు వివరాలను పరిశీలించేందుకు బ్యాంక్ మేనేజర్లకు ఎన్ని అప్లికేషన్లను పంపించారని అడిగి తెలుసుకున్నారు. సిబిల్ స్కోరు కోసం పంపించిన వాటిని బ్యాంకర్లతో ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకోవాలని. అసలైన లబ్ధిదారులు ఎంపిక చేసేందుకు ప్రజా ప్రతినిధులకు అప్లికేషన్ల వివరాలను వారితో కలిసి వెరిఫై చేయాలనీ. లబ్ధిదారుల కు లోన్ శాంక్షన్ కొరకు నాన్ ఆపరేటివ్ బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయించాలని. యాభై వేల యూనిట్ కోసం కొన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించి, గ్రౌండింగ్ చేసి అప్రూవల్ కోసం పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి, డి ఆర్ డి ఓ నరసింహులు, హౌసింగ్ పిడి భాస్కర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి శంకరా చారి, జిల్లా యువజన,క్రీడల అధికారి శ్రీనివాస్, మండల స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పేదల ప్రభుత్వం
### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 13 (సాక్ష్యం న్యూస్):
ఈనెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని లక్ష్మీనరసింహపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.
ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన





రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు.గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు.
ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు.ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు.
ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు. ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం, ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో సగభాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించింది, పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు.
200 యూనిట్ల లోపు వాడుకునేవారికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాం అందుకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో 80 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి తరఫున 12,500 కోట్ల రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను మేము రాగానే ఆరు నెలల్లో పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పడ్డాం అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, వైరా శాసనసభ్యులు రామ్ దాస్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక, అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి, సూపర్డెంట్ ఇంజనీర్ నరేష్, మూల మధుకర్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి నియోజకవర్గంలోని నేరేడ్మెట్ డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే

మల్కాజిగిరి, మే 13 (సాక్ష్యం న్యూస్)
మధుర నగర్ లోని అన్ని వీధులలో అధికారులు స్థానికులతో కలిసి పర్యటించి డ్రైనేజ్ , పారిశుద్ధ నిర్వహణ విద్యుత్ లో వోల్టేజ్ సమస్య, విద్యుత్ దీపాలు, వీధి నెంబరు ఒకటి లో చెట్ల కొమ్మలు కొట్టివేయాలని , ఓపెన్ నాలాలో మురికి వ్యర్థాలు తొలగించాలని, డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరించాలని, స్పీడ్ బ్రేకర్లు, సిసి కెమెరాలు వేయించాలని , మధుర నగర్ వెల్ఫేర్ సొసైటీ లో కమ్యూనిటీ హాల్లో పార్కు అభివృద్ధి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, చిల్డ్రన్స్ ప్లే ఏరియా లో పరికరాలు పెట్టించాలని, యోగ డెక్ ఏర్పాటు చేయాలని, మధుర నగర్ వీధి నెంబరు ఒకటి రెండు మూడు నాలుగులలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పక్కకు జరిపి ఎత్తు పెంచాలని,
ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకురాగా సంబంధిత అధికారులకు తెలియజేసి అభివృద్ధికి సహకరిస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్, ఇంజనీరింగ్ డీ.ఇ. మహేష్ ఏ.ఇ. సృజన, జలమండలి మేనేజర్ డీజీఎం రాజు ఏ.ఇ. నవీన్, ఎలక్ట్రికల్ ఏ.ఇ. లక్ష్మి, స్ట్రీట్ లైట్స్ ఏఈ వెంకటేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, మల్కాజ్గిరి సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ జె ఎ సి వెంకన్న, జీకే హనుమంతరావు, శివ కుమార్, మధుసూదన్ రెడ్డి, శ్రీను, శంకర్, జే కే సాయి గౌడ్, సుమన్ గౌడ్, సుధీర్, రాజు, అవినాష్, నవీన్, వినీత్, సందీప్, శోభ, మధుర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రవీంద్ర, దేవరాజ్, సూర్యనారాయణ, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, మనో, జ్ వినీత్, నాగభూషణం, కిరీట్ రెడ్డి, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు డెస్క్ వెరిఫికేషన్ వేగంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 13 మే: లబ్ధిదారుల డెస్క్ వెరిఫికేషన్ , ఇందిరమ్మ ఇండ్ల మంజూరి , గ్రామాలలో తాగునీటి ఎద్దడి పై నివారణ ప్రక్రియ మీద, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, ఎంపీడీవోలతో కలిసి జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం సంబంధించి బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్,ఎస్సి కార్పొరేషన్ ఈ డి అధికారులతో డెస్క్ వెరిఫికేషన్ వివరాలని అడిగి తెలుసుకున్నారు యూనిట్ ల వారీగా ఉన్న లక్ష్యం కి సంబందించి వచ్చిన దరఖాస్తు లలో...ఎంత మందివి డెస్క్ వెరిఫికేషన్ చెక్ చేసారు... ఇంకా ఎంత మందివి చేయాలి.. డెస్క్ వెరిఫికేషన్ పూర్తి అయిన దరఖాస్తు లలో ఎంత మందిని అర్హులుగా గుర్తించ్చారో వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు ఇందిరమ్మ ఇండ్లను త్వరలో అర్హత గల లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని గ్రౌండింగ్ విషయంలో చర్యలు చేపట్టాలన్నారు జిల్లాలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకోవాలని త్రాగునీటిపై క్షేత్రస్థాయిలో సమస్యలు ఉత్పన్నమైన పక్షంలో నివృత్తికి చేస్తూ గ్రామాలలో ప్రజలకు త్రాగునీరు సమృద్ధిగా అందజేయాలని సూచించారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం గా పూర్తి చేసి...అర్హులకి సంక్షేమ ఫలాలను అందించాలన్నారు.

## మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తొర్రూర్ డీప్యూటీ డి ఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 13( సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తొర్రూర్ డివిజన్ డీప్యూటీ డి .ఎం. హెచ్.ఓ. డాక్టర్ సుధీర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ సుధీర్ రెడ్డి దవాఖాన లో ఉన్న రికార్డు లు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు, మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రభుత్వం దవాఖాన లో మొదటి మూడు నెలలో నమోదు అయ్యో విదంగా, ప్రభుత్వ దవాఖాన ప్రసవాలు జరిగే చూడాలని, ప్రతి





బుధవారం మరియు శనివారం ల లో జరిగే పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్ప కుండా ఇచ్చి ప్రతిది ఆన్లైన్ అయ్యేల చూడాలన్నారు. అదేవిదంగా టీబి జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు. ఆసంక్రమిక వ్యాధులైన బిపి, షుగర్, ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు, తెలంగాణ డైగ్నోస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు.అదేవిదంగా ప్రతి మంగళవారం, శుక్రవారం నాడు డ్రై డే పాటించాలన్నారు. ఈ కార్యక్రమం లోవైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, డీప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనకర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ,సూపెర్వైసోర్ ఆచార్యులు,సుదర్శన్, లక్ష్మి,మాధవి,అనిత, నర్సింగ్ ఆఫీసర్స్ పద్మ, స్వర్ణ, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ మట్లాడుతూ పట్టాలు దాటే యత్నం

### రైలు ఢీకొనడంతో ఇద్దరు యువకుల దుర్మరణం

చెన్నై,మే13 : సెల్‌ఫోన్ ,ఏతిలో ఉంటే పరిసరాలను గమనించలేనంతగా మైమరిచిపోతున్నారు. ఈ క్రమంలోనే ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా సెల్ ఫోన్.. ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు తీసింది. ఫోన్ మాట్లాడుతూ పట్టాలు దాటుతున్న ఆ ఇద్దరూ రైలు ఢీకొని మృతి చెందారు. చెన్నైలోని స్థానిక సెయింట్ థామస్ మౌంట్‌లో ఈ ఘటన జరిగింది. పెరంబలూరుకు చెందిన మహమ్మద్ నఫూల్ (20), సబీర్ అహ్మద్ (20)లు థామస్ మౌంట్ సమీపంలోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతున్నారు. థామస్ మౌంట్ రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం ఇద్దరు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ పట్టాలు దాటు-తున్నారు. అదే సమయంలో ఎగ్మూరు నుంచి తాంబరం వైపు వెళ్తున్న సబర్బన్ రైలు దూసుకొచ్చింది. రైలు డ్రైవర్ ఎన్నిసార్లు హారన్ మోగించినా.. స్థానికులు కేకలు వేస్తున్నా యువకులు పట్టించుకోలేదు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ పట్టాలపైకి వచ్చేశారు. ఇద్దరినీ రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. యువకుల మృతదేహాలను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మహమ్మద్ నఫూల్, సబీర్ అహ్మద్ కలిసి ఆడంబాక్కంలోని ఒక హాస్టల్‌లో ఉన్నారు. ఇద్దరిలో ఒకరు కంప్యూటర్ సైన్స్. మరొకరు ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నారు. ఆదివారం సాయంత్రం వారిద్దరూ సెయింట్ థామస్ మౌంట్ రైల్వే స్టేషన్ సమీపంలోని మైదానంలో క్రికెట్ ఆడటానికి వెళ్లారు. రాత్రి ఇద్దరు హాస్టల్‌కు తిరిగి రైల్వే ట్రాక్‌పై నడుచుకుంటూ వెళుతుండగా.. ఈ ఘటన జరిగింది.

# తూకంలో పారదర్శకత పాటించాలి

- రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు
- రబీలో జిల్లాలో 400 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- జిల్లాలో 03 లక్షల 50 మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలుకు అంచనా
- ఇప్పటివరకు 1 లక్ష 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- కొనుగోలు చేసిన ధాన్యానికి 36192 మంది రైతులకు గాను 181 కోట్ల రూపాయలు రైతుల ఎకౌంట్లో సకాలంలో డబ్బులు జమ
- కొనుగోలు కేంద్రాలలో కావాల్సిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి

మెదక్ జిల్లా ప్రతినిధి, సాక్ష్యం న్యూస్, 13 మే: వరి ధాన్యం కొనుగోలు తూకం విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో



భాగంగా చిన్న శంకరంపేట్ మండలం గవ్వల పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం మరియు వాయుపుత్ర రైస్ మిల్లు సంబంధించిన గోదాం ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు వారు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని తీసుకువస్తారని పరిశుభ్రమైన ధాన్యానికి కొనుగోలు తీసుకువచ్చి మద్దతు ధర వచ్చే విధంగా రైతులకు అవగాహన చేయాలన్నారు. తూకం విషయంలో పారదర్శకత అవసరమని ఎటువంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇప్పటివరకు జిల్లాలో 1,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 36,192 మంది రైతులకు గాను 181 కోట్ల రూపాయలు రైతుల ఎకౌంట్లో సకాలంలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు 71 మిల్లుల లకు ధాన్యం ఎగుమతి చేస్తున్నామని, ధాన్యం అన్లోడింగ్ విషయంలో సమస్యలు తలెత్తకుండా రెవెన్యూ శాఖ ద్వారా ఒక అధికారి నియమించి ప్రత్యేక ప్రణాళిక ద్వారా చర్యలు చేపడుతున్నామన్నారు. మిల్స్ కొనుగోలు చేసిన ధాన్యానికి స్థలం సరిపోకపోతే13,000 మెట్రిక్ టన్నుల కెపాసిటీ కలిగిన కొన్ని గోడాన్స్ లీజుకు తీసుకొని అందులో నిల్వ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు రైతులు ఎవరికీ ఇబ్బంది లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి గాను రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేమెంట్ పెండింగ్ జరగాల్సిన ధాన్యానికి విషయంలో మిల్లర్స్ అంగీకార పత్రం తీసుకుని 48 గంటల్లో అకౌంట్లో డబ్బులు అయ్యేవిధంగా చూస్తున్నామన్నారు. రాబోవు 15 రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని అంచనా వేయడం జరిగిందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సహకరించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట తాసిల్దార్ మన్నన్ , కొనుగోలు కేంద్ర నిర్వాహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్కడున్నదంతా కిషన్ కన్నయ్యలే ..

### ధనవంతుల చేతుల్లోకి డబల్ ఇండ్లు

మహబూబ్ నగర్ సాక్ష్యం మే 13: బిలో పావర్టీ లైన్ క్రింద పేదలకు దక్కాల్సిన ప్రభుత్వ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కొందరీ



దళారుల పాలయ్యాయి. దారిద్ర రేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు గూడు కట్టించాలని గత ప్రభుత్వ సంకల్పం. అందులో భాగంగా మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని దివిటిపల్లి వీరన్నపేట ,క్రిస్టియన్ కాలనీ, మౌలాలి గుట్ట తోపాటు ఎస్వీఎస్ గుట్ట పై కూడా డబల్ ఇండ్లు నిర్మించారు. అయితే ఈ ఒక్క ఎస్వీఎస్ గుట్ట తప్ప మిగతా చోట్ల సగం మంది అనర్హులు ఉన్నప్పటికీ మరికొంతమంది అర్హతలు ఉన్నవారు నివాసముంటున్నారు. ఎస్ వి ఎస్ గుట్ట ప్రత్యేకత ఏమిటి అంటే అక్కడ ఏ ఒక్కరు కూడా బిపిఎల్ కింద అర్హత ఉన్న వాళ్ళు లేకపోవడమే. సూటు బూటు వేసుకొని కార్ల లో తిరిగే జర్నలిస్టులు డబుల్ ఇండ్లు పొందారు. నిజంగా వీరికి ఇండ్లు లేవా అంటే అది కాదు అందరికీ లక్షలాది రూపాయల విలువైన సొంత ఇండ్లు ఉన్నప్పటికీని అప్పటి మాజీమంత్రి అండదండలతో డబల్ ఇండ్లు సాధించారు. నిరుపేదలకు ఇండ్లు దక్కకున్న పర్వాలేదు కానీ ఇలాంటి వ్యక్తులకు అక్కడ ఇండ్లు కేటాయించడం వల్ల ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళుతున్నాయి. అసలే అది ఎస్వీఎస్ గుట్ట పైగా జర్నలిస్టులకు ఇండ్ల కేటాయింపు జర్నలిస్టులు అంటే అందరికీ ఆదర్శంగా ఉండాలి కానీ ఇక్కడ జరిగిందేమిటంటే గుట్టను త్రవ్వి ఇండ్లు నిర్మించుకున్నారు. వారికి కేటాయించిన స్థలం 80 గజాలు అయితే 150 నుంచి 200 గజాల వరకు కబ్జా చేసి గుట్టను తవ్వి ఇండ్లు నిర్మానించుకున్నారు. నిజంగా అవి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మాదిరిగా లేకపోగా



బంజారాహిల్స్ లో ఉండే పెద్ద పెద్ద బవంతులు విల్లాల లగా కనిపిస్తున్నాయి. డబ్బున్న వాళ్లకే జల్సా రాయలకే డబల్ ఇండ్లు ఇస్తారా వారు నిజంగా ఆయా ఇళ్లలో ఉ ంటున్నారా , లేక గెస్ట్ హౌస్ లాగా మార్చుకున్నారా అనే విషయాలు సంబంధిత రెవెన్యూ అధికారులు హౌసింగ్ అధికారులు తేల్చాలి. ప్రస్తుతానికి మాత్రం అక్కడ నివాసముంటున్న వాళ్లు అంతా కిషన్ కన్నయ్యలే అని చెప్పవచ్చు. ఈ పరిస్థితి రావడానికి కారణమైన మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ చేసిన పనిని సరిదిద్దుతారా గాలికి వదిలేస్తారా . ఈ పాలకులు ఏం చర్యలు తీసుకుంటారో స్థానికులు ఎదురుచూస్తున్నారు.

# పిల్లల మర్రికి ప్రపంచ సుందరీమణుల రాక

### కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్న జిల్లా అధికారులు
### పోలీసుల ఆధీనంలో పిల్లల మర్రి పరిసర ప్రాంతాలు
### జిల్లా ప్రజలు అందరి దృష్టి పిల్లల మర్రి వైపు

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మే 13: ప్రపంచ అందాల పోటీలు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లో జరుగుతున్న విషయం పాఠకులకు విధితమే. ఈ అందాల పోటీల్లో పాల్గొనే అందాల భామలను తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలలో పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేసింది. రాష్ట్రంలో ని ప్రఖ్యాత ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది.ఈ సందర్భంగా ప్రపంచ అందగత్తెలు పర్యటించే ప్రాంతాలలో మహబూబ్నగర్ పిల్లలమర్రి పర్యాటక ప్రాంతం ఒకటిగా అధికారులు గుర్తించారు. ఈ మేరకు ప్రపంచ అందగత్తెలు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి పర్యాటక ప్రాంతానికి రానున్న నేపథ్యంలో ఈ ప్రాంతం పై జిల్లాలో ని ప్రజలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా ఎస్పీ డి జానకి ప్రత్యేక దృష్టి సారించి ప్రపంచ సుందరీమణుల రాక సందర్భంగా ఏర్పాట్లను చేస్తున్నారు. 8 దశాబ్దాల చరిత్రకు సజీవ సాక్ష్యం అపురూప వృక్షం పిల్లలమర్రి మహావృక్షం. మూడున్నర ఎకరాలలో విస్తరించి ఉండి ప్రపంచంలోనే అతిపెద్ద విస్తీర్ణం ఉండి మూడవ చెట్టుగా గుర్తింపు సాధించింది పిల్లలమర్రి. ఒకేసారి వెయ్యి మందికి నీడనిచ్చే ఈ వృక్షం ఉన్న ప్రాంతాన్ని ఈనెల 16న ప్రపంచ అందగత్తెలు సందర్శించి సందడి చేయనున్నారు. ఇప్పటికే మహబూబ్నగర్ పట్టణంలోని పిల్లలమర్రి పరిసరాలు అన్నింటిని జిల్లా పోలీసు యంత్రాంగం ఆధీనంలోనికి తీసుకుంది. ప్రపంచ అందగత్తెలు ఈ ప్రాంతానికి రానున్న నేపథ్యంలో రాష్ట్రస్థాయిలోనే ప్రత్యేకత సంతరించుకుంది. ఈ పిల్లలమర్రి పర్యాటక ప్రాంతం పై రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు కూడా పర్యవేక్షణ చేస్తున్నారు. ఇప్పటికే ఐజి సత్యనారాయణ పిల్లల మర్రిని సందర్శించారు. అందాల భామలను చూసేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది.






# యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

### ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ చంద్రు నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే.13 (సాక్ష్యం న్యూస్): యువత వారి భవిష్యత్తు మరియు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల పై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టనున్న కార్యక్రమం అభినందనీయమని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం బయ్యారం మండలం లక్ష్మీ నరసింహపురం గ్రామంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానుకోట



జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ తో కలిసి ఆవిష్కరించి జిల్లా వ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ , జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు మత్తుపదార్థాల వ్యతిరేక సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉ ంటుందని మన జిల్లాను డ్రగ్స్, గుట్కారహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, జిల్లా వ్యాప్త కార్యక్రమ రూపకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్, డిఎస్పి తిరుపతిరావు, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ , ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.

## బస్తాలు లేక జొన్నలు కొనుగోలు చేయని అధికారులు

నారాయణఖేడ్, మే 13( సాక్ష్యం న్యూస్ ): మనూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు





కేంద్రం బస్తాలు లేక రెండు రోజులుగా జొన్నలు కొనుగోలు నిలిచిపోవడంతో రైతులు ఆందోళన గురవుతున్న వార్త పై స్పందించిన నారాయణఖే రెవెన్యూ డివిజన్ ఆర్డిఓ అశోక చక్రవర్తి వెంటనే స్పందించి జొన్నల కొనుగోలు కేంద్రానికి వెళ్లి సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని బస్తాలను తెప్పించి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు దీంతో రైతులందరూ సంతోషం వ్యక్తం చేస్తూ జొన్నలకు కొనుగోలు యధా విధంగా కొనసాగుతుందని రైతులు సైతం తెలిపారు అధికారులు స్పందన పై రైతులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఎల్లప్పుడు అధికారులు రైతుల సమస్యల పట్ల వెనువెంటనే స్పందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేయాలని రైతులు కోరుతున్నారు ఆర్డిఓ అశోక చక్రవర్తి వెంట మనూర్ ఎమ్మార్వో సిబ్బంది కొనుగోలు కేంద్రం అధికారి జనార్ధన్ పలువు రైతులు ఉన్నారు

## ఎపి చీఫ్ జస్టిస్‌తో సీఎం చంద్రబాబు భేటీ

### మర్యాదపూర్వక భేటీయేనన్న సిఎంవో

అమరావతి,మే13(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. మంగళవారం విజయవాడలోని చీఫ్ జస్టిస్ నివాసంలో ఆయనతో సీఎం చంద్రబాబు భేటీ–



అయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ భేటీ సాగింది. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య పలు అంశాలు చర్చకు వచ్చినట్లు– తెలుస్తోంది. ముఖ్యంగా కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతోపాటు– ఇటీవల రాజధాని అమరావతిలో నిర్మాణాలకు సంబంధించి.. అందులో హైకోర్టు నిర్మాణ సముదాయం, జడ్జిల క్వార్టర్స్ నిర్మాణంతోపాటు– చీఫ్ జస్టిస్ నివాసానికి సంబంధించిన డిజైన్లను హైకోర్టు చీఫ్ జస్టిస్ ఠాకూర్‌కు సీఎం చంద్రబాబు వివరించారని సమాచారం. అయితే ఈ భేటీ–లో చర్చించిన అంశాలను ఉన్నతాధికారులు ఎవరూ ధృవీకరించ లేదు. అయితే ఇది మర్యాదపూర్వక భేటీ మాత్రమేనని ముఖ్యమంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. మరోవైపు హైకోర్టుకు సైతం మే 12వ తేదీ నుంచి వేసవి సెలవులు ప్రారంభమయ్యాయి. దాదాపు నెల రోజులపాటు– సెలవులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమరావతి నిర్మాణానికి సంబంధించి హైకోర్టుతోపాటు– అసెంబ్లీ, వివిధ భవనాల నిర్మాణాలకు –టె–ండర్లు పిలిచారు. ఆ –టె–ండర్లు సైతం ఇప్పటికే ఫైనల్ అయ్యాయి. మరోవైపు ఆ భవన నిర్మాణాల ఆకృతులకు సంబంధించిన –టె–ండర్లూ పూర్తయ్యాయి. వీటన్నింటిని పరిశీలించి సలహాలు సూచనలు తీసుకునేందుకే హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను సీఎం చంద్రబాబు కలిసి ఉంటారనే ఒక చర్చ ప్రధానంగా నడుస్తోంది.

## మద్యం కేసులో మరో కీలక పరిణామం

### మైసూరులో బాలాజీ గోవిందప్ప అరెస్ట్
### విజయవాడకు తరలించిన సిట్ అధికారులు

విజయవాడ,మే13(సాక్ష్యం): ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరొకరు అరెస్టు అయ్యారు. కీలక నిందితుడు బాలాజీ గోవిందప్పను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో మైసూరులో మంగళవారం ఉదయం గోవిందప్పను అరెస్ట్ చేసి.. విజయవాడకు తీసుకొస్తున్నారు. భారతీ సిమెంట్స్‌లో గోవిందప్ప డైరెక్టర్‌గా ఉన్నారు. లిక్కర్ స్కాం కేసులో అయన ఏ33గా ఉన్నారు. గోవిందప్ప ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది. సుప్రీం కోర్టులో పిటిషన్ విచారణ దశలో ఉంది. ఏపీ లిక్కర్ స్కాం కేసులో విచారణకు హాజరుకావాలంటూ బాలాజీ గోవిందప్పతో పాటు– సీఎంవో మాజీ కార్యదర్శి ధనుంజయ రెడ్డి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డికి 3 రోజుల క్రితం సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. విజయవాడ కమిషనరేట్‌లోని సిట్ కార్యాలయంలో గత ఆదివారం ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని ముగ్గురిని ఆదేశించారు. అయితే వీరు ఆ నోటీసులను బేఖాతరు చేస్తూ.. విచారణకు డుమ్మా కొట్టారు. గోవిందప్ప మైసూరులో ఉన్నాడన్న పక్కా సమాచారంతో.. సిట్ అధికారులు అక్కడికి వెళ్లి ఈరోజు అరెస్ట్ చేశారు. గోవిందప్ప అరెస్టుతో లిక్కర్ కేసులో అరెస్టుల సంఖ్య ఐదుకి చేరింది. ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ 31గా ధనుంజయ రెడ్డి, ఏ 32 కృష్ణ మోహన్ రెడ్డి, ఏ 33 గోవిందప్ప బాలాజీలను సిట్ అధికారులు చేర్చారు. ఇటీవల అరెస్ట్ అయిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చాణక్య రిమాండ్ రిపోర్ట్‌లో కూడా ఈ ముగ్గురు పేర్లను సిట్ అధికారులు ప్రస్తావించారు. ఈ ముగ్గురి ఆదేశాల మేరకు అప్పట్లో డబ్బులు వసూలు చేశామని, ఈ డబ్బులు వాళ్ల వద్దకు చేరాయని విచారణలో నిందితులు పేర్కొన్నారు. ఈ రిమాండ్ రిపోర్టు ఆధారంగానే వాళ్ల పేర్లు చేర్చినట్లు– మెమోలో సెట్ అధికారులు పేర్కొన్నారు. కాగా వైఎస్ జగన్‌కు బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అత్యంత సన్నిహితులు. మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి ముడుపులు వసూలు చేయడం, ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పలతో పాటు– ధనుంజయరెడ్డి పాత్ర కీలకం. ముడుపులుగా ఎంత మొత్తం చెల్లించాలనేదానిపై ఈ ముగ్గురూ తరచూ హైదరాబాద్, తాడేపల్లిలో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావేశమయ్యేవారని సిట్ అధికారులు ఇప్పటికే నిర్ధారించారు.

## పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### కూలీల ట్రాలీని ఢీకొన్న లారీ..ఐదుగురు దుర్మరణం
### ఘటనపై మంత్రి లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి

గుంటూరు,మే13(సాక్ష్యం): పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం వినుకొండ మండలం శివాపురం వద్ద వ్యవసాయ కూలీలతో వెళ్తున్న బొలెరో ట్రాలీ.. లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు చనిపోయారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నుంచి వ్యవసాయ కూలీలను వినుకొండకు తీసుకొస్తుండగా ప్రమాదం జరిగింది. మృతులంతా ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం గడ్డమీదపల్లికి చెందిన వ్యవసాయ కూలీలుగా పోలీసులు గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన గ్రామస్తులు, స్థానికులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఈ ప్రమాదం మంగళవారం ఉదయం జరిగింది. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు. మృతులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాద చాయలు అలుముకున్నాయి. కూలీల కుటుంబాలు కడు పేదరికంతో బాధపడుతున్నాయి. రెక్కాడితే డొక్కాడని పరిస్థితి వారిది. కుటుంబ సభ్యులు మృతిచెందడంతో ఆయా కుటుంబాలు తీవ్రశోకంలో మునిగిపోయాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని లోకేశ్ హామీ ఇచ్చారు.

## బాబు హనీమూన్ పూర్తయ్యింది: గిడుగు

న్యూఢిల్లీ,మే13(సాక్ష్యం): సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. వాటిని అమలు చేయలేక డకౌట్ అయ్యారని సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు విమర్శించారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో చంద్రబాబు ఘోరంగా విఫలమయ్యారన్నారు. చంద్రబాబు తీరు చూస్తే వాగ్దానాలు అమలు చేసే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ పూర్తయ్యిందని చమత్కరించారు. అమరావతి పేరుతో మళ్లీ భూసేకరణ చేయడానికి మేము వ్యతిరేకిస్తున్నామన్నారు.

# ఈ ఏడాది రూ.1,34,208 కోట్ల ఆదాయం లక్ష్యం

### 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం
### అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి,మే13(సాక్ష్యం): అక్షర క్రమంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో సైతం ఆ స్థానంలో నిలిపేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. అలాగే దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఇంతకాలం ఉన్న రాష్ట్రానికి రాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అదే విధంగా రాష్ట్రంలో ఆదాయం పెరుగుదల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు.. ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టారు. లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల కనిపిస్తోందని స్పష్టం చేశారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఉన్నతాధికారులతో ఆదాయార్జన శాఖలపై సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది రూ.1,34,208 కోట్ల



ఆదాయం లక్ష్యమని తెలిపారు. 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇక సాంకేతికత వినియోగం ద్వారా పన్ను ఎగవేతలకు చెక్ పెట్టవచ్చునని చెప్పారు. అంతర్జాతీయంగా ఎర్ర చందనం విక్రయాలకు కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పట్టుకున్న దుంగలను అమ్మడం ద్వారా ఆదాయాం సమకూర్చేందుకు ఆలోచన చేయాలన్నారు.

ఇతర రాష్ట్రాల అక్రమ మద్యాన్ని రాష్ట్రంలో నిరోధించాలన్నారు. అందుకు తగినట్లుగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బంగారం కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉందని.. కానీ పన్ను ఆదాయం మాత్రం ఆ స్థాయిలో లేదని ఆయన పెదవి విరిచారు. ఈ విషయంపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. కర్ణాటక, తమిళనాడులలో ఆర్టీసీ ఆదాయం పెరుగుతున్నా.. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఆశించిన స్థాయిలో ఎందుకు పెరగడం లేదని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లేని లోటు మన రాష్ట్రం పూడ్చుకోవాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు.

## రక్తదానం మానవత్వానికి మరో రూపం..

### రక్తదానంపై యువతలో చైతన్యం రావాలి..
### సమాజంలో ఉన్న అపోహలను తొలగిద్దాం
### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

విజయవాడ,మే13(సాక్ష్యం): రక్తదానం మానవత్వానికి మరో రూపమని ప్రాణాపాయి స్థితిలో ఉన్నవారికి సకాలంలో రక్తం అందించడం ప్రాణాలను కాపాడడం



మరో జన్మనివ్వడమేనని, రక్తదానం చేయడంవల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని సమాజంలో ఉన్న అపోహలను తొలగించి రక్తదానానికి ముందుకు వచ్చేలా యువతను ప్రొత్సహించడం అభినందనీయమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. స్థానిక సూర్యరావు పేట నక్కలరోడ్డులోని శ్రీధర్ కోచింగ్ సెంటర్ నందు మంగళవారం నిర్వహించిన మెగా రక్తదానం శిభిరాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రక్తదానం చేయడం మానవత్వానికి మరో రూపంగా భావించాలన్నారు. ప్రాణాపాయి స్థితిలో ఉన్నప్పుడు సకాలంలో రక్తం లభించకపోవడం వలన ఎంతో మంది ప్రాణాలను కోల్పోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. కార్ల్ ల్యాండ్ స్టీనర్ అనే ఒక మానవతావాది రక్తంలో ఉండే గ్రూపులను వర్గీకరించి ఉండకపోతే ప్రపంచంలో ఇప్పటికీ రక్తమార్పిడి కారణంగా



మరణాలు సంభవించేవన్నారు. రాష్ట్రంలో అనేక మంది రక్త హీనతతో భాదపడుతున్నారని సుమారు 6 వేల మందికి పైగా తలసీమియా వ్యాధికి గురి కావడం జరిగిందని వీరి ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం రక్త మార్పిండి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రక్తదానం అనేది ప్రాణదానం లాంటిద అన్నారు.

ప్రమాదానికి గురి అయినప్పుడు, అత్యవసర శస్త్ర చికిత్సల సమయంలో రక్త అవసరం వుంటు–ందన్నారు. రక్తాన్ని దానం మాత్రమే చేయవచ్చునని ఉత్పత్తి చేయలేమన్నారు. రక్త అవసరమయ్యే జీవితాలకు రక్తదాతలే ప్రాణదాతలన్నారు.

18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు వరకు రక్తదానం చేయవచ్చునని, జీవిత కాలంలో ఒక వ్యక్తి దాదాపు 168 సార్లు రక్తాన్ని దానం చేయవచ్చునన్నారు. రక్తదానంతో నీరసించి పోతామనే అపోహను తొలగించి రక్తదానం చేసిన ప్రతీ సారి ఆరోగ్యవంతమైన కొత్త రక్తాన్ని పొందగలుగుతామనే విషయాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లి రక్తదానం వైపు మొగ్గు చూపేలా కృషి చేయాలన్నారు. కొత్త యువత కూడా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాలలో పాల్గొనేలా స్ఫూర్తిని నింపాల్సిన అవసరం ఉందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో పోటీ– పరీక్షలకు యువతను సన్నద్ధులను చేయడంతో పాటు– సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మోగా రక్తదానం శిభిరాలను ఏర్పాటు– చేసిన శ్రీధర్ కోచింగ్ సెంటర్ నిర్వహులను అభినందిస్తున్నానన్నారు. దేశ ప్రగతిలో యువత పాత్ర కీలకమన్నారు. యువతలో మెదోశక్తిని పెంపొందించి వారిని అన్ని రంగాలలో అగ్రగామిగా నిల్పాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు– మెరుగైన ఉపాధి అవకాశాలను చర్యలు తీసుకుంటు–ందని వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో శ్రీధర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్లు కొమ్మూరి శ్రీధర్, సీతారామిరెడ్డి, డా. మధన్ మోహన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్కివరం గ్రామంలో పైడితల్లమ్మ పండగ

### భారీగా తరలివచ్చిన భక్తులు

శ్రీకాకుళం,మే13(సాక్ష్యం): డెంకాడ మండలంలోని అక్కివరం గ్రామంలో పైడితల్లమ్మ పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిరిమానోత్సవానికి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. గ్రామంలో ఈ పండగ 120 ఏళ్ల తరువాత నిర్వహించడంతో పెద్ద ఎత్తున యాత్రికలు వచ్చారు. సుమారు కోటి రూపాయల వరకు పండగ నిమిత్తం ఖర్చు పెట్టారు. గత నెల 22వ తేదీ నుంచి పండగ ఏర్పాట్లు– చేశారు. ఈ నెల నాలుగవ తేదీన పలు సాంస్కృతిక కార్యక్రమాలతో మేల తాళాలు ఊరేగింపుగా గ్రామ పొలిమేరలో ఉన్న గుడి నుంచి అమ్మవారిని గ్రామంలోనికి తీసుకు వచ్చారు. అప్పటి నుంచి గ్రామస్తులందరూ పూజలు నిర్వహించారు. మంగళవారం సిరిమానోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు. సిరిమానును గ్రామానికి చెందిన పూజారి కంది వెంకటరమణ అధిరోహించాడు. ఈ సిరిమానును గ్రామంలో మూడుసార్లు తిప్పారు. గ్రామంలో 120 ఏళ్ల తర్వాత జరుగుతున్న పండగ కాబట్టి గ్రామస్తులు భారీగా బంధువులకు చెప్పుకొని ఒక్కొక్క ఇంటి నుంచి రెండు లక్షల నుంచి 5 లక్షల వరకు ఖర్చుపెట్టి పండగ ఘనంగా నిర్వహించారు. సిరిమానును ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర రావు, మాజీ జెడ్‌పిటిసి కంది సూర్యనా రాయణ, సర్పంచ్ కంది కిరణ్‌కుమార్ సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక ఎస్ఐ ఏ.సన్యాసి నాయుడు ఎటు–వంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు– చేశారు. పండగ సందర్భంగా గ్రామంలో డెంకాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు– చేశారు. అమ్మవారి సిరిమానును వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మినాయుడు, పూసపాటిరేగ వైసిపి మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, వైసిపి నాయకులు బాలి సత్యనారాయణ, కంది త్రిమూర్తులు, జనసేన, వైసిపి, టిడిపికి చెందిన పలువురు నాయకులు సిరిమానును దర్శించుకున్నారు. వైభవంగా పైడితల్లమ్మ అనుపోత్సవం వేపాడ: మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో మంగళవారం గ్రామ దేవత పైడితల్లి అమ్మవారి అనుపోత్సవం వైభవంగా నిర్వహించారు. పండగ సందర్భంగా బండి ప్రభ, మహిళా కోలాటాలు, భారీ మందు గుండు కాల్పులతో కాంగో బ్యాండ్ మేళం డప్పు వాయిద్యాలతో అమ్మవారిని పురవీధుల్లో ఊరేగిం చారు. ఈ సందర్భంగా డాన్స్ బేబీ డాన్స్, జానపద నృత్య ప్రదర్శన ఏర్పాటు– చేశారు. ఈ పండగలో ఏ విధమైన అవంత రాలు జరగకుండా గ్రామ సర్పంచ్ వంటాకు రామయ్యమ్మ, ఉప సర్పంచ్ వంటాకు శ్రీను, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, కమిటీ– సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. వల్లంపూడి పోలీస్ స్టేషన్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బాలల సంరక్షణలో అలసత్వం తగదు

### దత్తతలను చట్టబద్ధంగానే చేపట్టాలి
### బాలల పరిరక్షణ హక్కుల కమిషన్ సభ్యురాలు

విజయవాడ,మే13(సాక్ష్యం): బాలల పరిరక్షణ కార్యక్రమలలో బాలల సంరక్షణ కేంద్రాలు అలసత్యం వహిస్తే సహించేదిలేదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల పరిరక్షణ హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అమలుచేస్తున్న మిషన్ వాత్సల్య మరియు మిషన్ శక్తి స్కీమ్ లపై ప్రాజెక్ట్ డైరెక్టర్ డి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ పిల్లల దత్తత లీగల్ గా జరగాలి. బాల్య వివాహాలు నిషేదించటంలో సంబంధిత అధికారులను భాగ్యస్వాములను చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించలని సూచించారు. లైంగిక బాధితులకు పరిహారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు మరియు ఎయిడ్స్ వ్యాధిగ్రాస్తుల పిల్లలకు మిషన్ వాత్సల్య గైడెన్స్ ఆధారంగా ఆర్థిక సహాయం అందించాలని పేర్కొన్నారు. లైసెన్స్ అర్హత కలిగిన బాలల సంరక్షణ కేంద్రాలు మాత్రమే నడపాలని డీపీవో ను ఆదేశించారు. రిజిస్టర్లు, డాకుమెంటేషన్, రికార్డులు భద్రపర్చుకోవాలని సూచించారు. వన్ స్టాప్ సెంటర్ 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బాలల సంరక్షణ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఐ సి పి, ఎస్ ఐ ఆర్, కేస్ స్టడీ రిపోర్టులు చేయాలని డీసీపీయు సిబ్బందిని ఆదేశించారు. రిస్క్యూ చేసిన బాలలకు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ– ఆర్డలు తప్పనిసరిగా ఉండాలిని సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీ రాజేశ్వరరావు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమం లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ– ఛైర్పర్సన్ సువార్త, రవి భార్గవ్,డీపీఓ జ్యోతి, సీడీపీఓ లు మంగమ్మ, జోష్న, పుష్పలత, సత్యవతి, కృష్ణ కుమారి, లక్ష్మి భార్గవి, డీసీపీయు, ఓ ఎస్ సి, రైల్వే చైల్డ్ హెల్ప్ లైన్, శిశు గృహ, బాల సదన్, బాలల సంరక్షణ కేంద్రాల సిబ్బంది తదితరుల హాజరయ్యారు.

## టెక్నాలజీతో పన్ను ఎగవేతలకు చెక్

### ఆదాయార్జన శాఖలపై మరోమారు సమీక్ష
### అధికారులకు సిఎం చంద్రబాబు సూచన

అమరావతి,మే13(సాక్ష్యం): టెక్నాలజీ సహాయంతో పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.. ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయార్జన శాఖలపై మంగళవారం ఆయన మరోసారి సమీక్ష నిర్వహించారు.. లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల కనిపిస్తుంది సీఎం చంద్రబాబు అన్నారు.. 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ ఏడాది రూ. 1 లక్షా 34 వేల కోట్లకు పైగా ఆదాయం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు సాంకేతికత వినియోగంతో పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలన్నారు.. అంతర్జాతీయంగా ఎర్రచందనం విక్రయాలకు కమిటీ– ఏర్పాటు– చేయాలని సూచించారు.. ఆదాయార్జన శాఖలపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. అధికారులకు పన్ను వసూళ్లు, ఎగవేతదారుల పట్ల తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశర చేశారు.. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు సీఎం చంద్రబాబు.. బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందు ఉన్నప్పటికీ.. పన్ను



ఆదాయంలో ఆ స్థాయిలో లేదు.. అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టాలన్నారు.. ఇక, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రవాణాశాఖ ఆదాయం పెరుగుతుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పెరగలేదని ప్రశ్నించారు..? హైదరాబాద్ లేని లోటు– పూడ్చుకోవాలి... మనకు ఆదాయం వచ్చే హైదరాబాద్ లాంటి నగరం లేనందున.. దానిని పూడ్చుకునే విధంగా పనిచేయాలని స్పష్టం చేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు...

## ఎపి భవన్ బాలాజీ మందిరం సేఫ్

### కూల్చివేతను ఆపాలని సిఎం ఆదేశం

న్యూఢిల్లీ,మే13(సాక్ష్యం): ఢిల్లీ ఏపీ భవన్‌లో బాలాజీ మందిరం కూల్చివేతను నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అదికారులను ఆదేశించారు. ఢిల్లీ ఏపీ భవన్‌లో ఆక్రమణల తొలగింపు, ప్రార్థనా మందిరం తొలగింపు ప్రతిపాదన అంశంపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు. రాష్ట్ర విభజనలో భాగంగా ఏపీ భవన్ స్థలాన్ని ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు పంచుకున్నాయి. ఈ ప్రాంతంలో కొత్త భవనం నిర్మించేందుకు అవసరమైన చర్యలను ఏపీ యంత్రాంగం చేపట్టింది. ఏపీ భవన్ ప్రాంగణంలో 0.37 ఎకరాల్లో పలు ఆక్రమణలు ఉన్నట్లు– అధికారులు తేల్చారు. వాటి తొలగింపునకు సంప్రదింపుల ద్వారా, చట్టబద్ధంగా గత నెల నుంచి తీసుకున్న చర్యలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. అక్రమ నిర్మాణాలను తొలగించడంతో పాటు– అదే ప్రాంతంలో ఉన్న రెండు ప్రార్థనా మందిరాలను కూడా తొలగించే ప్రక్రియ చేపట్టాల్సి ఉందని అధికారులు తెలిపారు.ప్రజల, మత సంస్థల మనోభావాలు దెబ్బతినే చర్యలు తీసుకోవద్దని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. అక్కడ స్థానికులు ఏర్పాటు– చేసుకున్న దేవాలయం తొలగింపు విషయంలో



అభ్యంతరాలపై అధికారులను సీఎం చంద్రబాబు వివరణ కోరారు. ప్రార్థనా మందిరాల తొలగింపు విషయంలో సంయమనం పాటించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ముఖ్యమంత్రి సూచనలతో నిన్ననే నిర్మాణాల తొలగింపు ప్రక్రియను నిలిపివేశామని అధికారులు చెప్పారు. ఆయా మతాలకు చెందిన వారి అభిప్రాయలకు విరుద్ధంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే..!



పెరిగే పిల్లలకు పోషకాహారం తప్పనిసరి. శారీరక ఎదుగుదలతోపాటు పిల్లల మానసిక వికాసానికి నిపుణులు సూచిస్తున్న ఆహార పదార్థాలు ఇవే...పిల్లలు బడికి వెళ్లే ముందు ఉడికించిన గుడ్డు తినిపించాలి. కేరట్, బీట్‌రూట్ ముక్కలు జత చేసిన ఆమ్లెట్ కూడా మంచిదే. దీనివల్ల శరీర పెరుగుదలకు కావాల్సిన ప్రోటీన్ అందుతుంది.ఓట్స్‌ను ఉడికించి దానికి దానిమ్మ గింజలు, స్ట్రాబెరీ ముక్కలు చేర్చి తినిపించవచ్చు. వీటివల్ల మెదడు చురుకుగా పనిచేస్తుంది.ఉదయం లేదా సాయంత్రం సమయాల్లో బాదం, కాజు, పిస్తా, వాల్‌నట్, డ్రై అంజూర్, ఖర్జూరం లాంటివి తినిపించడం వల్ల పిల్లలు పొడవుగా పెరుగుతారు. రోగనిరోధక శక్తి కూడా లభిస్తుంది.బడి నుంచి ఇంటికి రాగానే రాగి జావ పెట్టడం మంచిది. దీనివల్ల నీరసం, అలసట తగ్గి పిల్లలు ఉత్సాహంగా ఉంటారు.ఫ ప్రతిరోజూ మధ్యాహ్న భోజనంలో ఆకు కూరలు, పప్పు దినుసులు, నెయ్యి చేర్చి తినిపించాలి. వీటివల్ల కాల్షియం, ఇతర పోషకాలు అంది ఆరోగ్యంగా పెరుగుతారు.ఇడ్లీ, దోశ, శాండ్‌విచ్, పన్నీర్‌తో తయారుచేసిన వంటకాలు తినిపించడంవల్ల తక్షణ శక్తి లభిస్తుంది.ప్రతిరోజూ ఉదయాన్నే ఒక గ్లాసు పాలు తాగించాలి. భోజనంలో మజ్జిగను చేర్చాలి. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు కూరగాయయలు ఉడికించి తయారుచేసిన సూప్ తాగించవచ్చు. వీటివల్ల పిల్లల శరీరంలో నిర్జలీకరణ ఏర్పడదు.కాలానుగుణంగా లభించే యాపిల్, అరటి, జామ, ద్రాక్ష, మామిడి పండ్లను పిల్లలచేత తినిపించాలి. అప్పుడే వారికి కావాల్సిన విటమిన్లు, ఖనిజాలు, ఇతర పోషకాలు అందుతాయి. తరచూ పల్లీలు, బెల్లం, నువ్వులు పెడితే రక్తహీనత లాంటి సమస్యలు రావు.చిక్కుళ్లు, బఠానీలు, మొలకలను తినడం అలవాటు చేయాలి. బ్రకోలీ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, టమాటా, దోస, కీర లాంటి కూరగాయలను ఆహారంలో చేర్చి పిల్లలకు పెట్టడం మంచిది.



# మాయలో మైమరచిపోవద్దు

**మనం బాగా చదువుకుంటే పెద్దయ్యాక బాగా డబ్బు సంపాదించవచ్చని ఎంతో మంది పెద్దలు మనకు చిన్నతనం నుంచి బాగా నూరిపోస్తారు. ఆ ధోరణితోనే మనం పెరిగి పెద్దవుతాం. అదే మనకు మహామంత్రంలా మారిపోతుంది. 'ఇది చేయాలి, అది చేయాలి, ఏదో చేయాలి'మనం బాగా చదువుకుంటే పెద్దయ్యాక బాగా డబ్బు సంపాదించవచ్చని ఎంతో మంది పెద్దలు మనకు చిన్నతనం నుంచి బాగా నూరిపోస్తారు. ఆ ధోరణితోనే మనం పెరిగి పెద్దవుతాం. అదే మనకు మహామంత్రంలా మారిపోతుంది. 'ఇది చేయాలి, అది చేయాలి, ఏదో చేయాలి' అని పరితపిస్తూ ఉంటాం.**

కానీ మనం తప్పనిసరిగా నెరవేర్చుకోవాల్సిన కల ఏమిటి? మనం గమనించినట్టయితే... వాస్తవానికి మన అందరి కలా ఒక్కటే. జీవితం సుఖ సంతోషాలతో సాగిపోవాలన్నదే మనందరికీ ఉన్న అతి సరళమైన వాంఛ. కానీ ఈ చిన్న విషయాన్ని అందరూ ఎంతో సులువుగా మరచిపోతున్నారు.

**శాంతి కొరవడితే...** అన్నిటికన్నా ముఖ్యమైన విషయం ఏమిటంటే - మనం లోలోపల సంతృప్తిగా ఉన్నట్టయితే, ఏ విషయంలోనూ గొడవపడం. అంటే, మనిషికి మౌలిక అవసరాలు తీరడం ముఖ్యం. అవే తీరని స్థితిలో ఉంటే మనిషికి తాను పేదవాణ్ణనే భావన కలుగుతుంది. ఆఫ్రికాలో నేనొక విషయం గమనించాను. అక్కడ కొంతమంది చిన్న పిల్లలు... వాళ్ళ కాళ్ళకు చెప్పులు ఉండవు. చిరిగిన దుస్తులతో, చింపిరి జుత్తుతో కనిపిస్తారు. కానీ ఒక సైకిల్ చక్రం తీసుకొని, దానితో హాయిగా నవ్వుతూ ఆడుకుంటున్నప్పుడు... వాళ్ళ ముఖాలలో కనిపించే చిరునవ్వు చూస్తుంటే ఎంతో ముచ్చటేస్తుంది. మనిషి మౌలిక అవసరాలు తీరితే ఆనందంగా ఉండగలడు. అదే కడుపులో ఆకలి వేధిస్తూ ఉంటే చిరునవ్వు కనిపించదు. కేవలం కన్నీళ్ళు మాత్రమే కనిపిస్తాయి. మనం చూస్తున్నవన్నీ కేవలం మనం సృష్టించుకున్నవే. ఎవరైనా తమనితాము నిరుపేదలుగా భావించుకుంటూ ఉంటే... అందుకు కారణం కూడా మనిషేనని గుర్తించాలి. ఈ విషయాలను మనం అర్థం చేసుకోకపోతే ముందుకి సాగలేం. సమాజం అనే అమరిక విచ్ఛిన్నమవుతుంది. ఈనాడు జరుగుతున్నది అదే కదా! దాన్ని ఏకం చేసి పట్టి ఉంచగలిగేది కేవలం శాంతి మాత్రమే. మన జీవితాల్లో శాంతి కొరవడితే... ప్రతిదీ ఛిన్నాభిన్నం అవుతుంది. కుటుంబాలు, మనుషులు ఛిన్నాభిన్నం అవుతారు.

**వాటి విలువ గుర్తించండి...** 'తనని తాను తెలుసుకోవడం' అనేది ఎంతో ప్రధానం. ఎలా తెలుసుకున్నప్పుడు మాత్రమే మీలో దయాగుణం కూడా నిండి ఉందని గుర్తిస్తారు. మనల్ని మనం తెలుసుకోలేనప్పుడు... మన దగ్గర ఉన్న వాటి గురించి కూడా తెలుసుకోలేం. మీలో జ్ఞానం ఉంది, చీకటిని పారద్రోలగలిగే ప్రకాశం మీ హృదయంలో ఉంది. మీకు కావలసినవన్నీ మీలోనే ఉన్నాయి. కానీ ఒకవేళ మిమ్మల్ని మీరు తెలుసుకోలేకపోతే... మీ దగ్గర ఉన్నవాటిని కూడా మీరు తెలుసుకోలేరు. కాబట్టి అన్నిటికన్నా ముందు 'నిన్ను నువ్వు తెలుసుకో'! మీలో ఉన్న సద్గుణాలను గుర్తించి, మీ జీవితాల్లో ముందడుగు వేయండి. ఏది ఏమైనా ఈ ప్రాపంచిక మాయలో పడి మైమరచిపోవద్దు. మీలోంచి వస్తున్న శ్వాస వేరెవరిదో కాదు... అది మీదే. అందులో దాగి ఉన్న ఆనందం కూడా వేరెవరిదో కాదు, మీ ఆనందమే. వీటన్నిటి విలువను గుర్తించండి.

# చలికాలం.. గుండె గజగజా!

చలి వాతావరణం మనిషినే కాదు.. గుండెను కూడా గజగజా వణికిస్తుంది. ఎందుకంటే..ఈ సమయంలో గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. చలికాలంలో గుండెపోటు కేసులు 30 శాతం పెరుగుతాయని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనం తేల్చింది. ఇక మనదేశంలోనూ.. శీతకాలంలో గుండెపోటు కేసులు 25 శాతం ఎక్కువగా సంభవిస్తాయని ఢిల్లీలోని ఎయిమ్స్ పరిశోధన వెల్లడించింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ఏటా ప్రపంచవ్యాప్తంగా 17.9 మిలియన్ల మంది గుండె సంబంధ సమస్యలతో మరణిస్తున్నారు. అందులోనూ, ఇతర కాలాలతో పోలిస్తే, చలికాలంలోనే ఎక్కువ హృదయ సంబంధ సమస్యలు తలెత్తుతున్నాయట. గతేడాది వారు నిర్వహించిన అధ్యయనం సందర్భంగా ఈ విషయాలను వెల్లడించారు. చలికాలంలో గుండెపోటు మరణాలకు గల కారణాలను వివరిస్తున్నారు.చలి వాతావరణంలో శరీరం వెచ్చగా ఉండేందుకు ప్రయత్నిస్తుంది. దీనివల్ల రక్తనాళాలు సంకోచించి.. గుండెకు రక్తసరఫరా తగ్గిపోతుంది. ఫలితంగా, గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. అలా.. గుండెపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈకాలంలో రక్తపోటు పెరగడం కూడా.. గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. ఉష్ణోగ్రతలు పడిపోవడం వల్ల ధమనులు కుంచించుకుపోయి.. ఇరుకుగా తయారవుతాయి. దాంతో, రక్తపోటు పెరిగి గుండెపై ఒత్తిడి పడుతుంది.ఇతర కాలాలతో పోలిస్తే.. చలికాలంలో మాంసాహారం ఎక్కువగా తినడం కూడా గుండెకు చేటు చేస్తుంది. శరీరంలో పెరిగే కొలెస్ట్రాల్‌రక్తనాళాల్లో పేరుకుపోయి గుండెపోటు వచ్చేలా చేస్తుంది.డయాబెటిస్, అధిక రక్తపోటు, ఊబకాయం వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారిలో ప్రమాదం మరింత ఎక్కువ.




# స్పెషల్ టెస్టులు అవసరమా?



మా పాపకు తొమ్మిది నెలలు. వారం క్రితం బాగా జ్వరం వచ్చింది. డాక్టర్ దగ్గరికి తీసుకుపోతే మందులు రాశారు. తగ్గలేదు. జ్వరం తప్ప జలుబు, దగ్గు వంటి వేరే ఇబ్బందులేవీ లేవు. మూత్రపరీక్ష చేయిస్తే యూరిన్ ఇన్ఫెక్షన్ ఉందని రిపోర్ట్ వచ్చింది. డాక్టర్ యాంటిబయాటిక్ మందులు ఇచ్చారు. అవి వాడిన తర్వాత జ్వరం పూర్తిగా తగ్గింది. పాప హుషారుగానే ఉంది. డాక్టర్‌కి చూపించినప్పుడు యూరిన్ ఇన్ఫెక్షన్ ఉంది కాబట్టి అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేయించమన్నారు. అది కూడా చేయించాం. ఆ తర్వాత మూత్రం వెనక్కి పోతుందనే సందేహం ఉంది.. కాబట్టి మరో స్కాన్ చేయాలంటున్నారు. నిజంగా అది అవసరమా?మీరు చెప్పిన వివరాల ప్రకారం మీ బిడ్డకు యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ (యూటీఐ) ఉంది. చిన్నపిల్లల్లో ఇలాంటి సమస్య ఉంటే ఇన్ఫెక్షన్ ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి అల్ట్రా సౌండ్ స్కాన్ చేస్తారు. ఈ స్కాన్ ద్వారా ఇన్ఫెక్షన్ కిడ్నీల్లో ఉందా? మూత్రనాళాల్లో ఉందా? కేవలం మూత్రాశయంలో ఉందా? అనేది తెలుస్తుంది. కొంతమందిలో అరుదుగా పుట్టుకతోనే మూత్ర విసర్జక వ్యవస్థ నిర్మాణంలో లోపాలు ఉంటాయి. అలాంటి సమస్యలు ఏవైనా ఉంటే అల్ట్రా సౌండ్ పరీక్షలో తెలుస్తాయి. ఈ పరీక్ష చేశారు. కాబట్టి మీ బిడ్డకు ఇన్ఫెక్షన్ ఎక్కడ ఉందో డాక్టర్‌కు తెలిసే ఉంటుంది.కానీ, ఆ ఇన్ఫెక్షన్‌కు కచ్చితమైన కారణం కూడా తెలియాలి. సాధారణంగా కిడ్నీలు రక్తాన్ని శుద్ధి చేసి నీరు, వ్యర్థాలను వడపోస్తాయి. కిడ్నీల్లో మూత్రం నాళాల ద్వారా కిందికి వచ్చి మూత్రాశయానికి చేరుతుంది. ఆ మూత్రాశయం నుంచి జననాంగంలోని మూత్రనాళం ద్వారా బయటికి పోతుంది. కొంతమంది పిల్లల్లో పుట్టుకతోనే మూత్ర విసర్జన సమస్య ఉంటుంది. మూత్రాశయం నుంచి వ్యతిరేక దిశలో మూత్రం ప్రయాణిస్తుంది. వెసికో యూరెటెరిక్ రిఫ్లక్స్ అంటాం.ఈ సమస్య ఉన్నట్టయితే బిడ్డకు యూరిన్ ఇన్ఫెక్షన్ తగ్గినా తర్వాత రాకుండా ఉండేందుకు కూడా కొద్ది మోతాదులో యాంటిబయాటిక్ మందులు వాడాల్సి ఉంటుంది. దాదాపు రెండు సంవత్సరాల వయసు వరకు వాడాలి. రెండేళ్ల వయసు దాటిన తర్వాత సమస్య ఉన్నదీ, లేనిదీ మెచ్యురేటింగ్ సిస్టో యురెథ్రోగ్రామ్ (ఎంసీయూజీ) పరీక్ష ద్వారా తెలుసుకుంటారు. మూత్రం వచ్చే మార్గంలో ట్యూబ్ పెట్టి, రంగు నీటిని అందులోకి పంపుతారు.

ఆ నీరు మూత్రనాళంలో దిగువకు కాకుండా పైకి ప్రయాణిస్తే ఎంసీయూజీ పరీక్షలో గుర్తించవచ్చు.మీ పాపకు బహుశా ఎంసీ యూజీ పరీక్ష చేయాలని వైద్యులు సూచించి ఉండవచ్చు. ముందు బిడ్డకు వెసికో యురెటెరిక్ రిఫ్లక్స్ సమస్య ఉందా? లేదా? తెలుసుకోవాలి. ఉంటే యాంటి బయాటిక్ మందులు వాడి సమస్యను తగ్గించుకోవచ్చు. యూరిన్ ఇన్ఫెక్షన్ రాకుం డా బిడ్డకు నీళ్లు బాగా తాగించాలి. న్యాపీ వాడుతున్నట్లయితే సమయానికి మార్చాలి. న్యాపీ తీసిన తర్వాత వెనక భాగం తర్వాత ముందు భాగం శుభ్రం చేయకుండా, ముందు భాగం నుంచి వెనక్కి శుభ్రం చేయాలి.

# గ్రీన్ టీ తాగుతున్నారా..!



బ్లాక్ టీ కంటే గ్రీన్ టీ తాగడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఒక కప్పు వేడినీళ్లలో ఓ గ్రీన్ టీ బ్యాగ్ లేదా కొన్ని గ్రీన్ టీ ఆకులు, రెండు పుదీనా లేదా తులసి ఆకులు వేసి మూతపెట్టి రెండు నిమిషాలు అలాగే ఉంచాలి. తరవాత ఒక చెంచా నిమ్మరసం, ఒక చెంచా తేనె కలిపితే గ్రీన్ టీ తయారవుతుంది. దీనిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం!పని ఒత్తిడితో అలసిపోయినపుడు ఓ కప్పు గ్రీన్ టీ తాగితే దానిలోని థయమిన్ సమ్మేళనం ప్రభావవంతంగా పనిచేసి ఆందోళనను తగ్గిస్తుంది. మధుమేహం, రక్తపోటు సమస్యలను నివారిస్తుంది.తరచూ గ్రీన్ టీ తాగడం వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుంది. న్యూరోడీజెనరేటివ్ సమస్యలు రావు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రతలను పెంచి అల్జీమర్స్, పార్కిన్సన్స్ వ్యాధులను అరికడుతుంది.ప్రతిరోజూ ఉదయాన్నే గ్రీన్ టీ తాగుతూ ఉంటే ఎముకలు, కీళ్లు బలోపేతమవుతాయి. ఆస్టియోపొరాసిస్ వ్యాధి రాదు.గ్రీన్ టీలోని పాలి ఫెనాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు... చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. కళ్ల కింద, చర్మం మీద ముడతలు రాకుండా చేస్తాయి. శిరోజాల కుదుళ్ల గట్టిపడేలా సహకరిస్తాయి. చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించి గుండె జబ్బుల నుంచి రక్షిస్తాయి.రోజుకు రెండుసార్లు గ్రీన్ టీ తాగుతూ ఉంటే దానిలోని కెటాచిన్లు... శరీరంలోని అదనపు కేలరీలను వేగంగా కరిగిస్తాయి. దీంతో శరీర బరువు క్రమంగా తగ్గుతుంది.తేనె, పంచదార కలుపుకోకుండా గ్రీన్ టీ తాగితే అందులోని యాంటీ బ్యాక్టీరియల్స్.... దంతక్షయం, చిగుళ్ల వ్యాధులు, నోటి దుర్వాసన, నోటి క్యాన్సర్ లాంటి సమస్యలను నివారిస్తాయి.


# మేకప్.. ప్యాకప్!

**అందంగా కనిపించాలని అందరూ కోరుకుంటారు. అందుకోసం 'మేకప్'ను ఆశ్రయిస్తుంటారు. రకరకాల క్రీములు, పౌడర్లతో ముఖానికి మెరుగులు దిద్దుకుంటారు. పెద్దల మాటేమో గానీ, ఇప్పుడు చిన్నారులు కూడా 'మేకప్' రాగం ఎత్తుకుంటున్నారు. అయితే, ఇందుకోసం వాడే ఉత్పత్తుల్లో ఉండే రసాయనాలు.. పిల్లలకు ఇబ్బందులు తెచ్చిపెడతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే, పిల్లలకు మేకప్ వేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.సాధ్యమైనంత వరకూ పిల్లలకు మేకప్ వేయకపోవడమే మంచిది. ఒకవేళ పిల్లల నృత్య ప్రదర్శనలు, స్కూల్‌డే లాంటి కార్యక్రమాల్లో తప్పనిసరిగా మేకప్ వేయాల్సి వచ్చినప్పుడు.. పూర్తిగా సహజసిద్ధమైన ఉత్పత్తులనే ఎంచుకోవాలి.**

వాటిని కూడా తక్కువ మోతాదులోనే వాడుకోవాలి. ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్‌ను గుర్తిస్తే.. వెంటనే మేకప్ తొలగించాలి.పిల్లలు అడుగుతున్నారని ఫౌండేషన్ దగ్గర్నుంచీ మొదలుపెట్టాల్సిన అవసరం లేదు. ఏదో పైపైన వేస్తే చాలు.మేకప్ వేయడంతోనే కాదు.. దాన్ని సరైన సమయంలో తుడిచేయడంపైనా శ్రద్ధపెట్టాలి. పిల్లలు పడుకున్నారనో.. బిజీగా ఉన్నారనో అశ్రద్ధ చేయొద్దు.'ఒకటి – రెండు సార్లే కదా!' అని.. పిల్లల కోసం నాసిరకం ఉత్పత్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయవద్దు. పేరున్న బ్రాండ్లకే ప్రాధాన్యం ఇవ్వాలి.వాడాలనుకున్న ఉత్పత్తులను ముందుగా వారి చేతులు, కాళ్ల చర్మంపై పరీక్షించాలి. క్రీములు, పౌడర్లు అప్లయి చేసినప్పుడు దద్దుర్లు రావడం, చర్మం ఎర్రబడటం గమనిస్తే.. వెంటనే కడిగేయాలి.ఇక పిల్లలకు ఐలైనర్, మస్కారా, లిప్‌స్టిక్స్ లాంటివి అస్సలు పెట్టొద్దు.గడువు తీరిన ఉత్పత్తులపైనా ఓ కన్నేసి ఉంచాలి. రెండుమూడు నెలల సమయం ఉన్నా.. వాటిని వాడకపోవడమే మంచిది.కొందరు పిల్లల చర్మం మరీ సెన్సిటివ్‌గా ఉంటుంది. అలాంటివారికి మేకప్ వేసేటప్పుడు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలి.



# చెత్తని పక్కాగా తుడిచేద్దాం




ఒకేసారి పెద్ద సంఖ్యలో ఫొటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు షేర్ చేస్తుంటాం. దీంతో వాట్సాప్ వినియోగదారులకు స్టోరేజ్ సమస్యలు రావడం చాలా సహజం. ముఖ్యంగా గ్రూప్ చాట్‌లు, అనవసరమైన ఫార్వర్డ్ మెసేజ్‌లు స్టోరేజ్ ఫుల్ అయ్యేలా చేస్తాయి. ఫలితంగా ఫోన్ పనితీరు మందగిస్తుంది. కొత్త ఫైల్స్ స్టోర్ చేయడానికి స్థలం ఉండదు.వాట్సాప్ స్టోరేజ్‌ను సమర్థంగా నిర్వహిస్తే.. సగం సమస్య పరిష్కారం అయినట్టే. ఇందుకోసం మొదట మీ మొబైల్లో వాట్సాప్ ఓపెన్ చేసి, సెట్టింగ్స్‌కు వెళ్లండి. అక్కడ స్టోరేజ్ అండ్ డేటాను ఎంచుకోవాలి. అందులో మేనేజ్ స్టోరేజ్ ఆప్షన్‌ను ట్యాప్ చేయాలి. అప్పుడు 'లార్జ్ ఫైల్స్', 'ఫార్వర్డ్ మెనీ టైమ్స్' కేటగిరీలు చూడొచ్చు. ఫైల్స్‌ను త్వరగా గుర్తించడానికి లార్జెస్ట్ ద్వారా సార్టింగ్ చేయండి.ఎక్కువ స్థలం ఆక్రమిస్తున్న ఫైళ్లను సులభంగా గుర్తించవచ్చు. మీరు తొలగించదలచిన ఫైల్‌ను ఎంచుకుని, డిలిట్ చేసేయొచ్చు. అలాగే, గ్రూప్‌లోని మెసేజ్‌లన్నీ ఒకేసారి క్లియర్ చేయడానికి, ప్రత్యేక చాట్ క్లీనప్ ఆప్షన్‌ను కూడా వినియోగించుకోవచ్చు.

## తర్వాత చూద్దాంలే అనుకుంటే..




టైమ్‌పాస్‌కి మాత్రమే కాకుండా అన్ని అవసరాలకు తగిన కంటెంట్‌ని యూట్యూబ్‌లో నిత్యం చూస్తుంటాం. కానీ, కొన్నిసార్లు చూడటానికి టైమ్ ఉండదు. అలాంటప్పుడు ఏం చేస్తారు? ఆయా వీడియోలను లింక్‌లను కాపీ చేసి విండోస్ ఉన్న స్టిక్కీ నోట్స్‌లోనో.. మరెక్కడైనా సేవ్ చేసి పెట్టుకుంటున్నారా? అంత కష్టపడక్కర్లేదు. యూట్యూబ్ ప్రత్యేకంగా 'వాచ్ లేటర్' అనే ఫీచర్‌ను అందిస్తున్నది. చాలామంది పెద్దగా గమనించరు. దీంతో చాలా సులభంగా వీడియోలను బుక్ మార్క్ చేసి పెట్టుకోవచ్చు. డెస్కటాప్ లేదా మొబైల్ యాప్‌లో ఈ ఫీచర్‌ను సులభంగా ఉపయోగించవచ్చు. సేవ్ చేయాలనుకున్న వీడియోను ఓపెన్ చేసిన తర్వాత కనిపించే మూడు చుక్కల ఐకాన్ (మెనూ)పై క్లిక్ చేసి 'సేవ్ టు ప్లేలిస్ట్' ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అక్కడ 'వాచ్ లేటర్ చెక్ బాక్స్‌ను ట్యాప్ చేయడం ద్వారా ఆ వీడియోను సేవ్ చేసుకోవచ్చు.ఇలాగే, మొబైల్ యాప్‌లో కూడా 'సేవ్' బటన్ ట్యాప్ చేసి 'వాచ్ లేటర్' ఎంపిక చేయడం ద్వారా వీడియోలు జాబితాలో చేరతాయి. ఇలా సేవ్ చేసిన వీడియోలను 'వాచ్ లేటర్' ప్లేలిస్ట్‌లో చూసేందుకు డెస్క్‌టాప్‌లో ఎడమవైపు ఉన్న హాంబర్గర్ మెనూలో 'వాచ్ లేటర్' ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. మొబైల్ యాప్‌లో, హోంపేజీలో కింద ఉన్న లైబ్రరీ ట్యాబ్ ద్వారా 'వాచ్ లేటర్' ప్లేలిస్ట్‌కు చేరుకోవచ్చు. ఈ ఫీచర్ ద్వారా వినియోగదారులకు వీడియోల లింక్‌ను కాపీ చేసి భద్రపర్చుకోవాల్సిన అవసరం ఉండదు.

# 75 చాలెంజ్!

**ఇప్పుడంతా.. '75 హార్డ్ చాలెంజ్' ట్రెండ్ కొనసాగుతున్నది. 2025 నూతన సంవత్సర తీర్మానాల్లో.. ఇప్పుడిదే వైరల్‌గా మారింది. దీని గురించి కొత్తగా వింటున్నవారు మాత్రం.. '75 హార్డ్ చాలెంజ్' అంటే ఏమిటి? దీని నియమాలేంటి? దీన్ని కొనసాగించడం వల్ల కలిగే లాభాలేంటి? నష్టాలేంటి? అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. ఈక్రమంలో '75 హార్డ్ చాలెంజ్' గురించి వ్యాయామ నిపుణులు ఇలా వివరిస్తున్నారు.'75 హార్డ్ చాలెంజ్'లో కఠిన నియమాలను పాటించాల్సి ఉంటుంది. అందులో ప్రధానమైనది.. 75 రోజులపాటు ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలి. జంక్‌ఫుడ్‌కు, మద్యానికి దూరం పాటించాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా రోజుకు రెండుసార్లు చొప్పున 45 నిమిషాలపాటు వ్యాయామం చేయాలి.**

ఈ రెండు వ్యాయామాల్లో ఒకటి కచ్చితంగా ఇంటి బయటే చేయాల్సి ఉంటుంది. పార్క్, జిమ్, ఆరుబయట ప్రదేశాలను ఎంచుకోవచ్చు. రోజూ మూడు లీటర్ల మంచినీళ్లు తాగాలి. ప్రతిరోజూ కనీసం 10 నిమిషాలపాటు ఒక నాన్ ఫిక్షన్ పుస్తకం చదవాలి. కొంచెం కష్టమైనా.. ఇష్టంగా ఫాలో అయిపోతే మానసికంగా, శారీరకంగా ఎంతో మార్పు కనిపిస్తుందని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు.అంతేకాదు.. ఈ చాలెంజ్‌లోకి దిగినవారిలో చాలామంది.. 75 రోజులు పూర్తయినా ఈ నియమాలను కొనసాగిస్తూనే ఉన్నారట. ప్రతిరోజూ వ్యాయామం చేయడం, ఆహార అలవాట్లు మెరుగుపడటం, పుస్తకాలు చదివే పద్ధతిలోనూ వారు చాలా మార్పులు గమనిస్తున్నారట. 75 రోజులపాటు ఫాలో కావడం వల్ల.. ఈ చాలెంజ్ ప్రభావాలు త్వరగా వదిలిపోవని నిపుణులు చెబుతున్నారు. బయటి ఆహారాన్ని మానేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు డబ్బుకూడా ఆదా అవుతుందని అంటున్నారు. ఇక పుస్తకాలు చదవడం.. ఆలోచనా విధానంలో మార్పులు తీసుకొస్తుంది. ఇలా.. ఇష్టపడి చేస్తే చాలెంజ్‌ను పూర్తి చేయడంతోపాటు దీర్ఘకాలంపాటు కొనసాగించవచ్చని సలహా ఇస్తున్నారు.





# పోయాం మోసం.. అనొద్దంటే..

జేబులో పర్సులు ఉండటం లేదు.. నోట్లు పెట్టుకోవడం ఎప్పుడో మానేశాం. అంతా ఫోన్‌తోనే.. డిజిటల్ వాలెట్‌లు దున్నేస్తున్నాయ్. యూపీఐ చెల్లింపులు పరిపాటిగా మారిపోయాయ్. స్కాన్ చేయడం.. ఖుషీగా సాగిపోవడం!! అంతా బాగానే ఉందిగానీ.. ఈ స్మార్ట్ పేమెంట్ల వెనుక జరుగుతున్న మోసాల సంగతేంటి?

మహేశ్‌ది వరంగల్. తను చేసిన హస్తకళాకృతులను ఆన్‌లైన్ ద్వారా అమ్ముతుంటాడు. ఓ వ్యక్తి పెద్ద ఆర్డర్ ఇస్తూ, UPI స్క్రీన్‌షాట్లు పంపాడు. కోరిన వస్తువులు డెలివరీ చేశాడు మహేశ్. ఆ తర్వాత ఆర్డర్ ఇచ్చిన వ్యక్తి చేసిన చెల్లింపులు నకిలీవని తెలిసింది. అప్పటికే, రమేశ్ లక్ష రూపాయల నష్టం చవిచూశాడు. చెప్తూ వెళ్తే ఇలా చోటు చేసుకుంటున్న నకిలీ పేమెంట్లనే 'జంప్ పేమెంట్ స్కామ్' అంటున్నారు. ఇప్పుడిదో ట్రెండింగ్ మోసం. డిజిటల్ చెల్లింపులు ఇబ్బడిముబ్బడిగా పెరగడమే దీనికి ప్రధాన కారణం.

### ఉన్నదీ హాంఫట్!

ఇలాంటి స్కామ్‌లు తెలివిగా సాగుతున్నాయి. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. మోసానికి గురవ్వడం ఖాయం. స్కామర్లు తాము పెద్ద కస్టమర్లుగా పరిచయం చేసుకుంటారు. భారీ ఆర్డర్ ఇస్తారు. పేమెంట్ చేశామని నకిలీ స్క్రీన్‌షాట్లు, రసీదులు పంపుతారు. 'పొరపాటున ఎక్కువ డబ్బు పంపించాం, దయచేసి ఆ డబ్బు వెనక్కి పంపండి' అని మర్యాదగా అడుగుతారు. బాధితులు వారి మాటలు నమ్మి డబ్బు వెనక్కి పంపేస్తారు. వాళ్లు పంపామని చెప్పిన డబ్బు కేవలం స్క్రీన్‌షాట్‌పైనే ఉంటుంది కానీ, ఆ మొత్తం మీ ఖాతాలో జమ కాదు. ఈ విషయం తెలియక వాళ్లు ఎక్కువగా పంపామని చెప్పిన మొత్తం తిరిగి చెల్లించేసి చేతులు కాల్చుకుంటాం అన్నమాట. అకౌంట్ వెరిఫై చేస్తే వాళ్ల తాలూకు ఎలాంటి లావాదేవీలూ కనిపించవు. ఎలాంటి రుజువులూ ఉండవు. మీరు పోగొట్టుకున్న డబ్బు వివరాలు మాత్రమే కనిపిస్తాయి. అప్పుడుగానీ మీరు మోసపోయారని అర్థం కాదు.

### అవగాహన అవసరం

ఈ జంప్ డిపాజిట్ మోసాలను ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం. అందుకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంచుకోవాలి. ఫోన్‌కి వచ్చే మెసేజ్‌లు.. వాట్సాప్‌కి వచ్చే స్క్రీన్‌షాట్‌లను నిజం అని నమ్మొద్దు. వాటిని ఎవరైనా పంపేందుకు ఆస్కారం ఉంటుంది అనే లాజిక్‌ని డెవలప్ చేసుకోవాలి. అప్పుడు ఎవరైనా స్క్రీన్‌షాట్, మెసేజ్ పంపి మీకు డబ్బులు వచ్చేశాయని చెబితే నమ్మరు. మీ ఖాతాలో నిజంగా డబ్బు క్రెడిట్ అయిందో, లేదో బ్యాంకు స్టేట్‌మెంట్ ద్వారా చెక్ చేసుకోవాలి. మీకు వచ్చిన మెసేజ్ బ్యాంకు అధికారిక సందేశమో కాదో చూసుకోవాలి. అప్పుడే.. ఇలాంటి జంప్ స్కామర్ల బారినపడకుండా ఉండగలం.

### రక్షణ ఎలా?

**వాస్తవాలు ధ్రువీకరించాలి:** స్క్రీన్‌షాట్లు లేదా మెసేజ్‌లపై నమ్మకం పెట్టుకోవద్దు. బ్యాంకు యాప్‌లో గానీ, వెబ్‌సైట్‌లో గానీ.. మీ ఖాతా చూశాకే ఆ పేమెంట్‌ను నమ్మండి. స్క్రీన్‌షాట్లు, మెసేజ్‌లు జనరేట్ చేయడం ఈ డిజిటల్ జమానాలో తేలిక అని గ్రహించాలి. అంతేకాదు, బ్యాంకు అఫీషియల్ ట్రాన్‌సాక్షన్ స్క్రీన్‌షాట్ తీయడం సాధ్యం కాదనే విషయాన్ని గుర్తెరగాలి.పదేపదే అడిగారా..: స్కామర్లు సాధారణంగా ఎక్కువగా ఒత్తిడి చేస్తారు. 'త్వరగా డబ్బు పంపించాలి' అని అడుగుతుంటారు. ఇలా పదేపదే కాల్స్ చేస్తున్నారంటే.. కచ్చితంగా వాళ్లు స్కామర్లే అని గుర్తించాలి.

**తస్మాత్ జాగ్రత్త:** మీరేదైనా వ్యాపారం చేస్తున్నట్టయితే.. చెక్కులు గానీ, పెద్దమొత్తంలో లావాదేవీ గానీ బ్యాంకు నుంచి క్లియరెన్స్ వచ్చే వరకు వేచి ఉండటం చాలా అవసరం. బ్యాంకు అప్లికేషన్ల ద్వారా అధికారిక నోటిఫికేషన్లను మాత్రమే నిజం అని నమ్మండి. గిఫ్ట్‌కార్డులు లేదా ఇతర అనుమానాస్పద పద్ధతుల ద్వారా డబ్బు తిరిగి పంపాలని అడిగితే, జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే.. డబ్బు పోగొట్టుకున్న బాధితులు ఆయా ప్లాట్‌ఫామ్‌లలో పంపినవాటిని ఆధారాలుగా చూపలేరు.

### సమస్యను ఎవరికి రిపోర్ట్ చేయాలి?

అవగాహన లేక మోసపోయాం అని చింతిస్తూ కూర్చోవద్దు. ఆర్థిక నష్టం జరిగిన వెంటనే బ్యాంకుకు సమాచారం ఇవ్వండి. ఒకవేళ మీరు అఫీషియల్‌గానే బ్యాంకుల నుంచి డబ్బు పంపి ఉంటే స్టేట్‌మెంట్స్‌ని రుజువులా చూపొచ్చు. అలా కాకుండా మీరేదైనా గిఫ్ట్‌కార్డుల్ని పంపితే.. వాటికి బ్యాంకులు బాధ్యత వహించవు. తర్వాత సైబర్ క్రైమ్ సెల్‌లో ఫిర్యాదు చేయడం అవసరం. అందుకు https://www.cybercrime.gov.in సైట్‌ని చూడండి. టోల్ ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేసి కూడా ఫిర్యాదు చేయొచ్చు. UPI పేమెంట్ సమస్యల కోసం NPCI పోర్టల్ ద్వారా కూడా కంప్లయింట్ చేయొచ్చు. అయితే మీరు ఎలాంటి ఫిర్యాదు చేయడానికైనా రుజువులు అవసరం. అందుకే.. మీరే చేసిన చెల్లింపులకు సంబంధించిన స్క్రీన్‌షాట్లు, ఇతర మెసేజ్‌లను భద్రపరుచుకోండి.

### ఇతర యూపీఐ కస్టమర్ కేర్ నెంబర్లు..

**భీమ్ యూపీఐ కస్టమర్ కేర్ నెంబర్: 1800-120-1740,** మెయిల్ ఐడీ: bhim@npci.org.in

**గూగుల్ పే కస్టమర్ కేర్ నెంబర్: 1800-419-0157,** మెయిల్ ఐడీ: support-in@google.com

**ఫోన్ పే కస్టమర్ కేర్ నెంబర్: 080-68727374 / 022-68727374, మెయిల్ ఐడీ:** support@phonepe.com

**పేటీఎం కస్టమర్ కేర్ నెంబర్: 0120-4456-456, మెయిల్** ఐడీ: care@paytm.com

**అమెజాన్ పే కస్టమర్ కేర్: 1800-419-7355, మెయిల్** ఐడీ: cs-reply@amazon.in

## స్మార్ట్‌ఫోన్ మెయింటేన్ చేస్తే చాలదు..

# స్మార్ట్‌గా ఆలోచించాలి..

**ట్రూకాలర్ లాంటి యాప్స్‌తో అలెర్ట్‌గా ఉన్నా.. అన్‌నోన్ నంబర్లు ఎత్తొద్దని వ్రతం పూనినా.. తెలియని ఫోన్ నంబర్లను బ్లాక్ చేస్తున్నా.. 'కాల్'నాగులకు కళ్లెం పడటం లేదు. ఎంత అవాయిడ్ చేసినా కొత్త నంబర్ల నుంచి కాల్స్ పరంపర కొనసాగుతూనే ఉంటున్నది. పొరపాటున ఎత్తామా.. పోలీసులమనీ, బ్యాంకు అధికారులమనీ నమ్మబలికి కాటు వేస్తున్నారు. టెలికామ్ సంస్థ ప్రతినిధులమని చెప్పి సిమ్‌కార్డు రద్దు చేస్తున్నామనీ మోసానికి తెగబడుతున్నారు. చాలావరకు ఇలాంటి కాల్స్ ఎక్కువగా విదేశాల నుంచే వస్తుంటాయి. వారి మాటలను నమ్మిన వాళ్లను నట్టేట ముంచడమే ఫేక్‌కాలర్స్ లక్ష్యం. వినియోగదారులను ఒత్తిడిలోకి నెట్టి.. వ్యక్తిగత వివరాలను సేకరించి, ఆర్థిక మోసాలకు పాల్పడటం వారికి వైకుంఠపాళి ఆడినంత ఈజీ! ఈ ఉచ్చులో పడకుండా ఉండాలంటే ఇలా చేయండి..**

స్మార్ట్‌ఫోన్
మెయింటేన్ చేస్తే చాలదు.. స్మార్ట్‌గా ఆలోచించాలి కూడా! మనం తెలియని వ్యక్తికి ఫోన్ చేసి ఎప్పుడైనా మీ ఖాతా వివరాలు చెప్పమని అడుగుతామా! అడగం కదా!! కానీ, మనకు ఎవరైనా ఫోన్ చేసి అవే వివరాలు అడిగితే సందేహించకపోతే తప్పు మీదే అవుతుంది కదా!! అంతెందుకు ఏదైనా నేరం జరిగితే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాకే యాక్షన్‌లోకి దిగుతారు. అంతేకానీ, ఫోన్ చేసి 'మీ పేరు మీద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నామనీ, క్రైమ్ చేశారనీ' చెప్పరు. అలా ఎవరైనా బెదిరిస్తే.. అది ముమ్మాటికీ ఫేక్ కాల్ అని నిర్ధారణకు రావాలి. వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేయాలి. అక్కడితో ఆగిపోకుండా.. పోలీసులకు సమాచారం అందించాలి.

### ఎలా జాగ్రత్తపడాలి?

గుర్తు తెలియని నంబర్ నుంచి కాల్ వచ్చింది అనుకుందాం! ఆ ఫోన్ చేసింది ఫేక్‌రాయుడు అయితే.. ఆ వ్యక్తి మాటల్లో అర్జెంట్.. క్రిటికల్ అనే పదాలు ఎక్కువగా వినిపిస్తాయి. మిమ్మల్ని ఒత్తిడికి గురి చేసి.. మీరు వాళ్ల ట్రాప్‌లో పడ్డారని అనిపించగానే డబ్బులు డిమాండ్ చేయడం మొదలుపెడతారు. మీరు మళ్లీ ఆలోచనలో పడుతున్నారన్న అనుమానం రాగానే హద్దు మీరి మాట్లాడుతుంటారు. బెదిరింపులకు పాల్పడతారు. ఇవన్నీ గమనించి వాళ్లు నకిలీ అని అంచనాకు రావొచ్చు. వీరిని జాగ్రత్తగా డీల్ చేయాలి. వ్యక్తిగత వివరాలను అడిగితే స్పందించొద్దు. ఓటీపీ అడిగితే చెప్పొద్దు. ఆధార్ వివరాలు అస్సలు ఇవ్వొద్దు. ఈ విషయాలు మీరు పాటించడం మాత్రమే కాదు.. మీ ఇంట్లో ఫోన్ వాడుతున్న పెద్దలకూ చెప్పండి. ఈ రకమైన మోసాల పట్ల అవగాహన కల్పించండి. ఈ తరహా కాల్స్ నంబర్లను ట్రాకింగ్ యాప్‌లతో బ్లాక్ చేయండి. అవసరమైతే 1930కి ఫిర్యాదు చేయండి. సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయండి.

వీటి సాయం తీసుకోండి

నకిలీ ఫోన్ కాల్స్, సందేశాలు, ఆన్‌లైన్ మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి ప్రత్యేకమైన వెబ్‌సైట్లు అందుబాటులో ఉన్నాయి. సైబర్ నిపుణుల సిఫారసుల ప్రకారం ఈ వేదికలు ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి.

సంచార్ సాథి (DOT): https://sancharsaathi.gov.in/sfc/
నకిలీ ఫోన్ నంబర్లు, సందేశాలు, ఇతర టెలికాం మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి ఈ వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది.

సైబర్ క్రైమ్ వెబ్‌సైట్ (MHA): https://cybercrime.gov.in/
ఏవైనా ఫోన్ నెంబర్లు, ఈమెయిల్స్ ఫేక్ అనిపిస్తే.. ఆ మోసాలపై ఫిర్యాదు చేయడానికి ఈ ప్లాట్‌ఫామ్ సాయపడుతుంది.

స్పామ్ కాల్స్ నివారణ (TRAI): https://trai.gov.in/
వ్యాపార సంబంధిత అనవసర కాల్స్, సందేశాల్ని నివారించేందుకు ఇక్కడ ఫిర్యాదు చేయవచ్చు.

రిపోర్ట్ ఇంటర్నేషనల్ ఫేక్ కాల్స్ (RICWIN): https://sancharsaathi.gov.in/InternationalCall/
భారత నంబర్‌తో వస్తున్న అంతర్జాతీయ ఫేక్‌కాల్స్ గురించి సమాచారాన్ని అందించవచ్చు.

సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహన కోసం.. రిపోర్ట్ చేసేందుకు https://www.endnowfoundation.org/how-to-report-on-social-media/ సైట్‌ని చూడొచ్చు.

నకిలీ కాల్స్ గుర్తించడం ఎలా?

ఎన్నడూ చూడని నంబర్ అనిపిస్తే అనుమానించాలి. ఫోన్ నంబర్‌లో 10 అంకెలు లేకపోయినా, నంబర్‌కు ముందు +91 కనిపించకపోయినా.. అది ఫేక్ కాల్ అయి ఉండొచ్చు.

మాటల్లో మిమ్మల్ని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటే.. వాళ్లు సైబర్ మోసగాళ్లని అనుమానించండి. 'బ్యాంకు అకౌంట్ బ్లాక్ చేస్తామనీ, అరెస్ట్ వారెంట్ ఇష్యూ చేస్తామనీ' అన్నారంటే ఫేక్‌గాళ్లని డిసైడ్ అవ్వండి.

ట్రాప్‌లో మిమ్మల్ని ఇరికించామని ఓ అంచనాకు వచ్చాక.. తక్షణమే డబ్బులు పంపాలని డిమాండ్ చేస్తారు. లింకులు పంపడం లేదా ఆన్‌లైన్ పేమెంట్స్ కోసం ఒత్తిడి చేస్తారు. అప్పుడైనా అలెర్ట్ కావాల్సిందే!

స్పష్టత లేని సమాచారంతో మీ ముందుకు వస్తారు. వాళ్లు మాట్లాడే భాషకూ, చెప్పిన ప్రొఫెషన్‌కూ పొంతన ఉండదు. కొన్నిసార్లు వాళ్ల మాటల్లో తప్పులు దొర్లుతాయి. అలాంటప్పుడైనా ఆ కాల్ చేసింది మోసగాడు (ఫ్రాడ్‌స్టర్) అని అప్రమత్తం కావాలి.



## బుద్ధ పూర్ణిమను పురస్కరించుకొని
# పురోహితులకు నూతన వస్త్రాలు అందజేత





**హైదరాబాద్/ విద్యానగర్ మే 13 (సాక్ష్యం న్యూస్)** బుద్ధ పూర్ణిమను పురస్కరించుకుని సోమవారం సాయంత్రం శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి విద్యానగర్ లో పురోహితులకు నూతన వస్త్రాలను, చెప్పులను, గొడుగులు, మంచి నీళ్ల సీసాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాలపర్తి సంధ్యారాణి మాట్లాడుతూ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము వైశాఖ మాసంలో పేదలకు, అర్చకులకు వీటిని అందచేస్తామని మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక ఇతర సేవా కార్యక్రమాలు కూడా చేస్తామని అన్నారు. మన ఆచారాలు ముందు తరాలవారికి తెలియాలని, అందుకు విశేషమైన రోజులలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శ్రీ అకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి తెలియచేశారు. ఈ కార్యక్రమం లో వేణు గీతిక, రమణ, ముక్కమాల భవాని ప్రసాద్, హైమవతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను
# పరామర్శ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త జీలుకర రాంచంద్రు ఇటీవల మృతిచెందగా మంగళవారం రోజున విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రఘాడ సానుభూతిని తెలిపారు. అనంతరం: కొడకండ్ల మండలం ఏడునుతాల గ్రామంలో బొల్లోజు సోమలక్ష్మి గారు ఇటీవల మృతిచెందగా మంగళవారం రోజున వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడసానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, గ్రామ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, ఉన్నారు.

# టీడీపీ కోదాడ రూరల్ మండల కమిటీ ఎన్నిక






**కోదాడ మే 13 (సాక్ష్యం)** టీడీపీ నియోజకవర్గ ఎన్నికల కమిటీ పరిశీలకులుగా నాతాళ్ల రామ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కోదాడ రూరల్ మండల కమిటీ ఎన్నిక జరిగినది. కోదాడ నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా రెపరెపలాడించాలని రామిరెడ్డి అన్నారు నూతల మండల అధ్యక్షులుగా పిట్టల శోభన్ బాబు ప్రధాన కార్యదర్శి గా వేమూరి యోగేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అర్గనైజే మాజీ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు. ప్రభాకర్ బయ్యా నారాయణ. కొల్లు నరసయ్య. గుండు నాగేశ్వరావు సాతులూరు గురవయ్య. చేపల శ్రీను. పల్లపు నాగేశ్వరరావు. ఉపగండ్ల శ్రీనివాసరావు . జనపనేని కృష్ణ. బూరుగడ థామస్. కొలు సత్యనారాయణ. ఏటుకూరు సురేష్. కొత్త నరేష్ రెడ్డి. కోదాడ రేవంత్ రెడ్డి. ముంద్రా నరేష్. కొల్లు వెంకటేశ్వరావు. షేక్ బాబా షర్ఫుద్దీన్. సోమపొంగ సహదేవ్. ప్రసాద్. వేమూరి సురేష్. షేక్ హబీబ్. గుంటుపల్లి శ్రీనివాసరావు. వేమూరు నరసింహారావు. పాల్గొన్నారు

# డాక్టర్ అశోక్ అభినందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 13 (సాక్ష్యం న్యూస్)** గత మూడు దశాబ్దాలుగా, రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యా, వైద్యం, ఆరోగ్యం ,యువత, స్త్రీల సాధికారత, విద్యార్థుల కోసం నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ పరికిపండ్ల అశోకుని ఢిల్లీలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఢిల్లీలోని జనపద ప్రాంతం లోని అశోక్ నగర్ లో ఉన్న కేంద్ర మంత్రి నివాసానికి వెళ్లిన అశోక్, తాను చేస్తున్న కార్యక్రమాలను కేంద్ర మంత్రి కి వివరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సామాజి కార్యక్రమాలు చేయాలని, సరియైన సమయంలో సముచిత గుర్తింపు లభిస్తుందని అన్నారు.

## టీక్యా తండా గ్రామంలో దుర్గమ్మ తల్లి
# వేడుకలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్
### – అనుమాండ్ల ఝాన్సి రెడ్డి రాజేందర్ రెడ్డి



**సాక్ష్యం న్యూస్ మే 13 తొర్రూరు ప్రతినిధి** తొర్రుర్ మండలంలోని టీక్యా తండా గ్రామంలో గిరిజనుల ఆరాధ్యదైవమైన దుర్గమ్మ తల్లి వేడుకలో పాల్గొనిన పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిననంతరం వారు మాట్లాడుతూ... గిరిజనుల ఆరాధ్యదైవమైన దుర్గమాతను దర్శించుకోవడం తనకెంతో ఆనందంగా ఉన్నదని ఈ సంవత్సరం నియోజకవర్గ ప్రజలందరినీ సుభిక్షంగా కాపాడాలని,పాడి పంటలు చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బ్లాక్, మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జనగామ మండల అధ్యక్షుడి
# ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కొమ్మూరి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి మంగళవారం రోజున వారి నివాసం గోపిరాజ్ పల్లి కి వెళ్లి వారి ఆరోగ్యపరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వారివెంట జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజ్ గౌడ్,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,మాజీ కౌన్సిలర్లు మేడ శ్రీనివాస్, డైరెక్టర్ నామాల శ్రీనివాస్,జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు శివరాత్రి కుమార్,సెవదల్ నాయకులు శేఖర్ యాదవ్,నర్మెట మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ నాయకులు పిడుగు రమేష్,రఘు, అనిల్,అరవింద్,గోపిరాజ్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కడకంచి కొమురయ్య,కాంగ్రెస్ నాయకులు మురళి,శ్రీధర్,సుదర్శన్,రవి,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల నర్సిరెడ్డికి 2,50,000.రూ. ఎల్ఓసి
## అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ నియోజకవర్గం మంగళవారం రోజున గోపరాజుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల నర్సిరెడ్డి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా, స్థానిక జనగామ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ మరియు రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రెండు లక్షల యాబై వేల రూపాయల (2,50,000) ఎల్ఓసి మంజూరు చేయించారు. అట్టి ఎల్ ఓ సి మంజూరు పత్రాన్ని వారికుటుంబసభ్యులకు ఆసుపత్రిలో నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగాబాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్. ఎల్ ఓ సి ని మంజూరు చేయించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురి కిరణ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గనిపాక మహేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శామీర్పేట నర్సింగరావు, కె.కరుణాకర్ రెడ్డి, కొన్నే మహేందర్ రెడ్డి, కిసాన్ సెల్ రాజిరెడ్డి, లింగాల రాజేందర్ రెడ్డి, ఉదయ్ లు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులు
# ఆర్ఓఆర్ చట్టం మేరకు పరిష్కారం చేయాలి
### – జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



**మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మే 13:** భూ భారతి దరఖాస్తులు ఆర్ఓఆర్ చట్టం మేరకు పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం మూసా పేట్ పైలెట్ ప్రాజెక్ట్ భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను భూ భారతి అర్. ఓ .అర్. చట్టం ప్రకారం పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మూసా పేట్ మండలం పైలెట్ మండలంలో ఈ నెల 5 నుండి 13 వరకు నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో బాగంగా మంగళవారం కనకాపూర్ గ్రామంలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. దరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలు తెలుసుకుని సూచనలు చేశారు. మండలం అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించినట్లు, దరఖాస్తులను పరిశీలించి నోటీసులు జారీ చేసి క్షేత్ర స్థాయిలో విచారణ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు 13 గ్రామాల్లో నిర్వహించగా 562 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులకు వివిధ కారణాల వలన హాజరు కాలేని వారు నేడు (మే 14) న తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తు చేసుకో గలరని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. దరఖాస్తులు ఉచితంగా అంద చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు,ప్రజలు దరఖాస్తు నింపి కొత్త, పాత పాస్ పుస్తకం,అర్. ఓ.అర్.నకలు ,సంబంధిత డాక్యుమెంట్ లు జత చేసి అంద చేయ వచ్చని తెలిపారు.. సదస్సులో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,తహశీల్దార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లి తిరుగు పండుగ ఉత్సవం సందర్భంగా
## మాజీ కౌన్సిలర్ గూగుల్ శంకర్ నివాసంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



**సాక్ష్యం న్యూస్ మే 13 తొర్రూరు ప్రతినిధి** తొర్రుర్ మండలం మున్సిపాలిటీ పరిధిలోని టీక్యా తండా, ఎర్రసోమ్లా తండా లో మాజీ కౌన్సిలర్ గూగుల్ శంకర్ నివాసంలో బిఆర్ఎస్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు, వద్దిరాజు రవిచంద్ర సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతంలో గిరిజనులు ఎంతో ఉత్సాహంగా, సాంప్రదాయమైన పద్ధతులల్లో జరుపుకొనే ఈలాంటి పండుగలు మనుషుల మధ్య మానవ సంబంధాన్ని, ఆచార సాంప్రదాయాన్ని ప్రేమను పంచే విలువైన పండుగలుగా వర్ణించారు. గిరిజన మిత్రుడు శంకర్ నివాసంలో పండుగ సంబరాలు పాల్గొనడం ఎంతో ఆనందంగా అందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ తోరూర్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ జడ్పిటిసి మరియు మహబూబాబాద్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్,పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు రామిని శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలవాస ప్రమోద్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ , మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్స్ ఎన్నమ నేని శ్రీనివాసరావు, నాయకులు కర్నే నాగరాజు, పేర్ల జంపా సింగిల్ విండో డైరెక్టర్ జనార్ధన్ రాజు , మాజీ సర్పంచ్ విజయకుమార్ నాయకులు, గుంజి రవి యాకూబ్, బానోత్ అశోక్ తండావాసులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా
# ఉచిత వేసవి శిక్షణా శిబిరం పూర్తి
### – ఎన్ శంకర్, మండల విద్యాధికారి సదాశివపేట







**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంరాష్ట్ర విద్యాశాఖా ఆదేశం ప్రకారం గతనెల 25 నుండి ప్రారంభమై ఈనెల 13 వరకు 15 రోజుల పాటు సదాశివపేట మండలంలోని వివిధ గ్రామాల దాదాపుగా 65 మంది విద్యార్థులకు ప్రభుత్వ రవీంద్ర మోడల్ ఉన్నత పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ఘనంగా నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ వేసవి శిబిరంలో ఆర్ట్,కుట్లు అల్లికలు మెహింది డాన్స్ అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆర్ట్ ను రాజశేఖర్ కుట్లు అల్లికను విజయలక్ష్మి, మెహిందిని ఎస్.కె.అంజుమ్ డ్యాన్సును మైథిలి లు శిక్షణ ఇచ్చారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ అంశాలే కాకుండా వేరు వేరు అంశాలపై శిక్షణా ఇచ్చేందుకు టీచర్స్ ముందుకు వచ్చారని ముగింపు కార్యక్రమంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందించి ప్రోత్సహించడం జరిగిందనిఈ కార్యక్రమంలో ఎంఆర్సి స్టాప్ అక్బర్ రాజేశ్వర్ మల్లేశం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

### బిజెపి రాష్ట్ర నాయకులు అంపాల పద్మా రెడ్డి
## పార్థివ దేహానికి నివాళులర్పించిన పలువురు రాజకీయ నేతలు



**సికింద్రాబాద్, సాక్ష్యం, మే 13** కరుడుగట్టిన జాతీయవాది,స్వయం సేవక్ గా, రాజకీయ నాయకుడిగా,సామాజిక కార్యకర్తగా,నాచారం ప్రజలకు ,ఉప్పల్ నియోజకవర్గ పౌరులకు ,రంగారెడ్డి జిల్లా కార్యకర్తలకు,పూర్వ నల్గొండ జిల్లాలో అనేకమందికి సేవలందించిన అంపాల పద్మా రెడ్డి మరణం సమాజానికి, బిజెపికి ,నాచారానికి తీరని లోటని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. వారి ఆత్మకు సద్గతి ప్రాప్తించాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు. శోకతప్త హృదయంతో నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా పద్మారెడ్డి పార్థివదేహం పై బిజెపి పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్.వి ఎస్.ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య తదితరులు పద్మా రెడ్డి పార్తివ దేహానికి నివాళులు అర్పించారు.అదేవిదంగా పద్మారెడ్డి కుటుంబ సభ్యులను ఫోన్ కాల్ ద్వారా కేంద్ర మంత్రి జీ. కిషనరెడ్డి, బండి సంజయ్ కుమార్,హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతిమయాత్ర లో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ తో పాటు పలువురు అంతిమయాత్రలో పాల్గొన్నారు.



### బిజెపి రాష్ట్ర నాయకులు స్వర్గీయ అంపాల పద్మా రెడ్డి
### అంత్యక్రియల్లో పాల్గొని పద్మా రెడ్డి పార్థివ దేహానికి
### పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించిన నాచారం
## డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



**సికింద్రాబాద్, సాక్ష్యం మే 13....** బిజెపి రాష్ట్ర నాయకులు అంపాల పద్మా రెడ్డి పార్తివదేహానికి మంగళవారం నాచారం కార్పొరేటర్ శాంతి సాధ్యం శేఖర్ ఘన నివాళులు అర్పించారు. రాజకీయాల్లో వేరువేరు పార్టీలో ఉన్నా కూడా ఎన్నికల సమయంలో తప్ప మిగతా సమయాల్లో అన్ని పార్టీలు నాయకులతో కార్యకర్తలతో చాలా స్నేహపూర్వకంగా ఉండేవారని బీ ఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్ గుర్తు చేశారు.వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు

## పాలకుర్తి మండలంలోని పలు గ్రామాలను సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గంలోని వావిలాల గ్రామంలో అనపర్తి యకయ్య, అనపర్తి లక్ష్మీ, దొంగరి అశోక్ గార్ల కుటుంబాలను మంగళవారం రోజున కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆ కుటుంబాలకు వారు మానసికంగా అండగా ఉండటమే కాకుండా, తక్షణ ఆర్థిక సహాయం కూడా అందించారు..అదే విధంగా చెన్నూరు గ్రామంలో బన్నపాక కొండయ్య, బన్నపాక ఉప్పలయ్య గార్ల కుటుంబాలను పరామర్శించారు. ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి బాధను బహిరంగంగా పంచుకుంటూ వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మరియు మంచుప్పల గ్రామంలో పూజారి వీరయ్య, కక్కర్ల లచమ్మ గార్ల కుటుంబాలను కలిసిన ఎమ్మెల్యే వారి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకొని, వారిని ధైర్యపెట్టారు. వారికి తక్షణ అవసరాలకు సంబంధించిన ఆర్థిక సహాయాన్ని కూడా అప్పటికే అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, ప్రజల బాధలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు. ప్రజలతో నిత్యం సన్నిహితంగా ఉండాలని, వారి సమస్యలను ప్రభుత్వ స్థాయిలో ప్రాధాన్యంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు. ప్రజలు ఆమె స్పందనను అభినందిస్తూ, వారి పట్ల ఉన్న నిబద్ధతను ప్రశంసించారు.

## రామవరం గ్రామంలో యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం

– పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్
– కొడకండ్ల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్



**సాక్ష్యం న్యూస్ మే 13 తొర్రూరు ప్రతినిధి** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వి రెడ్డి మరియు ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశాల మేరకు పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ మరియు కొడకండ్ల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్ కొడకండ్ల మండలంలోని రామవరం గ్రామములో యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేషాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఝాన్సీ యశస్వి రెడ్డి సేవా కార్యక్రమాలు గ్రామంలోని ప్రతి కుటుంబం వరకు చేరాలని ప్రతి గ్రామ యూత్ నాయకులు మన ప్రజా ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరిస్తూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించారు, టిఆర్ఎస్ పార్టీచేస్తున్న అసత్యప్రచారాలను తిప్పికొట్టాలని రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలనే లక్ష్యంతో అలాగే పార్టీలో క్రమశిక్షణతో మెలగాలని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువవికాసం పథకాన్ని సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెంగళరావు, సోమశేఖర్, ఏఎంసి క్రాంతి కుమార్, నక్క యాకస్వామి, పార్టీ కార్యకర్తలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నారావారి నరకాసుర పాలన

– మహిళలకు రోణ లేకుండా పోయింది – మాజీ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్య

**అమరావతి,మే13(సాక్ష్యం):**రాష్ట్రంలో నారావారి నరకాసుర పాలన నడుస్తుందని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పాలన, సీఎం చంద్రబాబు కుటుంబంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ మహిళా కార్యకర్తలు నారావారి నరకాసుర వధ చేసేందుకు నడుం బిగించాలి అంటూ పిలుపునిచ్చారు... చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక అరాచకాలు, అఘాయిత్యాలు, అక్రమ కేసులు, అవమానాలు, అత్యాచారాలు, వేధింపులు.. ఇవే సూపర్ సిక్స్‌లు అంటూ ఎద్దేశా చేశారు.. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఏమేమి హామీలు ఇచ్చారు.. ఏమేమి నెరవేర్చారో అందరికీ తెలుసన్నారు.. ప్రతీ కుటుంబం గత ప్రభుత్వ హయాంలో లబ్ది పొందారు.. కూటమి ప్రభుత్వం ఆ పార్టీ మహిళలను కూడా మోసం చేసిందని మండిపడ్డారు.. ఉగ్రవాదులకు మనకు మధ్య జరిగిన యుద్ధంలో ముందుండి నడిపిందే మహిళలు అని ప్రశంసించారు. అయితే, సోషల్ మీడియాలో మహిళలను ఎలా టార్గెట్ చేయాలో టీడీపీ వాళ్లు నేర్పిస్తూ ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు.. అధికారంలో ఉన్నా.. లేకున్నా జగనన్న ఎప్పుడూ మహిళలకు అండగా ఉంటారని మాజీ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు.

## మురళీనాయక్ కుటుంబానికి జగన్ పరామర్శ

25లక్షల ఆర్థిక సాయం ప్రకటన

**శ్రీసత్యసాయి జిల్లా,మే13(సాక్ష్యం):** వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ పార్టీ తరఫున రూ.25 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. మంగళవారం ఆయన గోరంట్ల మండలం కల్లితండాలో వీర జవాన్ మురళీనాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వీర జవాను మురళీ నాయక్ జీవితం స్ఫూర్తి దాయకం అని.. ఆయన త్యాగానికి ప్రజలంతా రుణపడి ఉండాలన్నారు. జవాను చనిపోతే రూ. 50 లక్షల రూపాయలు ఇచ్చే సంప్రదాయం తమ ప్రభుత్వం ప్రారంభించిందని.. టీడీపీ కూటమి ప్రభుత్వం ఇదే విధానం కొనసాగిస్తోందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రూ. 25 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని వైఎస్ జగన్ తెలిపారు. దేశం కోసం పోరాడుతూ, మురళీనాయక్ వీరమరణం పొందారని.. మురళీ చేసిన త్యాగానికి దేశం రుణపడి ఉందన్నారు. మురళీ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటు–న్నా. మురళీ కుటు–ంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని వైఎస్ జగన్ అన్నారు.

## కొండవీడు కోటను అభివృద్ధి చేయండి

కేంద్రమంత్రి షెకావత్‌ను కోరిన లావు

**న్యూఢిల్లీ,మే13(సాక్ష్యం):** కొండవీడుకోటను గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు అవకాశాలున్నాయని నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయులు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. దీని అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరారు. మంగళవారం దిల్లీలో కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో ఎంపీ, ఎమ్మెల్యే భేటీ అయ్యారు. పల్నాడు జిల్లాలోని కొండవీడు కోటకు సంబంధించిన వివరాలను కేంద్రమంత్రికి ప్రత్తిపాటి వివరించారు. 2018లో రూ.40కోట్లతో కొండవీడు కోటకు ఘాట్ రోడ్డు వేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దీన్ని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా మార్చవచ్చు. కోటకు ఇన్‌క్రెడిబుల్ ఇండియా, దేఖో అప్నా దేశ్ విభాగాల్లో ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని వివరాలు తెలుసుకొన్న కేంద్ర మంత్రి.. కొండవీడు కోటను ప్రపంచ వారసత్వ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

## పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

– శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి చేతుల మీదుగా రూ. 56 లక్షల 68 వేల 704 విలువైన చెక్కులు లబ్ధిదారులకు అందజేత









**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సంక్షేమ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దవంగర మండలానికి చెందిన వివిధ గ్రామాల 19 మంది లబ్దిదారులకు రూ. 19,02,204 రూ.విలువైన కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే గారు అందజేశారు.ఈ పథకాల మద్దతుతో పేద కుటుంబాలకు చెందిన యువతుల పెళ్లి ఖర్చులకు ప్రభుత్వం నుండి సహాయం అందుతుంది. కళ్యాణలక్ష్మి (హిందూ, బౌద్ధ, ఇతర ధర్మాల వారికి) మరియు షాదీ ముబారక్ (ముస్లిం మైనారిటీలకు) పథకాలు పేద వర్గాల మహిళల గౌరవమైన జీవితానికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. అనంతరం, అదే కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 111 మంది లబ్దిదారులకు, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 37,66,500 రూ.. చెక్కులను ఎమ్మెల్యే గారు స్వయంగా పంపిణీ చేశారు. ఈ నిధులు వైద్య చికిత్స, విద్యా సహాయం, ఇతర అత్యవసర అవసరాలకు అవసరమైన లబ్దిదారులకు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు బలాన్ని ఇస్తున్నాయి.నానియోజకవర్గంలోని ప్రతి లబ్దిదారునికి ఈ పథకాల లాభాలు చేరేలా నిత్యం కృషి చేస్తాను. ప్రజల సంతోషమే నా ప్రోత్సాహం, అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులకు, సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, గ్రామస్తులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. లబ్దిదారులు కూడా తమ అభినందనలతో ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు, బ్లాక్ అధ్యక్షులు, వివిధ మండల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

## మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊరట

సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో బెయిల్ మంజూరు



**విజయవాడ,మే13(సాక్ష్యం):** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊరట దక్కిం. టీడీపీ కార్యకర్త సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో అరెస్టయిన అతడికి ఎస్సీ, ఎస్టీ కోర్టు బెయిల్ మంజూరు చేసిం. ఈ కేసులో 90 రోజులకు పైగా జైల్లో ఉన్న వంశీ.. ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో మూడోసారి బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఇటీ–వల ఇరు వర్గాల తరఫు న్యాయవాదుల వాదనలు విన్న కోర్టు నేడు డిఫెన్స్ వాదనలతో ఏకీభవిస్తూ వంశీకి బెయిల్ మంజూరు చేసిం. వంశీ తోపాటు– మరో నలుగురికి కూడా బెయిల్ మంజూరు చేసిం. 2023లో గన్నవరం టీ–డీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసును నీరు కార్చేందుకు వైసీపీ నేత వల్లభనేని వంశీ పన్నిన పథకం తిరిగి ఆయన మెడకే చిక్కుకుం. టీ–డీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదు వాపస్ తీసుకునేలా తన సోదరుడు ముదునూరి సత్యవర్ధన్‌ను బెరించి, భయపెట్టారని... కిడ్నాప్ కూడా చేశారని కిరణ్ అనే యువకుడు పటమట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వల్లభనేని వంశీని ప్రధాన నింతుడిగా పేర్కొని హైదరాబాద్‌లో అతడిని అరెస్ట్ చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసును నీరుగార్చే ఉద్దేశంతోనే వల్లభనేని వంశీ, అతడి అనుచరులు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేయడంతోపాటు– దాడి చేశారని పోలీసు దర్యాప్తులో తేలిం. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వల్లభనేని వంశీని ప్రధాన నింతుడిగా పేర్కొని హైదరాబాద్‌లో అతడిని అరెస్ట్ చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసును నీరుగార్చే ఉద్దేశంతోనే వల్లభనేని వంశీ, అతడి అనుచరులు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేయడంతోపాటు– దాడి చేశారని పోలీసు దర్యాప్తులో తేలిం. తనకు అనారోగ్యంగా ఉందని రెండు సార్లు బెయిల్ మంజూరు కోరుతూ ఎస్సీ ఎస్టీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, రెండు పిటిషన్లు తిరస్కరించిన న్యాయస్థానం మూడోసారి బెయిల్ పిటిషన్‌ను అంగీకరించిం. తనకు అనారోగ్యంగా ఉందని, ఊపిరి తీసుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బంగా ఉందని కోర్టుకు వల్లభనేని వంశీ వివరించడంతో డిఫెన్స్ వాదనలను ఏకీభవిస్తూ బెయిల్ మంజూరు చేసింది.

## ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు

ఐటీ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దాలన్న లక్ష్యం

ఉన్నతాధికారులతో సమీక్షలో లోకేశ్ వెల్లడి

**అమరావతి,మే13(సాక్ష్యం):** రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెద్ద కంపెనీలకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేసేందుకు ప్రతి కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల ఉన్నతాధికారులతో లోకేశ్ సమీక్షించారు. వేగవంతంగా యూనిట్ల స్థాపనకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఐటి,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మే నెలాఖరుకు మన మిత్రా ద్వారా 400 సేవలు అందుబాటు–లో ఉంటాయన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల యాప్‌లు, జీవోలు సింగిల్ ఫ్లాట్ ఫాం మీదకు తీసుకురావాలని ఉన్నతాధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు.విశాఖ నగరాన్ని అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూనిట్ల స్థాపనకు ఆసక్తిచూపుతున్న కంపెనీల పెట్టుబడులు, ఉద్యోగాలపై మంత్రి సమీక్షించారు. ఇప్పటి వరకు 91 ఐటీ–, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రూ.91,839 కోట్ల పెట్టు–బడులు, 1,41,407 ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయన్నారు. వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా కంపెనీలు ఏర్పాటు– చేసేలా సంబంధిత పరిశ్రమల ప్రతినిధులతో సంప్రంపులు జరపాలన్నారు. ఐటీ–, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో మీడియాపై ఆంక్షలు అవాస్తవం

– మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రఘు



**నాగర్ కర్నూల్, టౌన్ మే13(సాక్ష్యం):** ఇటీవల పత్రికలు మరియు సోషల్ మీడియా గ్రూపులలో మీడియాపై ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో మీడియాకు ఆంక్షలు అని వస్తున్న వార్తలు అవాస్తవమని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ ఆర్.రఘు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఇటీవల ఆసుపత్రిలో ఒక డాక్టర్,విలేఖరికి జరిగిన గొడవ విషయంలో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి వైద్యులకు మరియు సిబ్బందికి పలు సూచనలు సూచిస్తూ జారీచేసిన సర్కులర్ ను కొన్ని గ్రూపులలో మీడియాపై ప్రభుత్వ ఆసుపత్రిలో ఆంక్షలు విధించినట్లు వస్తున్న వార్తలు ఆ వాస్తవమనీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఆర్.రఘు ఖండించారు. ఆసుపత్రికి సంబంధిత వివరాలు పాత్రికేయులు వారికి కావలసిన సమాచారాన్ని నేరుగా సూపరింటెండెంట్ ను కలిసి వివరాలు సేకరించాలని ఆయన సూచించారు.ప్రజారోగ్యం దృష్ట్యా ప్రతిరోజు అందుబాటులో ఉంటున్నామని మీడియాకు కావలసిన సమాచారం నేరుగా తన వద్దనే తీసుకోవాలని పాత్రికేయులను ప్రత్యేకంగా కోరారు.జిల్లా ఆస్పత్రిలో ప్రజా సంక్షేమం దృష్ట్యా పాత్రికేయులకు ఎలాంటి ఆంక్షలు లేవని అన్నారు.

## రామగిరి ఎంపీపీ ఎన్నికను బాయ్‌కాట్

మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ద

**శ్రీసత్యసాయి జిల్లా,మే13(సాక్ష్యం):** రామగిరి ఎంపీపీ ఎన్నికను బాయ్ కాట్ చేస్తున్నామని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తెలిపారు. రామగిరి ఎంపీపీ ఎన్నికల్లో భాగంగానే వైఎస్సార్‌సీపీ కార్యకర్త కురుబ ఒగమయ్య దారుణ హత్యకు గురయ్యారని, మరో కార్యకర్తను పోగొట్టు–కోవడానికి సిద్ధంగా లేమని తోపుదుర్తి పేర్కొన్నారు. మంగళవారం రామగిరి ఎంపిపి ఎన్నికపై తోపుదుర్తి మీడియాతో మాట్లాడారు. టీడీపీ కూటమి ప్రభుత్వం లో శాంతి భద్రతలు క్షీణించాయి. టీ–డీపీ ఎమ్మెల్యేల డైరెక్షన్ లోనే హింసా రాజకీయాలు పెచ్చర్లిపోతున్నాయి. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. అందుకే మెజారిటీ– ఉన్నా రామగిరి ఎంపీపీ ఎన్నిక లను బహిష్కరిస్తున్నాం’ అని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఈతకు వెళ్లిన ఐదురుగు బాలుర గల్లంతు

**కడప,మే13(సాక్ష్యం):** వైఎస్ఆర్ కడప జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుం. చెరువులోకి ఈతకు వెళ్లిన ఐదుగురు బాలురు గల్లంతయ్యారు. వారిలో ఒకరి మృతదేహం లభ్యమైం. చెరువులో గల్లంతైన మిగతా వారి కోసం పోలీసులు, గ్రామస్తులు గాలిస్తున్నారు. చెరువు వద్ద ఐదుగురు బాలురికి సంబంంచిన దుస్తులు ఉండడంతో ఐదుగురు నీట మునిగి నట్లు– భావిస్తున్నారు. ఈ విషాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉం.

## చట్టాన్ని ఉల్లంఘించిన మేయర్

సురేశ్ బాబుపై విచారణకు ఆదేశం

**కడప,మే13(సాక్ష్యం):** కుటుంబ సభ్యులకు కాంట్రాక్ట్ పనులు అప్పగించి మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించాడని కడప మేయర్ సురేష్ బాబుపై ప్రభుత్వం విచారణకు ఆదేశించిం. మేయర్ కుటుంబ సభ్యులకు చెందిన వర్ధిని కన్స్ట్రక్షన్స్ కంపెనీకి కాంట్రాక్టు పనులు అప్పగించిన అంశంపై కడప ఎమ్మెల్యే మాధవి ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ప్రజా ప్రతినిధిగా మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించారని ఆమె ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించిన అంశంలో నీపై ఎందుకు అనర్హత వేటు వేయకూడదో సమాధానం చెప్పాలంటూ మార్చి 28న కడప మేయర్ సురేష్ బాబుకు ప్రభుత్వం షోకాజ్ నోటీస్ జారీ చేసిం. అయితే మేయర్ ఆ నోటీస్ పై హైకోర్టును ఆశ్రయించారు. రెండుసార్లు గడువు పెంచిన కోర్ట్ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎదుట హాజరై సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించిం. హైకోర్టు ఆదేశాల మేరకు మేయర్ సురేష్ బాబు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎదుట హాజరు కానున్నారు. సురేష్ బాబు సంజాయిషీపై ప్రభుత్వం సంతృప్తి చెందకపోతే.. ఆయనపై అనర్హత వేసే అవకాశం ఉం.

## నాటు తుపాకీ పేలి ముగ్గరికి గాయాలు

**ఏలూరు,మే13(సాక్ష్యం):** ఏలూరు జిల్లా కైకలూరు మండలం రామవరంలో నాటు తుపాకీ మందు పేలి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇంట్లో నాటు తుపాకీలో ఉపయోగించే మందు తయారు చేస్తుండగా సామగ్రి పేలిం. ప్రమాదంలో చరణ్, సతీష్, మణి అనే ముగ్గురు వ్యక్తులకు గాయాలు అయ్యాయి. పక్షులను బెరించడానికి నాటు తుపాకీ మందు తయారు చేస్తుండగా ఈ ఘటన జరిగినట్లు– తెలుస్తోంది.



# విరాట్ కు దేశం ఘనంగా వీడ్కోలు పలుకుతోంది



ఆటాడేవాళ్లుంటారు.. వేటాడేవాళ్లుంటారు. ఆటలో వేటాడే యోధులు అరుదుగా ఉంటారు. ఆటను ఆటాడుకున్న అలాంటి వాడొకడున్నాడు.. ఆ ఆట పేరు క్రికెట్ అయితే.. ఆ వేట పేరు విరాట్ కోహ్లీ.. ఇంత బిల్డప్ అవసరమా.. ? అతను ఆల్‌టైమ్ గ్రేటా అని అడిగేవాళ్లు చాలామంది ఉండొచ్చు. దానిపై చాలా చర్చ జరగొచ్చు. టెస్ట్ క్రికెట్‌కు విరాట్ కోహ్లీ గుడ్‌బై.. మోడ్రన్ టెస్ట్ క్రికెట్‌ను రీ డిఫైన్ చేసిన ప్లేయర్లలో ఒకడైన విరాట్ అలా సింపుల్‌గా సైలెంట్‌గా వెళ్లిపోతాడని ఏ క్రికెట్ అభిమాని కూడా ఊహించలేదు. అచ్చమైన ఆటకు అసలైన ప్లేయర్ వీడ్కోలు చెప్పడం ఎవరికి నచ్చుతుంది%ొ%?ఓ ఆటగాడు వెళ్లిపోతే ఈ స్థాయిలో పొగడ్తలు అవసరమా.. క్రికెట్‌లో ఇంతకంటే వస్తాదుల్లేరా అని చాలామందికి కంప్లెయింట్ ఉండొచ్చు. డాన్ బ్రాడ్‌మన్ కన్నా పెద్దోడా.. గ్యారీ సోబర్స్ కన్నా గొప్పోడా.. బ్రియాన్ లారా కన్నా బ్రిలియంటా.. లేక ప్రపంచ చరిత్రలోనే ఎవరికీ లేని రికార్డును సృష్టించిన క్రికెట్ దేవుడు.. సచిన్ కన్నా గొప్పోడా.. అనొచ్చు. వాళ్లందరితో పోలిక కాదు. ఆ మాటకొస్తే.. కేవలం టెస్ట్ క్రికెట్ మాత్రమే తీసుకుంటే అతనితో సమఉజ్జీలుగా నిలిచే స్మిత్, రూట్ వంటి వాళ్లు కూడా ఉన్నారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న క్రికెట్‌లో వేల మంది అంతర్జాతీయ క్రికటెర్లు వచ్చారు. అందులో గ్రేటెస్ట్‌లు చాలా మందున్నారు. మరెందుకు విరాట్ గురించి అంటే చెప్పుకోవడానికి చాలా ఉంది.ఇండియాలో క్రికెట్ అనేది ఎమోషన్.. కోట్లామందిని కలిపే భావోద్వేగం.. కోట్లమందికి ఆరాధ్యుడైన సచిన్‌లో అలాంటి ఎమోషన్ లేదు. ఇంకా చెప్పాలంటే.. నేటి ఆధునిక భారతీయ క్రికెట్‌కు అతను ముఖచిత్రం. 82 అంతర్జాతీయ సెంచరీలో%ొ% 27 వేల పరుగులో.. కాదు విరాట్ అంటే%ొ%! లేదా ఇప్పుడు టెస్టుల నుంచి రిటైరయ్యాడు కాబట్టి.. 30 సెంచరీలు.. 31 ఆఫ్ సెంటరీలు.. 9230 పరుగులు , ఇండియాలో టాప్ – 4 టెస్ట్ టాపర్ ఇలాంటివి కూడా కాదు. విరాట్ అంటే అతని ఆటిట్యూడ్..! అడ్డకొట్టుడు.. దంచికొట్టుళ్లే రివాజైన పొట్టి క్రికెట్ జమానాలో అసలైన క్రికెట్ అంటే ఏంటో చూపించడం మామూలు విషయం కాదు కదా.. తన కళాత్మకమైన ఆటతో టెస్ట్ క్రికెట్‌కు కళ తెచ్చినవాడు. అందరికీ ఉన్నట్లే.. విరాట్‌కు క్రికెట్‌లో ఓ బలహీనత ఉంది. అది మినహా అతను పర్‌ఫెక్ట్ టెక్నిక్ ప్లేయర్. లెజండరీ సునీల్ గవాస్కర్, సచిన్, ద్రవిడ్, లక్ష్మణ్ లాంటి గొప్ప టెస్ట్ ప్లేయర్లతో సమానంగా ఈ నాటి క్రికెటర్లు రాణించాలంటే అది విరాట్ అయితేనే సాధ్యం. గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ ది టైమ్ %+.ా.ూా.ు% అంటాం. ముఖ్యంగా క్రీడల్లో ఉపయోగించే ఈ మాటను అత్యంత ప్రతిభ చూపిన వాళ్లకే ఉపయోగిస్తాం. ఒక ఆటగాడిగా అతనికున్న రికార్డులే అతనేంటో చెబుతాయి. వర్ధమాన క్రికెట్‌లో దాదాపు అసాధ్యం అనుకునే సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల ఫీట్‌ను బ్రేక్ చేయగలిగినవాడు విరాట్ అని అంతా విశ్వసించారు. ఈవెన్ సచిన్ కూడా అది విరాట్ కు మాత్రమే సాధ్యం అని చెప్పాడు. ఏమైనా విరాట్ నిష్క్రమణతో ఆ రికార్డ్ పదిలంగా ఉండే అవకాశాలున్నాయి. తక్కవ టెస్టులు , వన్డేలు జరుగుతున్న తరుణంలో 82 సెంచరీలు చేయడం అన్నది సామాన్యమైన విషయం కాదు. ఒక్కో ఆటగాడికి ఒక్కో తరహా ఇమేజ్ ఉంటుంది. టెస్ట్, వన్డే ప్లేయర్లు అని... అయితే టెస్టు, వన్డే, టీ–20 , %ఖూా% ఇలా అన్నింటిలో అంతే ఇంపాక్ట్ ఇచ్చింది వన్ అండ్ ఓన్లీ కోహ్లీ. ఈ మూడు ఫార్మాట్లలో %×జజ చీశీ%.1 గా నిలిచింది %శీఅవ ఖఅ ాఅశ్రీఎ% కోహ్లీనే. ఆ తర్వాత ఈ ఫీట్ ఉంది.... మన బౌలర్ బుమ్రాకు.. !ఇండియన్ క్రికెట్ రూపరేఖలను మార్చిన కెప్టెన్‌గా సౌరభ్ గంగూలీని చెబుతారు. దానిని కొనసాగించనవాడు... ధోనీ... ఇక కోహ్లీ అయితే ఆట యాటిట్యూడ్‌నే మార్చేశాడు. అది అనేక సందర్భాల్లో కనిపించింది. అతని రికార్డుల్లో చూపిస్తోంది. 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ.. తాను ఆటగాడిగా ఓడిపోయింది.. 31టెస్టుల్లో మాత్రమే . ఇందులో మిగతా ఆటగాళ్ల పాత్ర ఉన్నా.. ప్రధాన ఆటగాడిగా కోహ్లీ ఎన్నో టెస్టులు గెలిపించాడు. ఇక కెప్టెన్‌గా 68 టెస్టులకు నాయకత్వం వహించిన విరాట్ ఓడిపోయింది 17 టెస్టులు మాత్రమే. ఇది మోస్ట్ సక్సెస్‌ఫుల్ రేట్. 2021 లో ఇంగ్లండ్‌లో అప్పటికే రెండు టెస్టులను కోల్పోయిన భారత్ తిరిగి పుంజుకుని సిరీస్‌ను కూడా కొట్టగలిగిందంటే.. అది కోహ్లీకున్న కసే. విరాట్ అప్పటి టీమ్‌ను ఎలా మోటివేట్ చేశాడో... స్టంప్ మైక్‌లో రికార్డ్ అయిందివిరాట్ అంటేనే ధైర్యం .. అందుకే తన మొదటి టెస్టులోనే అప్పటికే అత్యంత సీనియర్ , ధోనికి క్లోజ్ కూడా అయినటువంటి అశ్విన్‌ను కాదని కరణ్ శర్మను పిక్ చేశాడు. తనను పక్కన పెడుతున్నాడని గ్రహించి బీసీసీఐ ప్రెసిడెంట్‌గా ఉన్న గంగూలీతోనే గొడవకు దిగాడు. అంతెందుకు తనను వన్డే క్రికెట్ కెప్టెన్‌గా తప్పిస్తున్నారని ముందే తెలిసిపోయింది అతనికి.. కాపాడుకోవడానికి చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో టెస్ట్ కెప్టెన్సీ కూడా నాకు అక్కర్లేదు పొమ్మన్నాడు. కొంత కాలం కెప్టెన్ గా చేసి ఉంటే.. ఇండియా తరపునే కాదు.. ప్రపంచంలోనే అత్యధిక టెస్ట్ మ్యాచ్‌లు గెలిచిన కెప్టెన్ అయ్యుండే వాడు. 10వేల క్లబ్ అన్నది ఏ ఆటగాడికైనా ఓ డ్రీమ్. దానికి దగ్గరలో ఉండి కూడా టెస్ట్ క్రికెట్‌ను వదిలేశాడు. అంతెందుకు ఇప్పుడు విరాట్ రిటైర్మెంట్‌ను బీసీసీఐ ఒప్పుకోకపోయినా.. అతను మాట వినలేదు. విరాట్ కోరుకుంటే.. టెస్ట్ క్రికెట్‌కు తాను ఇచ్చిన దానికి బీసీసీఐ ఓ ఘనమైన వీడ్కోలు ఇచ్చేది. కానీ తాను మాత్రం సైలెంట్‌గా సైడైపోయాడు..ఏ ఆటగాడిపైనా ఫాల్ అన్నది తప్పదు. విరాట్ దానికి అతీతుడు కాదు.. అన్నీ గొప్పలేనా.. తప్పులు లేవా అంటే ఉన్నాయి. ఇంతటి గ్రేట్ బ్యాట్స్‌మన్ అయినా అవుట్ సైడ్ ఆఫ్ వెళ్లే బాల్‌ను కెలికి అవుటవ్వడం విరాట్ బలహీనత. ఎక్కువ సార్లు కాట్ బిహైండ్, ఫస్ట్ స్లిప్‌లోనే దొరికిపోతాడు. ఆ బలహీనతతో ఓ ఆస్ట్రేలియా సిరిస్, ఇంగ్లండ్ సిరిస్ లో సరిగ్గా ఆడలేకపోయాడు. ఆ బలహీనత నుంచి పట్టుదలతో బయటపడి.. ఆస్ట్రేలియాలోనే సెంచరీలు కొట్టాడు. అయితే 2022 లో కెప్టెన్సీ వదిలేసినప్పటి నుంచి విరాట్ డౌన్ ఫాల్ మొదలైంది. 2014–18 లో కెరీర్ పీక్స్ లో దాదాపు 70 పరుగుల యావరేజ్ ఉన్న అతను లాస్ట్ 3 ఏళ్లలో ముప్పైల్లోకి వచ్చేశాడు. ఇక వదిలేయాలిసిన తరుణం వచ్చిందని అతనికి తెలుసు. వైట్ ఇండియన్ జెర్సీలో... పలుచని దేహంతో బౌండరీలైన్ దాటుతూ లోపలకు వచ్చే ఆ చిరుతను మళ్లీ మనం అలా గ్రౌండ్‌లో చూడలేకపోవచ్చు. అద్భుతమైన విరాట్ ఇన్నింగ్స్‌లు చూసిన అడిలెడ్, ఆంటిగ్వా, నాటింగ్ హామ్, పెర్త్, జోహెన్నస్‌బర్గ్ లు ఇక ఆ ఆటను ఆస్వాదించలేకపోవచ్చు. ధనాధన్ బ్యాటింగ్‌ల కాలంలో ఐదురోజుల క్రికెట్ ను ఇండియాలో ఆకర్షణీయంగా మార్చేసిన వాడు .. టెస్ట్ మ్యాచ్‌లకు కూడా స్టేడియంకు జనాలను పుల్ చేసిన వాడు.. అతను. అందుకే గ్రేటర్, గ్రెటెస్ట్‌లు ఎంత మంది ఉన్నా.. విరాట్ విరాటే. ఆట.. మాట.. ఒకే రీతిలో సాగిన వాడు.. అంతటి ప్రైడ్‌కు చాలా మంది ఆటగాళ్లు ఘనంగా వీడ్కోలు పలుకుతున్నారు.



## డబ్ల్యూటీసీ ఫైనల్ కు తుది టీమ్ ను ప్రకటించిన కంగారులు!

ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షి తో పాటూ, వెస్టిండీస్ పర్యటన కోసం 16 మంది సభ్యులతో కూడిన బలమైన, అనుభవం కలిగిన జట్టును ప్రకటించింది.

పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని ఈ జట్టులో అనేక ప్రధాన ఆటగాళ్లతో పాటు కొత్త అవకాశాలు అందుకున్న ఆటగాళ్లకు కూడా చోటు కల్పించారు. ముఖ్యంగా, వెన్ను శస్త్రచికిత్స అనంతరం తిరిగి వచ్చిన ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ పునరాగమనం ఆస్ట్రేలియా జట్టుకు బలాన్ని చేకూర్చింది. అతని తిరిగివచ్చే అంశం టెస్ట్ క్రికెట్లో ఆస్ట్రేలియా ఆల్‌రౌండ్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.

అలాగే, దేశీయ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శనలతో ఆకట్టుకున్న బ్యూ వెబ్‌స్టర్‌కు ఎంపిక జరగడం గమనార్హం.బ్యాటింగ్ విభాగంలో, టాప్ ఫామ్‌లో ఉన్న ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్, మార్నస్ లాబుస్చాగ్నే, ఉస్మాన్ ఖవాజా లాంటి అనుభవజ్ఞులు ఉన్నారు. వికెట్ కీపర్లుగా అలెక్స్ కారీ, జోష్ ఇంగ్లిస్ లు ఎంపికయ్యారు. స్పిన్ విభాగంలో నాథన్ లియాన్, మాథ్యూ కుహ్నెమాన్ కీలక పాత్ర పోషించనున్నారు. ఇక ఫాస్ట్ బౌలింగ్ విభాగాన్ని పాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, స్కాట్ బోలాండ్‌ల బృందం నాయకత్వం వహించనుంది. ఇది ప్రత్యర్థి జట్లకు గట్టి పోటీని అందించే బౌలింగ్ దళంగా మారుతుంది.ఒక ఆశ్చర్యకరమైన ఎంపికగా సామ్ కాన్స్టాస్‌ను ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా జట్టులో చేర్చారు. భారత్‌తో జరిగిన బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో అతను చూపించిన ప్రతిభ జట్టు సెలెక్షన్‌లో కీలకంగా మారింది. మరోవైపు, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 48 మ్యాచ్‌ల్లో 177 వికెట్లు తీసిన బ్రెండన్ డాగెట్ ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపికయ్యాడు. అతనికి ఇది అంతర్జాతీయ స్థాయిలో మరో అవకాశంగా మారవచ్చు.ఈ జట్టు లార్డ్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగనున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ తుదికి, ఆ తర్వాతి వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌కు మార్పులు లేకుండానే ఎంపిక చేయబడింది. ఈ నిర్ణయం జట్టులో స్థిరత్వాన్ని కల్పించే ప్రయత్నంగా భావించవచ్చు. ఆసక్తికరంగా, జట్టులో అనుభవం, యువ శక్తికి సమతుల్యత ఉండేలా సెలెక్షన్ జరగడం, ఆస్ట్రేలియా క్రికెట్ దృష్టిని భవిష్యత్తుపై సారించడం స్పష్టమవుతోంది. %ఔఆజ% ఫైనల్‌లో ఈ జట్టు ఎలా రాణిస్తుందో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**ఆస్ట్రేలియా జట్టు :** పాట్ కమ్మిన్స్ (కెప్టెన్), స్కాట్ బోలాండ్, అలెక్స్ కారీ, కామెరాన్ గ్రీన్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్‌స్టాస్, మాట్ కుహ్నెమాన్, మార్నస్ లాబుస్చాగ్నే, నాథన్ లియాన్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్

**ట్రావెలింగ్ రిజర్వ్:** బ్రెండన్ డాగెట్

## కోహ్లీ, రోహిత్‌ల పనైపోయింది..

### గవాస్కర్ సంచలన వ్యాఖ్యలు!

టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీలు 2027 వన్డే ప్రపంచకప్ ఆడలేరని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నారు. కోహ్లీ, రోహిత్‌ల పనైపోయిందని అభిప్రాయపడ్డారు. కోహ్లీ, రోహిత్‌లకు వన్డే ప్రపంచకప్ 2027 ఆడాలని ఉన్నా ప్రాక్టీకల్‌గా ఇది సాధ్యం కాదని గవాస్కర్ చెప్పారు.ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్, కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. అయితే వన్డే ఫార్మాట్‌లో కొనసాగుతామని చెప్పిన ఈ ఇద్దరూ.. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే తమ లక్ష్యమని కూడా చెప్పారు. ఫ్యాన్స్ సైతం కోహ్లీ, రోహిత్.. వన్డే ప్రపంచకప్ 2027 గెలిచి.. సగర్వంగా ఆటకు వీడ్కోలు పలకాలని అభిప్రాయపడుతున్నారు.ఈ క్రమంలోనే ఈ ఇద్దరి భవిష్యత్తు గురించి మాట్లాడిన గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే ఫార్మాట్‌లో అద్భుతంగా ఆడుతారు. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు. కానీ 2027 వరల్డ్ కప్ వరకు జట్టులో కొనసాగుతారా?



అంటే అవునని చెప్పలేం. ఎందుకంటే అప్పటికీ ఈ ఇద్దరిలో ఇప్పటిలానే దూకుడుగా.. నిలకడగా ఆడే సత్తా ఉంటుందా? అని సెలెక్షన్ కమిటీ ఆలోచిస్తుంది. వారిద్దరూ ఆడగలరని సెలెక్టర్లు భావిస్తే.. 2027 వన్డే ప్రపంచకప్ బరిలో నిలుస్తారు. నా వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం రోహిత్, కోహ్లీ 2027 వన్డే ప్రపంచకప్ ఆడలేరు. కానీ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తూ.. సెంచరీల మీద సెంచరీలు చేస్తే ఆ దేవుడు కూడా జట్టు నుంచి ఈ ఇద్దర్నీ తప్పించలేరు.'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలను శుభ్‌మన్ గిల్‌కు కాకుండా జస్‌ప్రీత్ బుమ్రాకు అప్పగించాలని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. 'జస్‌ప్రీత్ బుమ్రాను కెప్టెన్‌గా నియమిస్తే.. తన పనిభారం గురించి బాగా తెలుసుకోగలడు. అలా కాకుండా మరో ఆటగాడిని కెప్టెన్‌గా నియమిస్తే.. వారు బుమ్రా నుంచి ఎక్కువ ఓవర్లు బౌలింగ్ చేయించవచ్చు. కానీ బుమ్రానే కెప్టెన్‌గా ఉంటే.. విశ్రాంతి కావాలన్నప్పుడు తీసుకుంటాడు. బుమ్రాకు అద్భుతమైన నాయకత్వ లక్షణాలు ఉన్నాయి. అతను ముందుండి జట్టును నడిపిస్తాడు. ఇతర ఆటగాళ్లపై అనవసరమైన ఒత్తిడి తీసుకురాడు. కొన్ని టెస్ట్ మ్యాచ్‌ల్లో బుమ్రా భారత జట్టును అద్భుతంగా నడిపించాడు. బుమ్రా కెప్టెన్‌గా ఉంటేనే అతనికి గాయల బెడద ఉండదు.'అని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు.

## విరాట్ ప్లేస్ కోసం పలువురు పోటీ!?

భారత మాజీ కెప్టెన్ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించడం వల్ల



భారత జట్టులో నాలుగో స్థానం ఖాళీ అయ్యింది. టీమ్‌ఇండియా జూన్‌లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనలో ఇంగ్లాండ్‌తో భారత్ ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. అయితే విరాట్ టెస్టుల్లోంచి తప్పుకోవడం వల్ల టీమ్‌ఇండియా కఠిన సవాళ్లు ఎదుర్కోనుంది. టెస్టుల్లో కోహ్లీ స్థానాన్ని భర్తీ చేసే ప్లేయర్ ఎవరా అని సెలక్టర్లు కసరత్తు చేస్తున్నారు. గతేడాది నుంచి కరుణ్ నాయర్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. 2024–25 రంజీలో 16 ఇన్నింగ్స్‌లలో 863 పరుగులు చేసి అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ రంజీలో విదర్భ తరపున ఆడిన కరుణ్ 4 సెంచరీలు 2 హాఫ్ సెంచరీలు చేశాడు. నాయర్ మిడిలార్డర్‌లో రాణించాడు. 9 సంవత్సరాల క్రితం ఇంగ్లాండ్‌పైనే టెస్ట్ క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ చేశాడు. కోహ్లీ టెస్టల నుంచి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత భారత టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం నాయర్‌కే ఎక్కువగా ఉంది. దేశవాళీ క్రికెట్‌లో స్థిరమైన ప్రదర్శన కనబర్చిన అతన్ని ఎంపిక చేసే అవకాశం ఉంది.సాయి సుదర్శన్ వచ్చే నెలలో జరిగే ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. అతడు తన బ్యాటింగ్‌తో ఐపీఎల్ 2025లో అదరగొడుతున్నాడు. గత రంజీ ట్రోఫీ సీజన్‌లో అతను కేవలం 4 ఇన్నింగ్స్‌లలో 304 పరుగులు చేశాడు. అందులోనూ ఒక డబుల్ సెంచరీ ఉంది. దేశవాళీ క్రికెట్ లోనే కాకుండా ఇంగ్లాడ్‌లో కౌంటీ క్రికెట్‌లో సర్రే టీమ్ తరపున ఆడిన అనుభవం కూడా అతనికి ఉంది. కనుక సుదర్శన్ టెస్ట్ జట్టులోకి వచ్చే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. అతనికి అవకాశం వస్తే, అతను మిడిలార్డర్‌లో చోటు దక్కవచ్చు.భారత స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ వన్డేలు, ఐపీఎల్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. అతను టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. దేశవాళీ క్రికెట్‌లో అతను గెలిచిన ట్రోఫీలను పరిశీలిస్తే, అతడు తదుపరి కెప్టెన్ అయ్యే రేసులో కూడా ఉన్నాడని అర్థమౌతుంది. అయ్యర్ ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా ఉండి టీమ్‌ను ముందుండి నడిపించాడు. అయ్యర్ ఇప్పటివరకు 14 టెస్టులు ఆడి 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు, అందులో 1 సెంచరీ, 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత జాతీయ టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఎక్కువగానే ఉంది.వ తెలుగు తేజం, టీమ్ ఇండియా బ్యాటర్ నితీశ్ కుమార్ రెడ్డి 2024లో ఆస్ట్రేలియా తో జరిగిన టెస్టు సిరీస్‌లో అరంగేట్రం చేశాడు. తొలి మూడు టెస్టుల్లో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకున్న ఈ యంగ్ బ్యాటర్, బాక్సింగ్ డే టెస్టులో సెంచరీతో(114) అందరి దృష్టినీ అకర్షించాడు. నితీశ్ టీ20ల్లోనూ మంచి ప్రదర్శనే కనబరుస్తున్నాడు . ఫార్మాట్లకు తగ్గట్టుగా ఆడుతూ భారత జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకుంటున్నాడు. బ్యాటింగ్‌లోనే కాకుండా బౌలింగ్ లోనూ ప్రతిభ కనబరచడం వల్ల భారత్ టెస్ట్ జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది.




## భయంతో వణికిపోయాం..

### స్టార్క్ సతీమణి అలీస్సా హీలీ

భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ధర్మశాల వేదికగా జరగాల్సిన పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ రద్దయిన విషయం తెలిసిందే. భారత సరిహద్దు నగరాలపై పాకిస్థాన్ మిస్సైల్స్‌తో దాడి చేయడంతో మైదానంలో ఫ్లడ్ లైట్స్ ఆపేసి మ్యాచ్‌ను నిలిపేసారు. ఆటగాళ్లను అక్కడి నుంచి హుటాహుటిన తరలించారు. ధర్మశాల ఎయిర్‌పోర్ట్ మూసి వేయడంతో ప్రత్యేకమైన వందేభారత్ ట్రైన్‌లో ఢిల్లీకి తరలించారు.అయితే ఆ సమయంలో తీవ్ర భయాందోళనకు గురయ్యామని ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్, మిచెల్ స్టార్క్ సతీమణి అలీస్సా హీలీ తెలిపింది. ఆ రోజు తమకు ఎదురైన అనుభవాలను ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పంచుకుంది. 'మ్యాచ్ మధ్యలో ఫ్లడ్ లైట్స్ ఆపేసారు. ఆ తర్వాత ఓ వ్యక్తి వచ్చి వెంటనే ఇక్కడి నుంచి వెళ్లాలని చెప్పాడు. అతని ముఖం తెల్లగా అయిపోయింది. అసలేం జరగుతుందో మాకు అర్థం కాలేదు.ఆ తర్వాత ఇరు జట్ల ఆటగాళు, వారి కుటుంబాలు, సహాయక సిబ్బందిని స్టేడియంలోని ఓ హోల్డింగ్ రూమ్‌లోకి తరలించారు. ఫాఫ్ డుప్లెసిస్ అయితే షూస్ కూడా వేసుకోలేదు. మరో వ్యక్తి తమ రూమ్‌లోని ఓ చిన్నారిని ఎత్తుకొని ఇక్కడి నుంచి వేగంగా వెళ్లిపోవాలని చెప్పాడు. నేను వెంటనే మిచెల్ స్టార్క్‌ను ఏం జరగుతుందని అడిగాను. స్టేడియానికి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న పట్టణంపై మిస్సైల్ దాడి జరిగిందని చెప్పాడు. దాంతోనే విద్యుత్ సరాఫరాను ఆపేసారని తెలిపాడు. మా అందరిని అక్కడి నుంచి వ్యాన్‌ల్లో హోటల్‌కు తరలించారు. ఆ తర్వాత వందేభారత్ ట్రైన్ కోసం పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల వైపు వెళ్లాల్సి వచ్చింది.

## ఆధ్యాత్మిక సేవలో కోహ్లీ దంపతులు..

టీమిండియా స్టార్ ప్లేయర్ మాజీ కెప్టెన్ కింగ్ కోహ్లీ సోమవారం టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెబుతూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అయితే టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన మరుసటి రోజు కోహ్లీ తన సతీమణి అనుష్కశర్మతో కలిసి యూపీలోని బృందావన్ దామ్‌ను సందర్శించారు. అక్కడ ఆధ్యాత్మిక గురువైన ప్రేమానంద్ మహారాజ్ కలిసిన కోహ్లీ, అనుష్క దంపతులు ఆధ్యాత్మిక గురువు నుంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అక్కడికి వచ్చిన ఈ జంటకు ప్రేమానంద్ మహారాజ్ ఆధ్యాత్మిక బోధనలు చేశారు. అయితే కోహ్లీ దంపతులు ఈ ఆశ్రమాన్ని సదర్శించడం ఇదే మొదటి సారి ఏం కాదు.. ఇంతకు ముందు కూడా చాలా సార్లు వీరు ఇక్కడికి వచ్చారు.అయితే కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన తర్వాత వ్యక్తిగతంగా పాల్గొన్న మొదటి కార్యక్రమం ఇది. ఈ ఆధ్యాత్మిక క్షేత్రంలో సెలబ్రిటీ దంపతులను చూసిన కొందరు అభిమానులు ఈ ఫోటోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశారు. దీంతో ఇందుకు సంబంధించిన ఫోటోలు వైరల్‌గా మారాయి.



# చిత్రపురి కాలనీ ల్యాండ్ మార్క్ ప్రాజెక్టు అవుతుంది..

## 40 నెలల్లోనే పూర్తి చేస్తాం :వల్లభనేని అనిల్ కుమార్

తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించిన చిత్రపురి కాలనీ నూతన ప్రాజెక్ట్, భవిష్యత్ కార్యాచరణ గురించి సోమవారం జరిగిన కార్యక్రమం లో సభ్యులు వెల్లడించారు. త్వరలోనే భూమి పూజ ఉంటుందని అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ వెల్లడించారు. నూతన ప్రాజెక్ట్ SAPPHIRE SUITE' కు సంబంధించిన బ్రోచర్ ను విడుదల చేసారు.

వల్లభనేని అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ "1994లో మొదటిసారి చిత్రపురి కాలనీ అనే ప్రాజెక్టు మొదలైంది. ప్రభుత్వాలు మారుతున్నాయి, అసోసియేషన్ అధ్యక్షులు మారుతున్నారు. అనుమతుల కోసం ప్రయత్నం చేయడంలో ఎక్కడా వెనకడుగు వేయలేదు. అయితే ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షులు భరత్ భూషణ్ కలగచేసు కున్న తర్వాతే పర్మిషన్ వచ్చిందని చెప్పడానికి గర్విస్తున్నాము. అయితే ఇప్పుడు రూ.166 కోట్లు అప్పులో ఉన్నాం. ఇక్కడ చాలా సమస్యలు న్నాయి. వాటిని బయటకు చెప్పుకోలేం. కానీ ఎవరికీ ఇబ్బంది కలగకుండా పరిశ్రమలో కార్మికులు అందరికీ ఇళ్లు అందించాలనే ప్రయత్నంలో ఉన్నాం. ఆ తరుణంలో హైడ్రా వల్ల బఫర్ జోన్‌లో నాలుగున్నర ఎకరాల ల్యాండ్ కాస్త రెండు ఎకరాలు అయింది. అందులోనే ఇళ్లు నిర్మించి అందరికీ సర్దుబాటు చేయాలి. 166 కోట్లు అప్పు తీర్చాలి. ఇంకా 50 కోట్ల వర్క్ పూర్తి చేయాల్సి ఉంది. ఉన్న స్థలం ఎలా ప్లాన్ చేస్తే అందరికీ సర్దుబాటు చేయగలం, అప్పులు తీర్చగలం, పెండింగ్ వర్క్‌లు ఎలా పూర్తి చేయగలం అని అందరం కూర్చుని మాట్లాడుకుని ముందుకు వెళ్తున్నాం. ఇప్పుడు కట్టబోయే ప్రాజెక్ట్‌కు షఫైర్ సూట్ పేరుతో మొదలుపెట్టాం. పెండింగ్‌లో ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత. కొత్తగా అప్లై చేసుకునేవారికి సంబంధిత అసోసియేషన్ నుంచి ధృవీకరణ పత్రాలు తీసుకొస్తే వాటిని పరిశీలించి మెంబర్‌షిప్ ఇవ్వడం జరుగుతుంది. 2013లో జరిగిన ఇబ్బందులకు కూడా మమ్మల్నే బాధ్యుల్ని చేస్తున్నారు. ఇకపై ఆ సమస్యలు లేకుండా ట్రాన్స్‌ఫరెన్స్‌గా పని చేస్తున్నాం. గతంలో ప్రాజెక్ట్ 14 ఏళ్లు పట్టింది. ఇప్పుడు ప్రాజెక్ట్ మాత్రం భూమి పూజ చేసినప్పటి నుంచి 40 నెలల్లో అన్ని ఎమినిటీస్‌తో పూర్తి చేసి ఇస్తాం. ఇదొక ల్యాండ్ మార్క్ ప్రాజెక్ట్ అవుతుంది. ఇకపై చిత్రపురిపై ఎలాంటి అపోహలు ఉండవు'' అని అన్నారు.

ఈ సందర్భంగా సి కళ్యాణ్ మాట్లాడుతూ "చిత్రపురి కాలనీ అనేది చక్కటి ఆలోచనతో వచ్చిన ప్రయత్నం. చిత్రపురి కాలనీ కోసం మనం ఎంతగానో కష్టపడ్డాము. ఇప్పుడు వెయిటింగ్ లో ఉన్నవారికి అలాగే కొత్త వారికి కూడా ఇప్పుడు చిత్రపురి కాలనీలో సొంత ఇల్లు రాబోతున్నాయి అనే వార్త సంతోషకరం. ఈ ప్రాజెక్టు పూర్తయితే అక్కడ ఉండే ఎన్నో వేల మంది సమస్యలు పరిష్కరింపబడ తాయి. ఈ సమస్యల నుండి బయటకు వచ్చేలా సహాయపడిన చదలవాడ శ్రీనివాసరావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. సినిమా వాళ్ళ మీద ప్రేమతో ఆయన ముందుకు వచ్చి సహాయపడ్డారు. వేలానికి వెళ్లే సమయంలో ఆయన ఆర్థికంగా నిలబడి మనకు చిత్రపురి కాలనీ




వచ్చేలా చేశారు. అది మనం అదృష్టంగా భావించాలి. దీనికోసం చాంబర్ లో మీటింగ్ పెట్టి అటు సపోర్ట్ చేసేవాళ్ళు లేకుండా ఇటు ప్రశ్నించే వాళ్ళు కూడా అందరం కూర్చుని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు" అన్నారు.

నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ... "అమరావతి, చిత్రపురి కాలనీ సుమారుగా ఒకేసారి మొదలయ్యాయి. మరో మూడు సంవత్సరాలలో పూర్తవుతాయి. దీనికి ముఖ్య కారణమైన అనిల్, దామోదర్, ప్రసన్న, అజయ్ ఎంత కష్టపడ్డారో నాకు తెలుసు. వారు ఎంతో కష్టపడ్డాడు కాబట్టి వాడి తర్వాత మేము వారికి సహాయంగా నిలబడ్డాము. ఇండస్ట్రీ పెద్దలంతా ఒక తాటిపై నిలబడి ఈరోజు ఈ ప్రాజెక్టును ఇంతకు ముందుకు తీసుకుని వచ్చారు. ఈ ప్రాజెక్టు ఎంతో అద్భుతంగా ఉండబోతుంది" అన్నారు.

భరత్ భూషణ్ గారు మాట్లాడుతూ... "చిత్రపురి కాలనీ వారి అందరికీ ఆల్ ద బెస్ట్" తెలిపారు.

మా వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి గారు మాట్లాడుతూ... "సఫైర్ సూట్ ప్రాజెక్ట్ వలన చిత్రపురిలోని 9,000 మంది సభ్యులకి అలాగే కార్మికులకి మంచి జరగాలి అనే ఉద్దేశంతో ఫిలిం ఛాంబర్ లోని పెద్దలంతా కలిసి ఈ ప్రాజెక్టు కోసం ఒక తాటిపైకి వచ్చి సహాయం చేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టు వలన ముఖ్యంగా కార్మికులకి మంచి జరగాలి. 4,500 సభ్యులు ఉన్నారు, అలాగే వెయిటింగ్ లిస్టులో కూడా ఎంతోమంది ఉన్నారు. ఆ వెయిటింగ్ లో ఉన్నవారికి కూడా మంచి జరగాలని, ఇప్పటికే చిత్రపురి పై ఎన్నో వివాదాలు ఈమధ్య మీడియాలో వస్తున్నాయి. కాబట్టి ప్రస్తుత కమిటీ ఈ ప్రాజెక్టును ఎంతో ఆదర్శవంతంగా తీసుకుని ముందుకు సాగేలా కార్మికులకు ఉపయోగపడేలా చేయాలని కోరుకుంటున్నాను. చిత్రపురి కాలనీ అనేది అన్ని సెక్టార్లు లాగా ఫిలిం ఇండస్ట్రీలో ఒక భాగం. ఫిలిం ఛాంబర్ వారు ఫిలిం ఇండస్ట్రీలోని అన్ని విభాగాలను ఆహ్వానించారు కాబట్టి మేము వచ్చి మా సందేశాన్ని తెలియచేస్తున్నాను. చిత్రపురి కాలనీలోని అందరికీ మంచి చేయాలని, చత్రపురి కాలనీలోని అందరి సభ్యులు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాము" అన్నారు.

కేఎల్ దామోదర్ ప్రసాద్ గారు మాట్లాడుతూ "మన ఉద్దేశం మంచిదైతే కచ్చితంగా ఆ కార్యక్రమం విజయవంతం అవుతుంది. అదే దిశగా ఆరోజు చాంబర్లో జరిగిన మీటింగ్ లో ఉన్న సమస్యలని పోయే విధంగా మాట్లాడుకున్నాము. రాబోయే 3-4 సంవత్సరాలలో అనుకున్నది కచ్చితంగా సాధిస్తాం" అన్నారు.

డైరెక్టర్ ప్రెసిడెంట్ వీర శంకర్ గారు మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఫిలిం ఛాంబర్ ఈ సమస్యను అధిగమించేందుకు అందరిని కూర్చోబెట్టి మాట్లాడడంలో విజయం సాధించారు. కొంతమంది ఈ ప్రాజెక్టు విషయంలో కొన్ని ఇబ్బందులు పెట్టినప్పటికీ ఆ తర్వాత వారి ఈ ప్రాజెక్టుకు సపోర్ట్ చేస్తూ నిలబడ్డారు. ఈ క్రమంలో కొంతమంది ఫేక్ మెంబర్స్ కూడా వచ్చారు. అటువంటి వారందరపై ఖచ్చితంగా యాక్షన్ తీసుకోవాలని కోరుకుంటున్నాను. పాత సమస్యలోనే పరిష్కరించుకుని ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే సినిమా వారు స్కాన్ చేసారు అని ఒక మాట కూడా మనకు రాకూడదు అని నా ఉద్దేశం" అన్నారు.

నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్ గారు మాట్లాడుతూ... "ప్రపంచంలోనే ఎక్కడా లేని సినిమా వారికి ఒక ప్రత్యేక కార్యం అనేది మనకు ఒకరికి ఉండటం ఒక గర్వకారణంగా తీసుకోవాల్సిన విషయం. వచ్చిన అన్ని సమస్యలను అధిగమించి ఈరోజు చత్రపురి కాలనీ ముందుకు వెళ్లిన చేస్తున్నాము. దీనికోసం ఎంతో బలంగా నిలబడిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా ధన్యవాదాలు. ఈ స్థలం వేలానికి వెళ్ళిన సమయంలో చదలవాడ శ్రీనివాసరావు గారు వచ్చి మనకోసం అండగా నిలబడ్డారు. అలాగే భారత భూషణ్ గారు ప్రభుత్వాలతో ఉన్న సన్నిహిత సంబంధం వల్ల ఈ ప్రాజెక్టు మరింత ముందుకు వెళ్లేందుకు సహాయపడ్డారు. ఈ సమస్యను ఛాంబర్ లోని వారంతా మన సమస్యగా అనుకుని కూర్చుని మాట్లాడుకుని సరిదిద్దుకోవాలి అనే ఉద్దేశంతో ముందుకు వెళ్ళాము. కమిటీ వారందరికీ మరోసారి ధన్యవాదాలు" అన్నారు.

అమ్మిరాజు గారు మాట్లాడుతూ... "చిత్రపురి కాలనీ ప్రాజెక్ట్ ఈరోజు ఇంత ముందుకు వచ్చినందుకుగాను ఒక విశేషమైన రోజుగా మనం జరుపుకోవాలి. వచ్చిన కష్టాలోని అధిగమించి నేడు ఇంతకు ముందుకు వచ్చిన ఈ ప్రాజెక్టును మనమందరం కూడా సపోర్ట్ చేస్తూ ఈ అవకాశాన్ని అందర్నీ వినియోగించవలసిందిగా కోరుకుంటున్నాను" అన్నారు.

అనుపం రెడ్డి గారు మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. ఈ కమిటీకి అలాగే దీనికి సంబంధించిన వారందరికీ శుభాకాంక్షలు. కథలో జరిగిన చేదు అనుభవాలను మర్చిపోయి ఇకపై ముందుకు వెళ్దాము. ముందు ముందు అన్ని మంచికే జరుగుతాయి. అలాగే చదలవాడ శ్రీనివాసరావు గారికి, భరత్ భూషణ్ గారికి, ఇంకా ఈ ప్రాజెక్టు కోసం కష్టపడిన అందరికీ ధన్యవాదాలు" అన్నారు. ఈ కార్యక్రమంలో భరతభూషణ్, దామోదర్ ప్రసాద్, ప్రసన్నకుమార్, అనుపమ రెడ్డి, C. కళ్యాణ్, చదలవాడ శ్రీనివాసరావు, తమ్మారెడ్డి భరద్వాజ్, వీర శంకర్, మాదాల రవి, భరద్వాజ్, అమ్మిరాజు, రాజీవ్ కనకాల, దొర, ప్రవీణ్ కుమార్ యాదవ్, లలిత, మహా నంద రెడ్డి, అలహరి, ప్రసాద్ రావు, రామకృష్ణ ప్రసాద్, రఘు బత్తుల, దీప్తి వాజపేయి, అనిత నిమ్మగడ్డ, అలాగే సినిమా యూనియన్ నాయకులు, ఆర్టిస్ట్ లు, 24 ఫ్రేమ్స్ కు సంబంధించి వారు, చిత్రపురి కాలనీ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## సోనీ లివ్‌లో ఆకట్టుకుంటోన్న 'కన్‌ఖజురా' టీజర్.. మే 30 నుంచి స్ట్రీమింగ్

సస్పెన్స్, థ్రిల్లర్ 'కన్‌ఖజురా' టీజర్‌ను శుక్రవారం (మే 2) నాడు రిలీజ్ చేశారు. గోవాలో, అక్కడి ప్రాంతాల్లో జరిగే నేరాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నిశ్శబ్దం మోసపూరితంగా ఉంటుంది.. అది బయటకు కనిపించే దాని కంటే చాలా ప్రమాదకరంగా ఉంటుంది. విమర్శకుల ప్రశంసలు పొందిన ఇజ్రాయెల్ సిరీస్ 'మాగ్పి'ని హిందీ ప్రేక్షకుల కోసం అనువదిస్తున్నారు. అయితే 'కన్‌ఖజురా'ని ఇండియన్ ఆడియెన్స్ కోసం పూర్తిగా మార్పులు చేర్పులు చేసి తెరకెక్కిస్తున్నారు. ఇద్దర విడిపోయిన అన్నదమ్ముల మధ్య జరిగే పోరు.. తమ చీకటి గతాన్ని ఎదుర్కోవలసి రావడం.. జ్ఞాపకశక్తి, వాస్తవికత మధ్యలో వారిద్దరూ నలిగిపోవడం వంటి ఆసక్తికరమైన అంశాలతో ఈ సిరీస్ ఉంటుంది.'కన్‌ఖజురా' పాత్రను పోషించిన రోషన్ మాథ్యూ మాట్లాడుతూ.. "'కన్‌ఖజురా'లో ఎంతో ఎమోషన్ ఉంటుంది. ఈ కథలోని భావోద్వేగ తీవ్రత, గందరగోళం కింద ఉన్న నిశ్శబ్దం వంటి అంశాలనే ఇందులో నన్ను నటించేలా చేశాయి. అష అనే పాత్రలో చాలా లేయర్స్ ఉంటాయి. క్షణానికో రకంగా మారుతుంటుంది. కానీ లోపల నిశ్శబ్ద తుఫాను ఉంటుంది. ఈ కథ అందరి హృదయాల్ని కదిలించడం కాకుండా వెంటాడుతుంది' అని అన్నారు.అజయ్ రాయ్ నిర్మాతగా.. చందన్ అరోరా దర్శకత్వం వహించిన 'కన్‌ఖజురా'లో మోహిత్ రైనా, రోషన్ మాథ్యూ, సారా జేన్ డయాస్, మహేష్ శెట్టి, నినాద్ కామత్, త్రినేత్ర హల్దార్, హీబా షా మరియు ఉషా నద్కర్ణి వంటి వారు నటించారు. ప్రశంసలు పొందిన ఇజ్రాయెల్ సిరీస్ మాగ్పీ ఆధారంగా ఈ షోను యెస్ స్టూడియోస్ లైసెన్స్‌తో సృష్టికర్తలు ఆడమ్ బిజాన్స్కి, ఓమ్రీ షెన్హార్, డానా ఈడెన్‌లు డోనా, షులా ప్రొడక్షన్స్ నిర్మించారు. 'కన్‌ఖజురా' మే 30 నుంచి సోనీ LIVలో మాత్రమే ప్రసారం కానుంది.

## మెగాస్టార్ చిరంజీవి, వశిష్ట, యువి క్రియేషన్స్ 'విశ్వంభర' బ్లాక్ బస్టర్ హిట్ రామ రామ సాంగ్ 25+ మిలియన్ వ్యూస్ తో ట్రెండింగ్

మెగాస్టార్ చిరంజీవి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ విశ్వంభర. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఈ సంవత్సరం మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రాలలో ఒకటి. ఇప్పటికే పోస్టర్లు, టీజర్ భారీ అంచనాలను నెలకొల్పాయి. ప్రతిష్టాత్మక యువి క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం మ్యూజిక్ ప్రమోషన్స్ ని ఫస్ట్ సింగిల్ రామ రామ సాంగ్ తో ప్రారంభించారు.

"జై శ్రీ రామ్" అనే నినాదాన్ని ప్రతిధ్వనించే ఈ సాంగ్ మ్యూజిక్ సెన్సేషన్ గా మారి చార్ట్ బస్టర్ గా నిలిచింది. తాజాగా ఈ సాంగ్ యూట్యూబ్ మ్యూజిక్ లో 25+ మిలియన్ వ్యూస్ క్రాస్ చేసి అన్ని మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ కొనసాగుతూ బ్లాక్ బస్టర్ హిట్ గా అదరగొడుతోంది.

సాంగ్ రిలీజ్ అయినప్పటి నుంచి ఇప్పటివరకు టాప్ ట్రెండింగ్లో కొనసాగుతుంది. సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఎక్కడ చూసినా ఈ పాటే వినిపిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి డాన్స్ గ్రేస్, ఆస్కార్ విన్నర్ కీరవాణి మ్యూజిక్, రామజోగయ్య శాస్త్రి అద్భుతమైన లిరిక్స్, మ్యాసీవ్ సెట్.. ఆడియన్స్ ని మెస్మరైజ్ చేశాయి. రానున్న రోజుల్లో ఈ సాంగ్ మరింత పెద్ద హిట్ కాబోతోంది. తన బ్లాక్‌బస్టర్ ఫస్ట్ మూవీ బింబిసారతో చెరగని ముద్ర వేసిన దర్శకుడు వశిష్ఠ, విశ్వంభర ని అత్యద్భుతంగా చిత్రీకరిస్తున్నారు. దీనిని ఆయన తన అత్యంత ప్రతిష్టాత్మకమైన డ్రీం ప్రాజెక్ట్‌గా తెరకెక్కిస్తున్నారు.ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్ హీరోయిన్స్ గా నటిస్తుండగా, కునాల్ కపూర్ కీలక పాత్ర పోషించారు. మ్యూజికల్ జీనియస్ ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి ఈ సినిమాకి మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ చిత్రానికి డీవోపీ చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్.



## కాలేజీ డేస్‌లోనే మహేశ్ బాబు తెలుసు: త్రిష

కాలేజ్ డేస్ నుండే మహేష్ బాబుతో త్రిష పరిచయయముందంట. సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రిష జోడీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ జోడికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంటుంది. వీరిద్దరు అతడు సినిమాలో నటించగా, అప్పట్లో ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికి కూడా ఈ సినిమా టీవీలో వేస్తే చాలు ఎంతోమంది చూస్తూ ఉంటారు. ఒక రకంగా టీవీలో బ్లాక్ బస్టర్ సినిమా ఏది అంటే అతడు అనే అంటారు అందరూ. మహేష్ బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన ఈ సినిమా థియేటర్స్ లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన బుల్లి తెరపై మాత్రం మంచి విజయం సాధించింది. ముఖ్యంగా ఈ చిత్రంలో త్రిష, మహేష్ మధ్య సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బావ ప్రేమకోసం ఎదురుచూసే పల్లెటూరి అమ్మాయిగా త్రిష పాత్రలో ఒదిగిపోయింది. ఇక మహేష్ బాబు కూడా కాస్త యాటిట్యూడ్ ప్రదర్శిస్తూ సీరియస్‌గా చాలా అద్భుతంగా నటించారు. వారిద్దరి పాత్రలకి ప్రేక్షకులు ఇట్టే కనెక్ట్ అయ్యారు. అతడు తర్వాత త్రిష మహేష్ బాబు కలిసి సైనికుడు సినిమా చేశారు. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ తర్వాత త్రిష, మహేష్ బాబు కలిసి నటించలేదు. ఇదిలా ఉంటే ఓ ఇంటర్వ్యూలో మహేష్ బాబు గురించి త్రిష ఆసక్తికర కామెంట్స్ చేసింది. మహేష్ బాబు తన ఫేవరెట్ హీరోల్లో ఒకరు అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ .. మహేష్ బాబు సెట్ లో చాలా సరదాగా ఉంటాడని, చాలా హార్డ్ వర్క్ చేస్తాడు అని పేర్కొంది.. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా కూడా అందరిని చాలా గౌరవిస్తాడు. అసలు కారవాన్ లోకి కూడా వెళ్లడు. తన షూటింగ్ అయిపోయినా కూడా .. మానిటర్ దగ్గర కూర్చొని ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉంటారు.. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే మహేష్ బాబు నాకు చాలా కాలం నుంచి తెలుసు. మేము ఇద్దరం కాలేజ్ డేస్‌లో చెన్నైలో ఉన్నాము. మా ఇద్దరికి మ్యూచువల్ ఫ్రెండ్స్ ఉండేవారు. వారి వల్ల మహేష్ తో పరిచయం ఏర్పడింది. ఆ టైం లో మేము యాక్టర్స్ అవుతామని ఊహించలేదు. అప్పుడు హాయ్, బాయ్ ఫ్రెండ్షిప్ మాత్రమే ఉండేది అని త్రిష పేర్కొంది. ఇక ఈ అమ్మడు చాలా రోజుల తర్వాత తెలుగులో చిరంజీవితో విశ్వంభర చేస్తుంది.



## బిస్లరీ వాటర్‌తో స్నానం చేసిన నటి శ్రీవిద్య

ఎవరి సమయంలో వారు బెట్టుగా ఉంటారు. నిర్మాతలను ఓ ఆటాడుకుంటారు. అలాంటి ఘటనే శ్రీవిద్య విషయంలోనూ జరిగిందట.కొంత మంది హీరోయిన్‌లు చాలా డిమాండింగ్‌గా ఉంటారు. నిర్మాతలను నానా రకాలుగా ఇబ్బంది పెడుతూ ఉంటారు. ఇందులో భాగంగా తాజాగా ఓ హీరోయిన్ సంబంధించిన వార్త ఒకటి వైరల్ అవుతుంది. ఆమె స్నానానికి కూడా బిస్లరీ వాటర్ కావాలని డిమాండ్ చేసిందట. నటి శ్రీవిద్య.. ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన ఆమె తన యాక్టింగ్ తో సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 800కి పైగా సినిమాల్లో నటించిన ఆమె, నటనతో పాటు- పాటలు పాడడంలోనూ, డబ్బింగ్‌లోనూ తన ప్రతిభను చాటారు. చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి హీరోయిన్‌గా.. అటు-పై సపోర్టింగ్ రోల్స్ చేస్తూ అమ్మ, అక్క, చెల్లి, అత్త వంటి క్యారెక్టర్లతో అలరించారు. ఆమె పండించే భావోద్వేగాలకు ప్రేక్షకులు ఫిదా అయిపోయేవారు. అయితే ఓ తెలుగు సినిమా షూటింగ్ సమయంలో రాజమహేంద్రవరం వద్ద గోదావరి నీటితో స్నానం చేయాలంటే గ్లామర్ దెబ్బతింటు-oదని, తనకు కచ్చితంగా బిస్లరీ నీరు తెప్పించాలని పంతం పట్టిందట. అప్పట్లో లీటర్ బాటిల్ రూ.6. దీంతో తప్పేది లేక రెండు బకెట్ల బిస్లరీ నీటిని తెప్పిస్తే అప్పుడు ఆమె స్నానం చేశారట.



## పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు చివరి దశలో 'త్రిబాణధారి బార్భరిక్'.. త్వరలోనే విడుదల

**ప్రస్తుతం ఆడియెన్స్ కంటెంట్ బేస్డ్ చిత్రాలను ఎక్కువగా ఆదరిస్తున్నారు. కొత్త పాయింట్, కొత్త కథల్ని ఎంకరేజ్ చేస్తున్నారు. ఇక మైథలాజికల్ టచ్ ఉన్న మూవీస్‌కు ఇప్పుడు ఎక్కువగా డిమాండ్ ఉంది. ఈ క్రమంలో బాహుబలి సినిమాతో నేషనల్ వైడ్‌గా కట్టప్ప పాత్రలో అందరినీ ఆకట్టుకున్న సత్యరాజ్ ప్రధాన పాత్రలో 'త్రిబాణధారి బార్బరిక్' అనే చిత్రం రాబోతోంది. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యులాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిదాల నిర్మించిన ఈ చిత్రానికి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదలైన పాటలు ఇప్పటికే ప్రేక్షకులను అలరించాయి.**

ప్రస్తుతం 'త్రిబాణధారి బార్బరిక్' పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఇటీవలె సినిమాను చూసిన టీం ఎంతో సంతోషంగా ఉంది. చిత్రం అద్భుతంగా వచ్చిందన్న కాన్ఫిడెన్స్‌లో ఉన్నారు. పైగా



ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా జనాల్లోకి బాగా రీచ్ అయ్యాయి. సత్య రాజ్ చేస్తున్న ప్రమోషన్స్‌కి అందరూ ఫిదా అవుతున్నారు. కంటెంట్ మీద, సినిమా మీదున్న నమ్మకంతో సత్య రాజ్ ఎక్కువగా ప్రమోషన్స్ చేస్తున్నారు.

'అనగా అనగా కథలా' అనే పాటతో సత్య రాజ్ ఎమోషనల్‌గా అందరినీ ఆకట్టుకున్నారు. ఈ చిత్రంలో సత్యరాజ్, సత్యం రాజేష్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, ఉదయ భాను, క్రాంతి కిరణ్ వంటి వారు నటించారు. ఇక ఉదయ భాను నెగెటివ్ షేడ్స్ ఉన్న కారెక్టర్ ద్వారా సినిమా మరింత ఇంట్రెస్టింగ్‌గా మారనుందని సమాచారం. ఓ మంచి రిలీజ్ డేట్ కోసం చిత్రయూనిట్ ప్రయత్నిస్తోంది. త్వరలోనే సరైన విడుదల తేదీని టీం ప్రకటించనుంది.

## సిద్ధార్థ్, శ్రీ గణేష్, అరుణ్ విశ్వ, శాంతి టాకీస్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ '3 BHK' జూలై 4న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్

సిద్ధార్థ్ హీరోగా శ్రీ గణేష్ దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ తెరకెక్కుతోంది. బ్లాక్ బస్టర్ హిట్ 'మావీరన్' నిర్మాత అరుణ్ విశ్వ శాంతి టాకీస్‌పై తెలుగు- తమిళ్ లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శరత్‌కుమార్, దేవయాని, యోగి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్ కి చాలా మంచి రెస్పాన్స్ వ వచ్చింది. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ఈ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ జూలై 4న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. సిద్ధార్థ్, శరత్‌కుమార్, దేవయాని బ్యూటీఫుల్ ఫ్యామిలీగా కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ బ్యూటీఫుల్ గా వుంది. ఫ్యామిలీ ఆడియన్స్ ను ఆకట్టుకునే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో ఈసినిమా రూపొందుతోంది. ఈ చిత్రానికి అమృత్ రామ్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. దినేష్ కృష్ణన్ బి & జితిన్ స్టానిస్లాస్ డీవోపీగా పని చేస్తున్నారు. గణేష్ శివ ఎడిటర్. రాకేందు మౌళి డైలాగ్ రైటర్.



## అజయ్ దేవగన్ - యుగ్ దేవగన్ తొలిసారి కలిసి: 'కరాటే కిడ్: లెజెండ్స్' హిందీ డబ్‌లో తండ్రి కొడుకుల మ్యాజిక్

సోనీ పిక్చర్స్ ఎంటర్టైన్మెంట్ ఇండియా నుంచి భారీ అప్‌డేట్. హాలీవుడ్ క్లాసిక్ సిరీస్‌కు చెందిన 'కరాటే కిడ్: లెజెండ్స్' ఇప్పుడు కొత్త ఒరవడిలో భారత్‌లో ప్రేక్షకులను పలకరించబోతోంది. ఈసారి ప్రత్యేకత ఏంటంటే, బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగన్ తన కుమారుడు యుగ్ దేవగన్తో కలిసి ఈ చిత్ర హిందీ డబ్బింగ్ వెర్షన్‌లో పని చేశారు.

అజయ్ దేవగన్ జాకీ చాన్ పోషించిన మిస్టర్ హాన్ పాత్రకు గొంతు అందించగా, యుగ్ బెన్ వాంగ్ పోషించిన కథానాయకుడు లీ ఫాంగ్ పాత్రను డబ్బింగ్ చేశాడు. ఇది అజయ్ దేవగన్‌కి తొలిసారి ఇంటర్నేషనల్ సినిమా డబ్బింగ్ చేయడం కాగా, యుగ్‌కి ఇది డబ్బింగ్‌లో గ్రాండ్ ఎంట్రీ. సినిమా కథలో గురువు-శిష్య బంధం ప్రధానాంశంగా ఉండగా, ఆ బంధం వెనుక నిజ జీవిత తండ్రీ-కొడుకుల కెమిస్ట్రీ ఉండడం ఈ వెర్షన్‌కు స్పెషల్ టచ్ ఇస్తోంది.



యువతకు స్ఫూర్తినిచ్చే ఈ యాక్షన్ డ్రామా న్యూయార్క్ నేపథ్యంలో సాగుతుంది. షిఫ్ట్ అయిన స్కూల్, కొత్త స్నేహాలు, గొడవలు, శిక్షణతో కూడిన ప్రయాణం —— ఇవన్నీ కలిపి లీ ఫాంగ్ జీవితంలో కొత్త మలుపులు తిప్పుతాయి. 'కరాటే కిడ్: లెజెండ్స్' సినిమా మే 30, 2025 న దేశవ్యాప్తంగా ఇంగ్లీష్, హిందీ, తెలుగు, తమిళ భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది. ఇండియన్ డబ్బింగ్ వెర్షన్‌కి అజయ్-యుగ్ కలయిక మరింత బలాన్ని అందించనుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756